ప్రజాశక్తి

Vol. 1, no. 225

(Jul. 21, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 225

(Jul. 21, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No. 4486

16 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 21—7—46 ఆదివారం [సంచిక 225

ఈ సంచికలో

రాజ్యాంగ నిర్మాణసభలో
కమ్యూనిస్టు లెందుకు పాల్గొంటున్నారు ?
బెంగాల్‌లో ఆకటి చిచ్చు
విశాఖలో తిరిగి కరువు
భారత సంస్థానాలు :
హైదరాబాద్ కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి
అల్లాబాదు మతకలహాలు
కృష్ణప్రసాద్ రిపోర్టు (పోస్టల్ సమ్మె)
ఈజిప్ట్ స్వాతంత్ర్య ఉద్యమం

బ్రిటిష్ సేనలు ఇండియానుండి వైదొలగాలి

కాంగ్రెస్ లీగులకు బాధ్యత ఇవ్వాలి

పార్లమెంటు చర్చలో గలాకర్

లండన్, జులై 18

నేటిరాత్రి కామన్సుసభలో భారత దేశ విషయమై చర్చ సాగింది. సర్ స్టాఫోర్డు క్రిప్సు చర్చను ప్రారంభిస్తూ, బ్రిటిష్ రాయబారులు నడిపిన సంప్రతింపులు, కాంగ్రెస్-లీగ్ దృక్పథాలు, రాజ్యాంగ ప్రతిపాదనలు మొదలైన వానినిగూర్చి ఒకప్రకటనచేశాడు. అలాగే ప్రభువులసభలో లారెన్సు ఒక ప్రకటన చేశాడు. (నిన్న పత్రికలో ప్రకటింపబడినది.)

తర్వాత చర్చ ఆరంభమైంది.

గలాకర్ (కమ్యూనిస్టు) ఇలా అన్నాడు: "ఇరవయ్యేళ్ళ క్రిందట కన్సర్వేటివ్ పక్షానికి చెందిన లార్డు బ్రెన్టుఫర్డు ఇలా ప్రకటించాడు - మనం భారతదేశాన్ని కత్తితో గెలిచాము. కన్సర్వేటివ్‌లు జయధ్వానాలు చేసేట్టు ఆ కత్తితోనే పాలిస్తాము" అని ప్రకటించాడు. అదే ఇప్పటికీ కన్సర్వేటివ్ పాలసీ.

"బ్రిటిష్ ప్రభుత్వం ఇప్పుడు ఢిల్లీలో ఉన్న ఉద్యోగుల ప్రభుత్వాన్ని రద్దు చేయాలి. తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణములో సహకరించమని కాంగ్రెస్-ముస్లింలీగులకు బాధ్యత అప్పగించాలి. బ్రిటిష్ సైన్యాలను వెంటనే ఉపసంహరించి వెయ్యాలి. బ్రిటిషు ప్రభుత్వం ఏమీ జోక్యం కలిగించుకోరాదు."

చర్చిల్ ప్రసంగం

ప్రతిపక్షం తరఫున చర్చిలు యిలా అన్నాడు.

"1942 ప్రతిపాదనల బాధ్యత నేను వహిస్తున్నాను. అప్పటి యుద్ధంలో కాంగ్రెసు మనకు సాయం చేయకుండా కష్టపెట్టారు.

"కోల్ : "లీగు మాత్రంసాయపడిందా?"

చర్చిల్ "లీగుకూడ సాయపడలేదు. కాని పంజాబునుండి 8 లక్షలసేన వచ్చింది.

"ఇలా ఎవరూసాయపడకున్నా 1942 ప్రతిపాదనలు పంపాము. కాని అప్పుడు డొమినియన్ స్టేటస్ మాత్రమే ఇవ్వాము. ఇప్పుడు సంపూర్ణస్వతంత్ర మే ప్రభుత్వం ఇచ్చివేస్తోంది. ఇందుకు నేను అసమ్మతి తెలుపు తున్నాను" అని చర్చిల్ తన కడుపుమంట వెలిబుచ్చుతున్నారు.

పార్టీల న్నీ కలవాలనే షరతుండాలట!

"అప్పటి ప్రతిపాదనలో ఒక షరతుంది. భారతదేశంలోని ప్రధాన పక్షాలకు సమాధానం కుదరాలని. అది ఇప్పటికీ చేకూరలేదు. ఆ సమాధానంకోసం రాయబారులు ప్రయత్నించడం గూడ పూర్వం లేదు.

మైనారిటీల బాధ్యత తమదేనట

"ఇక మైనారిటీలబాధ్యత మనపైనున్నది. మనం వారికిచ్చిన వాగ్దానాలున్నవి. అరుకోట్ల నిమ్నజాతులున్నారు. వారికి రాజ్యాంగసభలో తగినంత ప్రాతినిధ్యంలేదు. నిమ్నజాతి నాయకులు మాకు విజ్ఞప్తులు పంపారు.

"అరుకోట్లమంది సంగతి సామాన్యం కాదు. వారు మైనారిటీ కాదు. మనం 4½ కోట్లే ఉన్నాం. అయినా యూరపులో మైనారిటీ అని మనలనంటే ఒప్పుకుంటామా?

"తర్వాత ముస్లిములకు హిందువులకు విభేదాలు పెరిగిపొయ్యాయి. మనం వెళ్ళిపోయేముందు పరిష్కారానికి ముస్లిములు ఒప్పుకోవాలి.

"సంస్థానాధీశ్వరులతో మనం చేసుకున్న పవిత్ర సంధులున్నవి.

"మైనారిటీలన్నీచేరితే 40 కోట్ల భారతీయుల్లో 22 కోట్లకు పైగా ఉన్నారు. ఇంత పెద్ద మైనారిటీ సమస్యను గూర్చి, రాయబారులు ఒక వాక్యంలో (తమ ప్రకటనలో) తెలియపరచారు.

"మైనారిటీల యెడల మన బాధ్యతలు తీర్చుకోవడమనేది, రాజ్యాంగసభ ఏర్పాట్లకూ బ్రిటిష్ ఇండియా సంధికి ప్రధాన షరతుగా ఉండాలి. అంత్య నిర్ణయం జరిగేలోగా ఎన్నో బిల్లులు పార్లమెంటులో ఆమోదింపబడాలి. ఆ సమయంలో మన వాగ్దానాలకి భంగం కలక్కుండా చూచుకోవాలి.

తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచలేకపొయ్యారు

"తాత్కాలిక ప్రభుత్వం రాయబారులు ఏర్పరచలేక, ఉద్యోగులకు అప్పగించారు. ఎక్కడ ఆరంభించామో అక్కడికే వచ్చి చేరాము తిరిగి

"రాయబారులు తమ ప్రతిపాదనలకు అంగీకరించిన వారితో ప్రభుత్వం ఏర్పరుస్తామన్నారు. లీగు ప్రతిపాదనలకు ఒప్పుకుంది. హిందూ కాంగ్రెస్ నిరాకరిస్తే ప్రభుత్వ నిర్మాణం వదిలివేశారు. లీగు ఇందుకు అసమ్మతి తెలిపింది."

క్రిప్పు - "కాంగ్రెస్ అంగీకరించలేదని, తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడదని మేము లీగుకు ముందే తెలిపాము. తర్వాత లీగు తాత్కాలిక ప్రభుత్వంలో చేరతామని తీర్మానించి ప్రయోజనమేముంది?"

చర్చిల్: మీపై ఆరోపణలు చెయ్యడం కాదు. లీగు కార్యదర్శి ప్రకటనలో పరిస్థితిని స్పష్టపరచక పోతే రాజ్యాంగ సభలో లీగు చేరదన్నాడు.

"ఇందుతో పెద్ద సమస్య ఏర్పడింది. ముస్లిములకు ఇష్టంలేనిది కొత్త ప్రణాళిక అమలు జరగదని మాకు తెలుసు. మనసేనలను హిందువుల కోసం ముస్లిములను అణచడానికి ఉపయోగించంగదా?

"ఈ అంశాలు మీముందుంచాను. మిగతా చర్చలు వచ్చే భారత చర్చకు వదిలి వేస్తున్నాను."

తర్వాత స్టాన్లీరీడు (కన్సర్వేటివ్) రాజ్యాంగనిర్మాణసభయేసరైనమార్గమన్నాడు.

చర్చిలొక దుడుకు సామ్రాజ్యవాది

కోప్ (లేబర్) ఇలాఅన్నాడు.

"చర్చిల్ పాతకాలపు రోజుల్లో ఉన్నాడు. అతనో అధికార వ్యామోహం గల దుడుకు సామ్రాజ్యవాది.

"చర్చిల్ ఉపన్యాసం వింటే, భారతదేశ సమస్య పరిష్కారం కావడం ఆయనకు ఇష్టం లేదన్నట్లు స్పష్టపడుతుంది. మైనారిటీలను రెచ్చగొట్టి, భారత స్వతంత్రానికి ఆటంకం కల్పించేందుకే చర్చిల్ ప్రయత్నించాడు. ఈ మాటలను మన దేశంలో ఎవరూ గమనించరని ఆశిస్తున్నాను.

"ముస్లిములకు నష్టంకలిగించడం బ్రిటన్ ఉద్దేశ్యంకాదు. మెజారిటీ మాట నిలవబడకుండా చేసేంత మైనారిటీ రక్షణలుండరాదు.

గ్రూపింగులు స్వేచ్ఛగా చేరాలి

"గ్రూపులలో రాష్ట్రాలు చేరడం స్వేచ్ఛగానా? బలవంతంమీదనా? రాజ్యాంగసభసర్వస్వతంత్రమాకాదా? అని నేను ప్రశ్నిస్తున్నాను. కాంగ్రెసు ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా చాల త్యాగంచేసింది, కాని ప్రధాన సూత్రాలను వదలలేదు.

"లీగుకూ జిన్నాలకూ న్యాయంగా రావలసినంత కంటే ఎక్కువగానే వచ్చింది. వారిని ఇంకా రెచ్చగొట్టడానికి ఈ దేశీయులు కొందరు ప్రయత్నించడం సరికాదు"

గ్రాడ్ఫీ నికోల్సన్

గ్రాడ్ఫీ నికోల్సన్ మాట్లాడుతూ మత విభేదాల సాకుతో బ్రిటన్ ఏమీచేయడం లేదన్న పేరును, రాయబారులు తొలగించారన్నాడు.

బలవంతరాజ్యం సాధ్యంకాదు

థామస్‌రీడ్ (లేబర్) ఇలా అన్నాడు. "బలవంతంగా భారత పాలన సాగించే రోజులు గతించాయి. భారతీయులు విభేదాలు మరచి తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను."

డేవిస్ (లేబర్): "ఆసియా అంతటా కదలిక బయలుదేరింది. భారతదేశ భవిష్యత్తు స్థితి దూరప్రాచ్యమంతటిపైనా ప్రసరిస్తుంది"

బట్లర్ మాట్లాడుతూ వచ్చే సమావేశంలో నైనా మైనారిటీల విషయం జాగ్రత్తగా ఆలోచించాలన్నాడు.

అలెగ్జాండర్ జవాబు

చర్చకు బదులిస్తూ, ఆల్బర్టు అలెగ్జాండర్ ఇలా ఉపన్యసించాడు.

తిరుగుబాటు వచ్చివుండేది

"చర్చిల్ ఇలా మాట్లాడడం సహజమే. భారతదేశం అదినివేశాలలో చేరి (కామన్వెల్తులో చేరి) ఉంటే మంచిదే. అది మాకూ ఇష్టమే.

"1942 పరిస్థితి ఇప్పుడు చాలా మారింది. ప్రపంచమంతా రాజకీయ సంచలనం ఎక్కువయింది. అందులోనూ తూర్పుదేశాల్లో విపరీతంగా సంచలనం మొలకెత్తింది. ఇప్పుడు మనం ఈ మాత్రం పరిష్కారం కుదుర్చుకోకపోతే ఈపాటికి భారతదేశంలో తిరుగుబాటు, రక్తపాతం వచ్చి ఉండేవి. అప్పుడు సేన ఎలా ప్రవర్తించేదో ఇప్పుడు ఎవరూ చెప్పలేము.

ఎక్కువమంది నిమ్నజాతులు కాంగ్రెసులో ఉన్నారు

"చర్చిల్, మైనారిటీలందరుచేరి అధిక సంఖ్యాకులుగా ఉన్నారన్నారు. అలా వారంతా ఏకమైతే నేరు. కాని నాలుగు వార్డులవల్ల నిమ్నజాతులలో అధిక సంఖ్యాకులు కాంగ్రెస్ వెనక ఉన్నారని తెలుసుకున్నాము. కాంగ్రెస్ పక్షంగా నిలబడ్డ నిమ్నజాతి ప్రతినిధులు చాలమంది ఎన్నికలలో గెలిచివచ్చారు.

"మనమిప్పుడు భారతదేశానికి స్వతంత్రం ప్రపంచ ప్రజలందరి సమక్షంలో ఇవ్వదలచి ఇస్తున్నాము. ఈ ఉద్దేశ్యంతోనే ఇండియా వెళ్ళాము. అందులో మేము కృతార్థులైనామనే భావించవచ్చును. కొన్ని ఆటంకాలింకా ఉన్నప్పటికీ, రాజ్యాంగ నిర్మాణసభలో ప్రధాన పక్షాలుకలిసి పనిచేయగలిగేస్థితికి తెచ్చాము కాబట్టి భారతదేశం స్వతంత్ర మార్గంలో అభ్యుదయం చెందుతుందని ఆశించడానికి కావలసిన్ని కారణాలున్నవి"

అలెగ్జాండర్ నిమ్నజాతుల విషయం మాట్లాడుతుండగా కన్సర్వేటివ్ సభ్యుడు ఆటంకపరిచాడు. ఈచర్చ కేవలం ప్రధాన విషయాలకేనని నిశ్చయించుకున్నామని, వివరాలు మాట్లాడరాదని అతను ఆక్షేపించాడు.

అలెగ్జాండర్ ఉపన్యాసంతో చర్చముగిసింది ఓటు తీసుకోవాలన్న సమస్యరాలేదు.

(మిగతా 2 వ పేజీలో)

అడ్జుడికేటరు తీర్పు

మాకోర్కెల్ని తీర్చడంలేదు

దాల్వీ ప్రకటన

బొంబాయి, జులై 18

"మా యూనియను కోరిన 12 కోర్కెలలో ఒక్కదానిని మాత్రమే అడ్జుడికేటరు విచారించాడు. ఆ తీర్పువల్ల మా సమ్మెను అది నలిపిన అగత్యంలేదు. సమ్మె విషయాలు చర్చించడానికి, దానిని అంతానికి తేగా అధికారం మా సమ్మె కమిటీకి మాత్రమే వుంది. ప్రభుత్వం మా కమిటీని విడిచిపెట్టి పైవారితో సంప్రతింపులు నడుపుతూంది. ఫెడరేషన్ కి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి అయిన దివాన్ చమన్‌లాల్, లాహిరీ చౌదరి, వాళ్ళ సారోహొగార్లు సమ్మె విధ్వంసకులుగా పనిచేస్తున్నారు. చమన్‌లాల్ యొక్క సూచనల్ని ప్రభుత్వం అవరికార పద్ధ్యేర్లుగా వాడుకుంటూంది.

"ఫెడరేషన్ లోని [illegible] విడిపోయి వచ్చేస్తున్నాయి ఫెడరేషన్ నాయకుల అస్థాంతర ప్రభుత్వం చేతుల్లోవుంది. కూలీలకు ద్రోహంచేస్తున్నారు. కూలీలలో ఐక్యతను చెడగొడుతున్నారు.

"బొంబాయి ప్రధాన మంత్రి, కాన్పిలు అధ్యక్షుడు చేసిన సమిష్టి ప్రకటనను కూడా ప్రభుత్వం లెక్కచెయ్యలేదు. ప్రజా నాయకుల అభిప్రాయాల్ని తూపడించివేసింది."

చమన్‌లాల్ అల్ప సంతోషం

న్యూఢిల్లీ, జులై 18

తపాలా, పోస్టలు అధికారుల మధ్య పడిగిన సంభాషణల పర్యవసానాన్ని గురించి ఫెడరేషను అధ్యక్షులు దివాన్ చమన్‌లాల్ ఒక ప్రకటనచేశారు. దానిలో దాల్వీ బాధ్యతారహితంగా ప్రవర్తించాడని, సమ్మె కి అర్థంలేదని ఖండించారు. లోయర్‌గ్రేడ్ స్టాఫువారి 12 కోర్కెల విషయంలో కొన్నింటిని జీతాల కమీషను ఆలోచిస్తూందని, కొన్నింటిని ప్రభుత్వం ఆలోచిస్తానందనీ, ఇన్ఫీరియర్ అనే శబ్దం వాడడం మానడానికి ప్రభుత్వం అంగీకరించిందని తనకు సమ్మె మాని దేశానికి నష్టంకలిగించడం మానమనీ హెచ్చరికచేశారు.

పరిష్కారకర్త రిపోర్టు వివరాలు

ఢిల్లీ, జులై 18

పోస్టలు పనివారల సమస్యను గురించి విచారించడానికి, ఇండియా ప్రభుత్వంచే మధ్యవర్తిగా నియమింపబడ్డ జస్టిస్ రాజాధ్యక్ష తన నిర్ణయాలు తెలియజేసూ, రిపోర్టు యిచ్చారు. పోస్టు-టెలిగ్రాఫ్ శాఖలలో పనిచేసే నాన్‌గెజెటెడ్ సబార్డినేటులకి జీతాలు 100 కి 5 మొదలు 50 వరకు హెచ్చు చేయవలెనని ఆయన సూచించారు. అందరికన్న తక్కువ జీతం పుచ్చుకునేవారికి అందరికన్నా ఎక్కువ ఇంక్రిమెంటు లభించునుండాలి

ఇంక్రిమెంటు రేట్లు క్రింది విధంగా పంచబడతాయి:

క్లార్కులు, ట్లు. పర్ఫెక్ట్ నెక్షను. మొదలైన వారికి 100 కి 6 చొప్పున ఇంక్రిమెంటు.

పోస్ట్‌మెన్, లైన్‌మెన్, కార్పె ంటర్లు, పెయింటర్లు, చేప్రాసు, మొదలైన వారికి ఇంక్రిమెంటు 100 కి 20.

రన్నర్లు, అటెండెంట్లు, పోర్టర్లు ప్యాకర్లు, టోయిమెసెంజర్లు మొదలైన వారికి ఇంక్రిమెంటు 100 కి 25

టాస్కువర్క్ మెసెంజర్లకు 100 కి 50.

వీటితోబాటు యీ క్రింది సౌకర్యాలు 1945 జనవరినుంచి 1946 జూన్ వరకు యివ్వాలి

చౌకగా ఆహార పదార్థాలు సప్లయి చేయడానికి చౌకడిపోలులేని అన్నిప్రాంతాలలోను నెలకు రు 3-12-0 చొప్పున ప్రతివానికి అలవెన్సు యివ్వాలి.

"పి" తరగతికి చెందిన ఏరియాలలో పోస్టల్-టెలిగ్రాఫ్ పనివారల కిచ్చే కరువు బత్యాన్ని నెలకు రు. 2 చొప్పున హెచ్చించాలి

పైవిధంగా, ఈ 18 నెలలకూ యిచ్చే మొత్తం సొమ్ము ఒక్కొక్కనికి రు, 150 అని లెక్క తేలింది. అనగా, ప్రభుత్వం రు. 75 లక్షలు యిందుకుగాను ప్రత్యేకించాలి.

పోస్టల్-టెలిగ్రాఫ్ శాఖలలో ఇప్పుడు మొత్తం 1 లక్ష 31 వేలమంది పనిచేస్తున్నారు, వీరిలో 1 లక్షమంది, చౌకడిపోలులేని ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. ఇప్పు డివ్వబోయే అదనపుసొమ్ము ఒక్కొక్క వ్యక్తికి సంవత్సరం మీద రు. 45 అవుతుంది.

పరిష్కారకర్త సిఫారుసు చేసిన పై ఇంక్రిమెంట్లు జీతాల కమీషన్ రిపోర్టు వచ్చేవరకు మాత్రమే అమల్లో ఉంటాయి.

జీతాల కమీషన్ సూచించబోయే కొత్త జీతాల స్కేళ్ళను ఇండియా ప్రభుత్వం 1947 జనవరినుంచి తప్పకుండా అమల్లో పెడుతుందట.

ప్రభుత్వ అంగీకారం

ఢిల్లీ, జులై 18

పరిష్కారకర్త చేసిన పై సిఫారసులను ఆమోదిస్తూ ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది 1946 జులై 1 వ తేదీనుంచి కొత్త స్కేళ్ళ ప్రకారం జీతాలు యిస్తామని తెలియజేసింది.

అఖిలభారత పోస్టల్ అండ్ లోవర్‌గ్రేడ్ పనివారల సంఘం ప్రకటించిన 12 కోర్కెలలో జీతాలకు సంబంధించినవి, సర్వీసుకు సంబంధించినవి జీతాల కమిషన్ విచారిస్తోందనీ, మిగతా వాటిలో 6 కోర్కెలను అంగీకరిస్తూ ఉత్తరువులు జారీ చేయబడ్డాయనీ, ప్రభుత్వం తెలియ జేస్తూంది.

దేశవ్యాప్తంగా పోస్టలు సమ్మె

బొంబాయి, జులై 19

పోస్టలు సమ్మెదారుల యెడ సానుభూతిగా బొంబాయిలో 1000 మంది టెలిఫోన్ పనివారు ఒకరోజు సమ్మెచేసి (19 తేదీ) వీరంతా ఊరేగి, ఆజాద్‌మైదానంలో మీటింగు జరిపారు.

దిమోరీలో 10 మంది టెలిగ్రాఫ్ పనివారు సమ్మెలో చేరారు.

కొ. చాయిరాప్టి [illegible] యూనియన్ కొన్ని శాఖలకి అందంగా వున్న 17 యూనియన్లూ పోస్టలు పనివారి సమ్మెకు సానుభూతిగా జులై 22 న సమ్మె చెయ్యవలెనని నిర్ణయించింది.

(1 వ పేజీ తరువాయి)

ప్రభువుల సభలో చర్చ

ప్రభువులసభలో లారెన్సు ప్రకటన జరిగిన తర్వాత లార్డు టెంపుల్ వుడ్ (రామ్యూల్ హోర్) మాట్లాడుతూ సంస్థానాలకు రాజ్యాంగ సభలో తగినప్రాతినిధ్యం ఉండాలని, అలాగే నిమ్న జాతులకు ఉండాలని" అభిప్రాయం వెలిబుచ్చారు.

సిక్కుల సమస్య పరిష్కారం కావాలి

వైకౌంటు శామ్యూల్ (లిబరల్) ఇలా అన్నాడు "సిక్కు, నిమ్నజాతుల సమస్యలు తృప్తికరంగా పరిష్కారం కావాలి."

లార్డుస్కార్‌బారో మాట్లాడుతూ అధికారాన్ని భారతదేశంలోని ఏ ఒక పార్టీకో ఇవ్వరని ఆశిస్తున్నానన్నాడు అలా చేయడంవల్ల భారత దేశంలో మరింత విభేదాలేర్పడతాయన్నాడు.

బ్రిటిష్ ప్రకటనలోని హద్దులు మీరరాదట

"బ్రిటిష్ ప్రకటన హద్దులలోనే రాజ్యాంగ నిర్మాణసభ పనిచేయాలని. అలా అయితే, మిగత మైనారిటీలు అందోళన తగ్గుతుందన్నారు. అదింకా స్పష్టపడలేదు" అని లార్డు సైమన్ (లిబరల్) అన్నాడు.

లారెన్సు జవాబు

రాజ్యాంగసభకు హద్దులు ఏర్పరచలేము

ఇండియా మంత్రి లారెన్సు చర్చకు జవాబు చెబుతూ, ఇలా అన్నాడు.

"నేను భారత ప్రజలను విశ్వసిస్తున్నాను. భారత రాజ్యాంగ నిర్మాణసభ ఉచితంగా ఇలాగే నడవాలి అని మనం, నియమించే కాలం పోయిందని నేను భావిస్తున్నాను. మైనారిటీల సమస్యాపరిష్కారానికి ఒకప్రత్యేక సలహా సంఘం ఏర్పరచాలని మనం చెప్పే రోజుకూడా గతించింది.

"పైప్రాయి తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణంలో విజయం సాధించగలమని ఆశిస్తున్నాను."

"భారత వ్యక్తులు నాయకుల తవసరచిన సద్భావాన్ని బట్టి భారత ప్రజల మైత్రిని మనం సాధించగలమనే నమ్మకం నాకున్నది."

అంతటితో చర్చ ముగిసింది.

నూజివీడు తాలూకా రైతు సంఘం

4 వ వార్షికోత్సవం

జులై 22-7-46 మధ్యాహ్నం 12 గం॥ అన్నవరంలో ప్రతినిధుల సమావేశంమాత్రం జరుగును. సమావేశములో జమీందారీ విధానము రద్దునుగూర్చి, బంజరుభూమిని గూర్చి, చెరువు మరమ్మతును గురించి, గ్రామ, తాలూకా ఆహారకమిటీల నియామకములోని లోపాలనుగూర్చి కార్యదర్శిచే ప్రవేశపెట్టు యితర విషయాలపై చర్చించబడును రాత్రి బహిరంగసభ వుండును ప్రతినిధులందరు పుదయం 9 గంటలకే రా ప్రార్థన

ఇట్లు,
చ. రాజగోపాలం,
ప్రధాన కార్యదర్శి,
నూ॥ తా॥ రైతుసంఘం.

ఆంధ్రలో

అనగాని రేపల్లె, చీరాల, సత్తెనపల్లి, బాపట్ల ఒంగోలు గురిజాల, మొదలగు ప్రదేశాలకుకూడా పోస్టలుసమ్మెవ్యాపించింది.

నిమ్నజాతుల సత్యాగ్రహం

పూనా, జులై 1[illegible]

జులై 16 నుంచి సాగుతున్న నిమ్నజాతుల సత్యాగ్రహం అంతకంతకు తీవ్రంఅవుతూంది, రాష్ట్రమంతటినుంచి వలంటీర్లు వస్తున్నారు. 18 నాటికి మొత్తం 200 మంది కిపైగా సత్యాగ్రహం చేశారు [illegible] 18 న 122 మంది వాలంటీర్లు కౌన్సిలు హాలువద్ద అరెస్టయ్యారు. వలంటీర్ల నడుగుతూ [illegible] ఫెడరేషను నాయకులు జిల్లా మేజిస్ట్రేటు ఆహ్వానంపై [illegible] "కౌన్సిలు హాలుకి [illegible] లోపల ప్రజలు ప్రవేశించాలు [illegible] అట్లు ప్రజల సౌకర్యానికి [illegible] ప్రమాదం అని [illegible] సత్యాగ్రహం జరుగుతుంది" అని చెప్పారు

"ఈ నిషేధమే లేకుంటె ప్రభుత్వం నడవదు"

బొంబాయి ప్రధాని ప్రకటన

పూనా, జులై 18

"వ్యాయంమాట ఎలావున్న ప్రభుత్వం నడవాలంటే ఇటువంటి నిషేధం అవసరం, బొంబాయిలో అసెంబ్లీ సమావేశం జరుగుతూంటే మిల్లులలోని పనివాళ్ళు కాంపౌండులోకి వచ్చి, సభ్యుల్ని లోనికి పోనీకుండా చేశారు కావలావున్న పోలీసుల్ని కొట్టేరు."

అనిచెబుతూ "బహుశా ఇంకా ఓర్పుతో" వ్యవహరిస్తూన్న పోలీసుల్ని అభినందించారు

రాజబహదూర్ గౌడ అరెస్టు

హైదరాబాదు, జులై 18

ఈరోజు సాయంకాలంపావుర్ గంటలో హైదరాబాదు కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యం క్రింద బహిరంగసభ జరిగింది. మఖ్దూం మొహియుద్దీన్ డా॥ రాజ్ బహదూర్ గౌడ్ మొదలయినవారు ప్రభుత్వవిధానాన్ని విమర్శిస్తూ ఉపన్యసించారు.

రాదాపు 8-30 కు పోలీసులు డా॥ రాజ్ బహదూర్ గౌడ్‌ను అరెస్టుచేశారు, తర్వాత రు. 500 ల జామీనుపై విడుదల చేశారు. కామ్రేడ్ గౌడ్ హైదరాబాద్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన నాయకులలో ఒకరు.

కోర్టుమార్షల్ కాంగ్రెస్ కార్యదర్శికి

బొంబాయి, జులై 1[illegible]

గోవాకాంగ్రెసుకమిటీ కార్యదర్శి త్రిస్టావ్ బ్రాగాంజా కున్హాను మిలిటరీ ట్రిబ్యునల్ విచారిస్తుంది. "అయనమీద మోపినవేరాలు చాలా తీవ్రమైనవి" వాటిలో విటం ఏమాత్రం లేదు ఉనేరాలకి శిక్షగా ఆ స్థిరాన్ని దేశంలోంచి బహిష్కరణ యావజ్జీవం ఒంటరిగా నిర్బంధం వెయ్యవచ్చు అని తెలుస్తూంది యూత్‌లీగ్‌నాయకులు వర్ధార్ [illegible] కఠినమైన పరిస్థితులు నివేదించారు.

సవరణలు

నిన్నటి పత్రిక మొదటిపేజీ వాటగోకాం అనిన వైస్రాయికి జిన్నా జూన్ 18 న వ్రాసిన జాబులో ప్రారంభ [illegible] ఇలా చదువుకోవాలని ప్రాస్తాన "డియర్ హాస్పేక్ ఒక వివర హింసపు స్థానే [illegible] ... అలాగే మొదట వాక్యం కట్ లో "[illegible] లోపల అనేదాని బదులు "ముస్లిం లీగు లోపల" అని చదువుకోవాలి.

రాజ్యాంగనిర్మాణసభ : కమ్యూనిస్టుల దృక్పథం

రాజ్యాంగ నిర్మాణసభను కమ్యూనిస్టులొకనైపు భగ్నంచేయాలంటూ మరో పైపు దాని ఎన్నికలకు పోటీచేస్తున్నారు. ఇది పరస్పరనైరుధ్యంగా కాదాయని కొందరు మిత్రులు ప్రశ్నిస్తున్నారు. మరికొందరు ఇంకా కొన్ని సందేహాలు వెలిబుచ్చుతున్నారు. అందుచే రాజ్యాంగ నిర్మాణసభపట్ల కమ్యూనిస్టులవైఖరి ఎట్టిదో క్లుప్తంగా స్పష్టపరచడం అవసరమని భావిస్తాము.

ప్రస్తుతం ఏర్పడనున్న రాజ్యాంగ నిర్మాణసభ ప్రజాబలంతో ప్రభుత్వాధికారాన్ని కూలద్రోసి స్వేచ్ఛగా ప్రజాస్వామ్య సిద్ధాంతాలతో అమల్లోకి వచ్చేటట్టిదిగాదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మారిన ప్రపంచ పరిస్థితుల కనుగుణ్యంగా భారతదేశ దోపిడీకి కొత్తమార్గాలు అన్వేషిస్తున్నారు. ఆఎత్తుగడలపైన ఆధారపడే ఈ రాజ్యాంగ పరిషత్తును సృష్టించి భారత దేశంపై రుద్దుకున్నారు. ఇందులో భారత సంపూర్ణ స్వాతంత్ర్యాన్నిగుర్తించుమాటఒక్కటయినాలేదు ప్రజలమతుపాకులతోపాలిస్తున్న బ్రిటిష్ సైన్యాలు ఉపసంహరించ బడలేదు. రాష్ట్రాల స్వయంనిర్ణయ హక్కును గుర్తించ నిరాకరించి, బలవంతంగా కృత్రిమమైన గ్రూపులు ఏర్పర్చారు. ఎడతెగని జాతి-మత వైరుధ్యాలకు పునాదులు వేశారు. వయోజన వోటింగుపద్ధతి నిరాకరించారు. తమను నమ్మిన బంట్లుగా పనిచేస్తూ, ప్రజలపై క్రూర నిరంకుశపాలన చేసే భారత సంస్థానాధిపతులకు రాజ్యాంగ పరిషత్తు సభలో వాళ్ళోవంతు కట్టబెట్టారు. కాంగ్రెసు-లీగు విభేదాల నాధారం చేసుకొని, సంస్థానాధిపతుల సహాయం తీసుకొని, దేశంలోని జాతి, మత వైరుధ్యాల నుపయోగించుకొని రాజ్యాంగ పరిషత్తులో గూడ సామ్రాజ్యవాదులు పంచాయితీదార్ల వలె ప్రవర్తించి, తమ పెత్తనాన్ని సుస్థిరం చేసుకో ప్లానువేశారు. ఇదే నేటి రాజ్యాంగ నిర్మాణసభయొక్క నగ్నస్వరూపం. దీన్నే కమ్యూనిస్టులం ఖండిస్తున్నాం, సత్వరస్వాతంత్ర్యానికిమారు, దీర్ఘ కాల దాసత్వాన్ని ప్రసాదిస్తుందని విరోధిస్తున్నాం. కాంగ్రెసు లీగు నాయకత్వాలుతమతమ స్వాతంత్ర్యమిచ్చే దిగను, పాకిస్తాన్‌నిర్మించేదానిగను భావించి,మంత్రుల ప్రణాళికను, రాజ్యాంగసభను ఆమోదించినందుకు తీవ్రంగా విమర్శిస్తున్నాం. దేశానికి తీరని నష్టమని హెచ్చరిస్తున్నాం.

ఎలాంటి రాజ్యాంగ నిర్మాణసభ కోరుతున్నాం?

కాంగ్రెసు లీగ్ [illegible]తో, తదితర స్వాతంత్ర్య విప్లవ శక్తులను సంఘటిత పరచి సామ్రాజ్యవాద ప్రభుత్వానికి స్వస్తి చెప్పాలి. తాత్కాలిక ఐక్య జాతీయ ప్రభుత్వాన్నేర్పర్చాలి. వయోజనుల అందరికి వోటింగుహక్కు నివ్వాలి. రాష్ట్రాల పరిహద్దులు సరిచేసి, స్వయంనిర్ణయ హక్కును గుర్తించాలి. సంస్థానాల్లోని ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యాన్నివ్వాలి. ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిపై ఎన్నికలు జరిపి ప్రజా పరిషత్తు సభను నిర్మించాలి. అదే నిజమైన, స్వాతంత్ర్యాన్నిచ్చే, ప్రజాస్వామిక రాజ్యాంగ నిర్మాణసభ అందుకే భారతీయులంతా పోరాడాలి. కమ్యూనిస్టుపార్టీ మంత్రుల నాటిన ప్రణాళికకు మారుగా ప్రజలముందు పెట్టేస్వాతంత్ర్య ప్రణాళిక యిదే.

కాంగ్రెసు - లీగు నాయకులు ఏమంటున్నారు?

కాంగ్రెసు-లీగు నాయకత్వాలు రెండూ బ్రిటిష్‌మంత్రుల ప్రణాళికను ఎవరి కనుకూలమైన భాష్యాలు వారు చెప్పుతున్నారు. ఐక్య స్వాతంత్ర్య భారతదేశం వస్తుందని కాంగ్రెసు, స్వతంత్ర పాకిస్తాన్ వస్తుందని లీగు-భ్రమలు పడుతున్నాయి. ఉభయులు తమతమ అనుచర ప్రజానీకాన్ని వెంటవేసుకొని, వారివారి బలాబలాలతో బ్రిటిష్‌మంత్రులతో బేరాలాడుతున్నారు. సామ్రాజ్యవాదులపై ఆశలు పెట్టుకొని అధ్రులు చాస్తున్నారు. బ్రిటిష్ కుట్రను ఐక్యంగా భగ్నం చేయుటకు మారు, చీలి కొట్లాడుతూ లోకువైపోతున్నారు. ఒకరికి మించి ఒకరు పోటీపడి ప్రజా పోరాటాలను వ్యతిరేకిస్తున్నారు. సంస్థానాధిపతులతో సంప్రతింపులకు దిగి కాంగ్రెసు హిందూ సంస్థానాధిపతులను, లీగు ముస్లిం సంస్థానాధిపతులను తమ వైపు త్రిప్పుకోవడానికి పడరానిపాట్లుపడుతున్నారు సామ్రాజ్యవాదులతో మేము మంచివాళ్ళమంటే, మేము మంచివాళ్ళమని మెహర్బానీకు ప్రాకులాడుతున్నారు. ప్రజాపోరాటంద్వారా గాక, రాజీ రాయభారాల తోను, వత్తిడితోను, హృదయ పరివర్తన తోనూ స్వరాజ్యం సంపాదించాలని పగటి కలలు గంటూ చరిత్రను మరచిపోతున్నారు.

కాంగ్రెసు — సోషలిస్టుల, అతివాదుల పంథా!

రాజ్యాంగ నిర్మాణసభ నిజమైన స్వాతంత్ర్య సభ కాదని, మరొక పోరాటం కావాలని, అది కారం సామ్రాజ్యవాదులమండి లాక్కోవాలని వీరు అంటున్నారు. ఈ దానిని రాజ్యాంగ నిర్మాణసభను భగ్నంచేయాలి కాబట్టి దాన్ని బహిష్కరించాలన్నారు. అందులో పాల్గొన నిరాకరించారు. ప్రజలకు పనికిరాని సభలో ప్రవేశించడం దేనికి? అన్న అతివాదుల మాటలు పైకిచూస్తే బాగానే ఉన్నట్లు కన్పిస్తాయి. లోతుకుదిగి, అది ఆచరణయోగ్యమైన కార్యక్రమమేనా అని విచారిస్తే విషయం బోధపడుతుంది. మొట్టమొదటి ప్రశ్న అతివాదులు సహాయ నిరాకరణంచేస్తే రాజ్యాంగ నిర్మాణసభ ఆ మగ్గోల కిరాకుండా ఆగిపోతుందా? రెండవ ప్రశ్న సామ్రాజ్యవాదుల పన్నాగమయిన రాజ్యాంగ నిర్మాణసభ అనే ఉచ్చు వలలో చిక్కుకొని విచ్ఛిన్నమయ్యే స్వాతంత్ర్య పోరాటాన్ని కాపాడటానికి మార్గమేమిటి?

కాంగ్రెసు-లీగు లాంటి ప్రధాన రాజకీయ పక్షాలు మంత్రుల అవార్డును అంగీకరించి రాజ్యాంగసభలో పాల్గొంటున్నాయి. దేశమంతటి దృష్టి యింకా అందుపై కేంద్రీకరింపబడియుంది. రాజ్యాంగ నిర్మాణసభను బహిష్కరించి, ప్రజా పోరాటంతో మంత్రుల ప్లానును భగ్నం చేసే శక్తి నేడు కాంగ్రెసు-లీగులు కలిస్తేనే వస్తుంది. దేశంలో విర్మాణంలోను, ప్రజా[illegible] పటులు ఒంటిలోను పెద్ద అధిక్యతలేని అతివాదుల మాటా అట్టిపని చేయలేదు. ఆ ప్రయత్నం వట్టి సాహసం మాత్రమే అవుతుంది. పైగా మంత్రుల ప్లానును భగ్నం చేయుటకు రాజ్యాంగ నిర్మాణ సభా వేదికను ఉపయోగించుకొనడానికి తిరస్కరించడమవుతుంది. దేశ ప్రజల దృష్టి అంతా కేంద్రీకరించబడ్డ రాజ్యాంగ నిర్మాణ సభలో అతివాద దృక్పథాన్ని వెల్లడిచేయుటకున్న అవకాశాన్ని జారవిడవడమవుతుంది. అతివాదులు రాజ్యాంగ నిర్మాణ సభతో సహాయ నిరాకరణంచేయ చూడ్డం ఒక చౌకబారు శిరత్వ ప్రదర్శనమే తప్ప ఆచరణయోగ్యమైన రాజకీ యూలు గావు.

ఇక రెండవ ప్రశ్నచూదాం. సామ్రాజ్య వ్యతిరేక ప్రజాపోరాటాన్ని పెంపొందించడానికి, సామ్రాజ్యవాదుల కుట్రలను ఎదుర్కొనడానికి అతివాదులు, కాంగ్రెసు సోషలిస్టులు చూపే మార్గమేదీలేదు. కాంగ్రెస్-లీగు ఐక్యత పట్ల, అతివాదుల కమ్యూనిస్టుల ఐక్యతపట్ల, కార్మికవర్గ పోరాటాలపట్ల చూపించే వ్యతిరేకతే అతి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని బలపర్చవు. కాని దురదృష్టవశాత్తు కాంగ్రెసు సోషలిస్టు నాయకత్వం మాటల్లో దాని రాజ్యాంగ నిర్మాణసభను భగ్నచేయాలంటూ, అందుకు అనువగు ఐక్యప్రజాపోరాట కార్యక్రమంగాని, రాజ్యాంగ నిర్మాణసభలో తమ ప్రత్యేక పాత్ర గాని లేకుండా పోరాటం, విప్లవం అనే బడాయి మాటల్తో కాలం వెళ్ళబుచ్చుతోంది.

కామ్రేడ్
యం. బసవపున్నయ్య

కమ్యూనిస్టులు - రాజ్యాంగ నిర్మాణసభ

కమ్యూనిస్టులకు ప్రస్తుత రాజ్యాంగనిర్మాణ సభయెడ ఎట్టిభ్రమలులేవు. కమ్యూనిస్టులు అందులోపాల్గొన నిరాకరించి నంతమాత్రానదాన్ని భగ్నంచేయజాలమని మాకుతెలుసు. కాంగ్రెస్ లీగులు అంగీకరించి రాజ్యాంగసభలో ప్రవేశిస్తున్నాయి. కమ్యూనిస్టులం, రాజ్యాంగ నిర్మాణసభను వేదికగా ఉపయోగించుకుంటాం ప్రతిఅడుగులోనూమనజాతీయనాయకత్వంలో కీచులాట నాధారంచేసికొని సామ్రాజ్యవాదులు పెత్తనం చలాయించబోరాదు. దాన్ని ఎదుర్కొని బట్టబయలుచేస్తాం. ప్రతిసమస్యపైన కాంగ్రెసు-లీగుల ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణిలో గుద్దులాడకుండా ఐక్యతకై పోరాడుతాం. నిరంకుశ సంస్థాన ప్రభువుల కుట్రలను ఎదిర్చి సంస్థాన ప్రజాప్రతినిధుల హక్కుల కోసరం పోరాడుతాం. వయోజన వోటింగుహక్కు, రాష్ట్రాల స్వయంనిర్ణయ హక్కు మున్నగు ప్రజాస్వామ్యహక్కులకై పోరాడుతాం, బయట జరుగుతున్న కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా, యువజన, సంస్థాన ప్రజల పోరాటాలతో రాజ్యాంగనిర్మాణ సభావేదికపై పోరాటం జోడించి, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రలను ఎదుర్కొంటాం. కాంగ్రెసు లీగు నాయకుల ఐక్యతా విచ్ఛిన్నమైనదిగజారుడువంధామలతికడతాం. ప్రజలను విప్లవ పోరాటానికి అయత్తపరచి వివిధ స్వాతంత్ర్య సంస్థల ఐక్యసంఘటన నిర్మిస్తాం.

అంతేగాని రాజ్యాంగపరిషత్తును, సన్నంటుకోకు నామాలకి యన్నట్లు కమ్యూనిస్టులు మడిగట్టుక కూర్చోజాలరు. ఏ విప్లవ ప్రజా పోరాటాన్ని నిర్మించ పాటు బడుతున్నామో, అందుకు అనుగుణ్యంగానే రాజ్యాంగ పరిషత్తును ఉపయోగించాలి. కమ్యూనిస్టులు అందుకే రాజ్యాంగ సభలో పాల్గొంటారు. 1935

కాశ్మీరు అభివందన దినోత్సవం జులై 21

కాశ్మీర్ అభివందన దినోత్సవంనాడు మీరు వసూలుచేసే విరాళాలు యీదిగువ చిరునామాకు పంపండి.

"కాశ్మీర్ ఫండు,
కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు,
114. మెక్లియోర్‌రోడ్
లాహోర్."

అయితే మనం రాజకాళ్చేసి దూరంగా కూర్చోవటం యదార్థ ప్రపంచాన్ని మరచిపోవడమవుతుంది. నేటి రాజ్యాంగ పరిషత్తుపై గూడ కమ్యూనిస్టు వైఖరి అదే. స్వాతంత్ర్య ప్రదాతయని గప్పాలు కొట్టబోగాని, ప్రధాన రాజకీయ పార్టీలు అంగీకరించి అమల్లోపెడుతుంటే పనికిరాదని దూరంగా కూర్చొంగా పాలు పెట్టడంగాని, కానేరదు. రాజ్యాంగసభలోకి వెళతాం. సామ్రాజ్యవాద కుట్రలను బహిరంగపరుస్తాం. ప్రజాస్వామ్య హక్కులకు పోరాడుతాం. బయట జరిగే ప్రజాపోరాటానికి జోడించి పనిచేస్తాం.

రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలు

సోమనాధ్ లహరీ విజయం

కలకత్తా, జులై 19

బెంగాల్‌కున్న 25 జనరల్ సీట్లలో 23 సీట్లు కాంగ్రెస్‌కువచ్చాయి ఒకటి కమ్యూనిస్టు నాయకుడు సోమనాధ్ లహరీకివచ్చింది. మరో స్థానం అంబేద్కర్‌కు వచ్చింది.

★

ఒరిస్సాలో

యూరోపియన్ సభ్యురాలు ఓటు చేసింది.

కటక్, జులై 1[illegible]

ప్రభుత్వంచే నామినేట్ చేయబడిన శాసనసభ్యురాలు మిస్ మన్రో, ఇవాళ జరిగిన రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలలో ఓటు చేసింది. బెంగాల్, అస్సాంలలో పలనే, యూరోపియన్లు ఓటు వేయరాదని, మన్రోను ఓటింగులో పాల్గొనవద్దని లక్ష్మీనారాయణ సాహు కోరాడు.

హరికృష్ణ మెహతాబ్ (ప్రధాని) కూడా మన్రోను నామినేటెడ్ సభ్యురాలుగా ఉండమని చెప్పి కెనడానుండి సభ్యురాలిగా [illegible] అందుకే ఆమె ఓటింగులో పాల్గొనరాదని, వద్దా అన్నది ఆలోచించవలెనని కోరాడు.

కాని ఈ సలహాను పాటించకుండానే ఆమె ఓటింగులో పాల్గొంది.

ఒరిస్సాకున్న 9 స్థానాలలో కాంగ్రెసుకు 3 స్థానాలు వచ్చాయి. 9 వ స్థానం లక్ష్మీనారాయణ సాహు (నామినేటెడ్ మెంబరు సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీకి చెందినవారు) కు వచ్చింది.

కాంగ్రెసు సభ్యులు

(1) హరికృష్ణ మెహతాబ్. (2) బోధరామ్‌దుబే. (3) రాజకృష్ణబోస్. (4) శంతను కుమార్‌దాస్. (5) విశ్వనాధదాస్ (6) భువనానందదాస్ (7) నందకిషోర్‌దాస్. (8) మాలతీ చౌదరి.

ఇందులో మొదటి నల్గురు మాత్రమే ప్రస్తుత శాసనసభ సభ్యులు.

ఆకలికి ఆగలేక ప్రాణాలు విడుస్తున్నారు

బెంగాల్‌లో నౌఖలీ జిల్లా ఘోర పరిస్థితి

బెంగాలును భీషణమైన పిశాచి పట్టి [illegible] చేస్తున్నది. 1943 లోని దారుణ మృత్యు తాండవమింకా ప్రజలు మరచిపోలేదు. అప్పుడే మరో దుర్భర పరిస్థితి దాపురించింది.

బెంగాలు ప్రభుత్వం తమ నివారణోపాయాలను వెతకడంలేదు పైగా ఏమీ ప్రమాదంలేనట్లు ప్రకటనలతో సంతృప్తి పడుతున్నది. ఆకలితో అలమటించి అసువులు కోల్పోతున్న అనాథలు, వ్యాధితోనో చనిపోయారని ప్రకటించి ప్రజలను మభ్యపరుపజూస్తున్నది.

బెంగాలు వరదబాధామంత్రి నివాసమైన నౌఖలీజిల్లాలోని పరిస్థితి ఎంత ఘోరంగా ఉన్నదో అక్కడి ప్రజలే వ్రాసిన లేఖల నుండి స్పష్టపడుతున్నది. ఆ లేఖలలోని అంశాలను పరిశీలిస్తే మనమక్కడి స్థితిగతులు అవగాహన చేసుకోవచ్చును.

ఆకలికి తల్లి పిల్లల బలి

"నా పేరు మారల్‌హాక్. నత్రషరంలో ఉంటున్నాను. వైశాఖమాసం నుంచి నేను మా కుటుంబంలోని మరి ఏడుగురు మూడు రోజులకొక పూట తింటున్నాము.

"నా భార్య అమతున్నీసా ఇరవై రోజుల క్రితం ఆకలితో చనిపోయింది. చేతనైనన్నాళ్ళు కుటుంబాన్ని పోషించాను. ఇప్పుడు శక్తిలేదు. నన్ను పనిలోకి తీసుకొనేవారూ లేరు.

"పోయిన కరువులో కొంత పొలం అమ్మివేశాను. ఇప్పుడున్న పొలం సాగుచేసుకునేందుకు కూడా దమ్ములేదు. "నా భార్యతోపాటు పిల్ల కూడా చనిపోయింది. ఉన్న బండిని కూడా అమ్ముకున్నాను. నా భార్య శవ సంస్కారానికి ఆవునమ్మి ఖర్చుపెట్టాను.

— మారల్‌హాక్

★

అంతా చావవలసిందే!

"మాది హాపేన్ పురం (రామగంజ్ తానా) నా మీద ఆధారపడి ఆరుమంది మా కుటుంబంలో ఉన్నారు. నేనొక్కడ్నే సంపాదించవలవాణ్ణి.

"నా కొక్కడే కొడుకు. వాని పేరు షబీర్ అహ్మద్. మూడేళ్ళ వయసు. ఆ అబ్బాయి ఆకలితో 16 రోజుల క్రిందట చనిపోయాడు.

"అప్పుడు వర్షాకాలం. ఎవరికీ కూలి దక్కలేదు. ఇలాగే పరిస్థితులుంటే ఒక్కొక్కరు కుటుంబమంతా చనిపోతారు.

— నబీర్ అహ్మద్.

ధాన్యం దిగుమతి అవసరం

"నేను దౌలత్‌పురం గ్రామ ఆహార కమిటీ కార్యదర్శిని. మా ఊర్లో ఇంతవరకు ఆకలితో 3 గురు చనిపోయారు.

"ఏడెనిమిది రోజులక్రితం రోషనాలీ తిండిలేక చనిపోయాడు. అతని భార్య స్థితి ఇప్పుడో అప్పుడో ప్రాణం పోయేటట్టుంది. 12 ఏండ్ల ఆమె కొడుకును "పల్లజ్వరం" (కాలాజార్) పట్టుకుంది.

"పోయిన ఆదివారం (16 జూన్) మజార్ అలీ ఆకలితో చనిపోయినప్పుడు జిల్లా కలెక్టరుకు తంతినిచ్చాము. వాళ్ళింట్లో సంపాదించే మనిషి మజార్ అలీ ఒక్కడే. పోయిన కరువులో అతని భార్య, అతని కొడుకు, తమ్ముని కొడుకు, అత్త, మామ చనిపోయారు. ఇప్పుడు అతనూ పోయాడు

"టాంగో (జూన్ 23) యూసఫ్ పత్యారీ అతని భార్య తిండిలేకనే చనిపోయారు. వారి కుటుంబం ఏడెనిమిదిమంది ఉన్నారు. చేరెడు నేలకూడా వారికి లేదు.

"ఈ గ్రామంలోని 178 కుటుంబాలలో, కనీసం 30 కుటుంబాలు మూడు నాల్గురోజుల నుండి పొయ్యిలో నిప్పు వెయ్యలేదు.

"అందులో 175 కుటుంబాలు ధాన్యం కొనుక్కునేవారు. మూడు కుటుంబాలకు మాత్రమే సంవత్సరానికి సరిపడే ధాన్యం ఉంది. 30 కుటుంబాలకు ధాన్యంకొనుక్కునే శక్తి ఇంకా ఉంది.

"వంద కుటుంబాలకు రెండు నెలల క్రిందటే ధాన్యం అయిపోయింది.

"మా గ్రామానికి ప్రతి వారానికి 150 మణుగుల ధాన్యం దిగుమతి కావాలి. అప్పుడే గ్రామంలో ఆకలి చావులు తగ్గ గలవు.

— జైనల్ ఆబెదీన్

కడుపునిండా తిండిలేదు

"మాదిహారన్ హాట్ గ్రామం (సేన్‌బాగ్ తానా) "నేను మా కుటుంబంలోని మరి ఏడుగురూ చాలనాళ్ళనుంచి రెండు మూడు రోజులకొకసారి ఒక పూటే తింటున్నాము.

"నాకడగొట్టు కొడుకు అన్నంలేక చిక్కి చిక్కి, 20 రోజులక్రితం చనిపోయాడు. వాడు చనిపోయేముందు, నాల్గురోజులవరసగా మా కుటుంబమంతా ఉపవాసం చెయ్యవలసి వచ్చింది. నాదర్ (చిన్నకొడుకు) రెండేళ్ళ వయసు. ఆకలికి ఆగలేకపోయాడు.

"మాకున్న భూమంతా పోయిన కరువులోనే అమ్మివేశాను. ఇప్పుడు కూలిచేసుకునే బ్రతకాలి. కూలి చిక్కనిదినం పస్తు పడుకోవలసిందే. నా కూతురొకతె జ్వరంతో ఇప్పుడు బాధపడుతూంది. ఆమె మగడు గత కరువులో ప్రాణాలు విడిచిపెట్టాడు. అప్పటి ఆమె మాయింట్లోనే ఉంది.

"అదృష్టవశాత్తు ఏరోజైనా ధాన్యం దొరికినా, మా కుటుంబమంతా ఒక్క సేరు బియ్యంతోనే కడుపు నింపుకోవాలి. గత ఏప్రిల్ నుండి కడుపు నిండా ఒక్కపూటయినా మాకు ఆహారం చిక్కలేదు"

— అస్గర్

★

ఆకూ అలములు తింటున్నారు

"అమిలాఖాతున్ జూన్ 21 న తీవ్ర జ్వరంతో చనిపోయింది. ఆమె చంద్రపూర్‌లోని నానామియా భార్య.

"నానామియా కుటుంబంలో ఆరుగురు ఉన్నారు. అతను దినకూలితో బ్రతుకుతాడు. ఇప్పుడు కూలి దొరకడంలేదు. కొన్ని రోజులనుంచి [illegible] పొడయాపోయింది.

"ఈ హాజీనారాయణపూర్ యూనియన్‌లో 18 వేలమంది జనాభా. [illegible] వగంమంది దినానికొకపూట మాత్రం [illegible]తో బ్రతుకుతున్నారు. మాటికి [illegible] దొత్తిగా ఆహారంలేదు. మిగతవారు ఆకూ అలమూ తిని కాలం గడుపుతున్నారు.

"తక్షణమే ఇక్కడ ఏదైనా సహాయ కార్యక్రమం ఆరంభించకపోతే ఒకొకరే చనిపోవలసి వస్తుంది."

గడ్డిలేక పశువులు మాడిపోతున్నాయి

కల్యాణదుర్గంలో రైతుల ఆక్రందనలు

— బి. రామప్ప

రాయలసీమ అంతకూ మా తాలూకాలో వున్నంత కరువు తీవ్రత మరెచ్చోటా లేదు. గడ్డికొరత యింతింతనడానికి సాధ్యంకాదు. మా తాలూకాకు కనీసము ప్రతిదినము 140 పౌనుల బరువుగల గట్టాలు 1000 అవసరమై యున్నది. కాని ఇప్పటి లెక్కలబట్టి ప్రతి దినము సరాసరి 60 గట్టాలు మాత్రమే సప్లయి అగుచున్నది. ఇది ఎంత ప్రమాదకరమో ప్రభుత్వమే గుర్తించడంలేదు.

ఇక తాలూకాకు సప్లయి అగుచున్న గడ్డి బూజుపట్టి, కుళ్ళి వాసన ఇట్టియున్నది. దానిని ఆకలిచే కరువుగట్టిన పశువులకు వేసిన అది పశువులకు చెడ్డనే కల్పిస్తున్నది. పశువులకు క్రొత్త రోగములు రావచ్చు.

గడ్డి గట్టా బరువు (140 పౌనులు గలది) ఒక రూపాయి కిచ్చెదరు. ఇప్పటికి వారము రోజులనుండి వచ్చేది గట్టా బరువు ఏ 80 పౌనులో లేక 60 పౌనులో గలదిగా ఉన్నది. దానిని ఒక్క రూపాయికే అమ్ముచున్నారు. పది, పదునైదు పశువులు గల రైతుకుకూడ అట్టి గట్టాలలోనే ఒక్క గట్టా మాత్రము ఎనిమిది రోజుల కొకటి యిచ్చెదరు. అట్టి పాతపడిన, దాం చిన్నవైన గట్టాలనే తీసుకోవలసి వచ్చింది. ఇది ఏమాత్రమూ చాలదు. అయితే అదైనా ప్రతి రైతుకూ యిచ్చెదరా అంటే, ప్రతివారము యిచ్చే అవకాశములేదు నాల్గు వారాలపాటు తిరిగినా, ఒక్కొక్క రైతుకు ఒక గట్టాకూడ లభింపదు.

కళ్యాణదుర్గం గ్రామంలో

కల్యాణదుర్గము గ్రామంలో స్థానిక రైతు సంఘము కష్టపడి పశువుల లెక్కలను తయారుచేసి రెడ్డి సంతకముగూడ చేయించి యున్నారు. ఆ పట్టిక తహసిల్‌దారు కందజేసి వున్నారు. ఆలెక్కల ప్రకారమే 360 ఇండ్లలో దాదాపు 1600 పశువులున్నవి. కనీసము వారానికి 1440 గట్టాలు అవసరము. కాని యిప్పటికి 15 రోజులనుండి యీ గ్రామానికిచ్చిన గడ్డిగట్టాలు 283 అంటే 205 గట్టాలు రోజు కవసరముంటే 19 గట్టాలు మాత్రమే సంపకము జరిగింది. ఇంతకంటే అధ్వాన్నముగా తాలూకాలో ప్రతి భాగమునకు సప్లయి అగుచున్నది.

ఫారెస్టుగార్డుల జులుం

యింతవరకూ గడ్డి దొరకని రైతులు ఇక్కడ గడ్డి దొరకదను విశాలచే, జామకోట కసబాలోగల రిజర్వులోనుండి గడ్డికోసి, తీసికొనిరావడానికి నారాయణపురము, పాలవాయి గ్రామాల రైతులు 2 రోజుల క్రితం బండ్లు కట్టుకొనివెళ్ళగా, అక్కడి "ఫారెస్టు గార్డులు" పర్మిట్లులేనిదే కోయకూడదని అడ్డగించి ఆ బండ్లను దావకు పట్టుకొన్నారు. ఇట్టి అవమానములకు, కష్టాలకు రైతులు గురికాకుండా, ఇట్టి రిజర్వుల నుండి పర్మిట్లులేనిదే గడ్డిమాత్రము తెచ్చుకొను ఉత్తర్వులను వెంటనే జిల్లా అధికారులు పంపవలసిందిగా కోరుచున్నాము.

స్థానికోద్యోగులు గడ్డి సంపకానికై అవలంబిస్తున్న మార్గములు.

గడ్డి కావలసిన ప్రతిరైతు ప్రతిదపాకూడ అందమైన కాగితాలతో పశువుల సంఖ్యను తెల్పు పట్టికతో అర్జి వ్రాసుకోవాలి. వారు వ్రాసికొని వచ్చినదానిపై రెడ్డిగారు సంతకము చేయాలి. ఇక ప్రతిదపా సంతకములు చేయడానికి రెడ్డి బింకము చెప్పటానికే వీలుకాదు. సమయానికి రెడ్లు లేకపోతే, ఆ వారములో గడ్డి సున్నే. అందుచే రైతులు రెడ్లు ఏ గ్రామానవుంటే అక్కడికి పరుగులెత్తాలి. ఆ రీతిగా వెళ్ళిన రైతులకు రెడ్ల బహుమతి ఏమంటే "రెడ్లు వుండేది గడ్డి పట్టీలు వ్రాయడానికేకాదు. మా కింకా పనులున్నాయి." వారి చిత్తానుసారం రైతులు ప్రవర్తించాలి. ప్రతికక్షులైన రైతుల గోడు యింకా ప్రమాదకరం. అన్ని తిప్పలుతిని రెడ్ల సంతకాలు చేయించుకొని రైతు ఎంతో దూరం నుండి తహశీల్‌దారువద్దకు అర్జీ తీసుకొని వస్తారు. వచ్చిన రైతు పదకొండు గంటలకు ఏ మాత్రము ఎక్కువ కాకుండా తహశీల్‌దారువారి ముందు హాజరై సమర్పించుకోవాలి. అన్యాయంగా వచ్చెరి వల్లెం రైతులకు ఆ వారములో గడ్డి సున్నే. 11-7-46 న అప్లికేషన్లు బాగుగాలేవని, రెడ్డి సరిగా వ్రాయలేదని, కరణం సంతకము ఉన్నకొలవని, కాగితములు బాగాలేవని తహశీల్‌దారువారు అనేకమంది రైతులను వాపస్ పంపియున్నారు. అప్లికేషన్లు బాగుగ లేనివారు క్రొత్త అప్లికేషన్లు వ్రాసుకొని మరి రావాలి. దానిపై మరీ రెడ్డి సంతకము కావాలి. అట్లు సంతకము చేయించుకొని మళ్ళీ వారంలో ఆదేరోజున రావాలి. నిర్ణయించిన తేదీన రాకుండిన, గడ్డి ఇవ్వరు. మరి ఆ రైతులు తిరిగి రావాలంటే ఎంతో ప్రయాస! ఇట్లు ప్రతిదినము రైతులు యమబాధలు పడుచున్నారు. 11-7-46 వనే వచ్చిన రైతుల సంఖ్య ఏ మూడువందలకో మించలేదు. ఆ నాటిగడ్డి గట్టాలస్టాకు అరునూర్లువున్నది. ఆ దినము ఆతసంపకము చేసిన గడ్డిగట్టాలు ఒక మూటఏబది మించవు. ఇది ఎంత అన్యాయమో చూడండి. వ్యయ ప్రయాసల కోర్చి వచ్చిన రైతుల హృదయము మండిపోవుచున్నది.

ప్రభుత్వమునకు సూచనలు

ఇందుకు మావినయ పూర్వకమైన సూచనలు :—

(1) తహసీల్‌దారువారు ఉదయము 11 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు వచ్చెడి రైతులందరికిన్ని గడ్డి సంపకము చేయాలి.

(2) గ్రామము మొత్తముమీద పశువుల సంఖ్యను తయారు చేసి ఒక్క మారు రెడ్డి సంతకము చేసిన లిస్టును తహసీల్‌దారు వారితో నుంచుకొని దాని ప్రకారము రైతులకు సంపకం చేయాలి. రెడ్ల సంతకాలకై రైతులు వచ్చే అవసరముండరాదు.

(3) బూజుపట్టిన గడ్డిని, చాల చిన్నవి దిగమన్న కట్టలను ఒకే రేటుకు అమ్మించడము మానిపించాలి.

(4) ప్రతి దినము కనీసము తాలూకాకంతటికి ఒక వేయికట్టలనైన అమ్మించడానికై సర్వవిధాలా ప్రయత్నించవలెను.

(5) పెద్దరైతులు బాడుగకు తీసికొని స్వంతవ్యయంతోనైనా రాయదుర్గం, ఉరవకొండనుండి గడ్డిని తెచ్చుకొనుటకై అనుమతి నివ్వాలి.

(6) రిజర్వులనుండి గడ్డి కోయడానికి యేలాటి ఆటంకములు లేకుండాచేయాలి.

ఉత్తర విశాఖలో తిరిగి కరువు ప్రమాదం

తిండికీ, విత్తనాలకు మిగల్చకుండా ధాన్యం వసూలుచేశారు

12 ఔన్సులలో బియ్యం 4 ఔన్సులే!

కోడుగంటి గోవిందరావు
(విశాఖజిల్లా రైతుసంఘ అధ్యక్షులు)

విశాఖజిల్లా సహజంగా కొరతజిల్లా. నదులకు నీటికి ప్రాజెక్టులు లేవు. ఎక్కువ సాగు వర్షాలమీదనే ఆధారపడి వుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం జిల్లాలో సామాన్యంగా 1 లక్ష టన్నుల ఆహారధాన్యం కొరత వుంటుంది. గత మూడు సంవత్సరాల్లోనూ ఈ కొరత యింకా అధికమైంది.

ఈ సంవత్సరం ఇదివరకున్నా అనేక రెట్లు తీవ్రతతో కరువు వచ్చేటట్లున్నది. ఉత్తర విశాఖలో ఈ సంవత్సరం వర్షాలు సకాలంలోలేక పోవటంచేత, పెక్కురి తాలూకాల్లో కొన్ని ప్రాంతాల్లో ఊడ్పులు జరుగలేదు. మరికొన్నిచోట్ల అర్ధపంటమాత్రం పండింది. దక్షిణ విశాఖలోకూడా 1945 ఆఖరులో వచ్చిన గాలివాన ఫలితంగా అనకాపల్లి, యలమంచిలి తాలూకాలలో పంట బాగా దెబ్బ తిన్నది. కాబట్టి ఆహార పరిస్థితి చాలా విషమించిందనే చెప్పాలి.

ధాన్యసేకరణలో దౌర్జన్యాలు

జిల్లాలోని ధాన్యసేకరణ సక్రమంగా జరుగలేదు. డిపార్టుమెంటు ఆఫీసర్లు హోల్‌సేలర్లతోను, గ్రామ యజమానులతోను కలిసి దౌర్జన్యాలు, అవకతవకలు చేశారు. మొట్టమొదట పంట అంచనాలన్నీ గ్రామోద్యోగులు యజమానులవద్ద కూర్చుని చిత్తమొచ్చినట్లు తయారుచేసినవగుటచేత, అవన్నీ తప్పులతడకలే. ఇదిగాక గ్రామాధికార్లు, ఉద్యోగస్థులు లంచాలు మ్రింగి ధనికరైతుల్ని విడిచిపెట్టి పేదరైతుల్ని కొల్లగొట్టడం ప్రారంభించారు. పైగా పేదరైతులు తమకున్న కొద్ది అదనపు సరుకును అమ్ముకోవడం పూర్తి అయ్యేవరకు కూడా ఏ ఆఫీసరు కనపడలేదు. అంతా అయిపోయిన తర్వాత తమ కోటాలు నింపుకోవాలనే ఆదుర్దాతో పరుగులెత్తి, పేద రైతులవద్ద పీకించి వసూలుచేశారు. కొన్ని చోట్ల విత్తనాలకు కూడా మిగల్చలేదు. మరికొన్నిచోట్ల తిండికికూడా మిగల్చకుండా బలవంతంగా వసూలుచేశారు. ప్రజా ఉద్యమం బలహీనంగా వున్నచోట్ల ఈ దౌర్జన్యాలకు అంతూపొంతూలేదు.

పండినా, ఎండినా యకరానికి 2 పుట్లు

చీపురుపల్లి తాలూకాలో ప్రభుత్వాధికారులు ఒక క్రొత్తపద్ధతిని అమలుజరిపారు. పండిన పంటను బట్టిగాక, తాము నిర్ణయించిన లెక్కనుబట్టి లెవీ పద్ధతిలో ధాన్యం యివ్వాలన్నారు. అంటే రైతుయొక్క అవసరాలు, విత్తనాలు, యితర ఖర్చులు, వీటితోగాని, ఎంత ఎంత పండింది అని గాని ఆలోచించకుండా, ధాన్యం వసూలు చేయడమన్నమాట. పండినా, ఎండినా యకరం 1 కి 2 పుట్లు యివ్వాల్సిందని ఆర్డరు జారీచేశారు. ఈ పద్ధతిని ఆస్కారంగా తీసుకొని అధికారులు నానాభీభత్సాలు చేశారు.

అధికారుల లంచగొండితనం

(1) పాలవలస అనే గ్రామంలో ఫిర్కా సప్లయి ఆఫీసరు రైతుల వద్ద మీకు ప్రొక్యూర్‌మెంటు న్యాయంగా జరిగించుతానని చెప్పి 140 రూ॥లు లంచం లాగేశారు.

(2) పున్నాం, కావుకంబాం గ్రామాలలో రయితులవద్ద సరుకు ఏమీ లేకపోవడం చేత, దానికి బదులుగా పుట్టి 1 కి 6 రూపాయలు చొప్పున వసూలుచేసి అధికారులు జేబుల్లో వేసుకున్నారు. ఇంతవరకు తిరిగి యివ్వలేదు.

(3) గొల్లలపాలెం అనే గ్రామంలో వరుసగా పేద రైతుల వద్దనుండి దౌర్జన్యంగా ధాన్యం వసూలుచేసి మణుగు 1 కి 1 కుంచం కొలగారమని, దబాయించి తీసుకున్నారు. ఇదిగాక దొంగకొలతలు కొలిచి మణుగు 1 కి 2 కుంచాలు చొప్పున అన్యాయంగా లాక్కున్నారు.

(4) గెడ్డపువలస అనే గ్రామంలో ఒకరిని, యివ్వవలసినంతధాన్యంయివ్వలేదనికొట్టారు.

రైతులపై అక్రమకేసులు

పై అన్యాయాలన్నిటిని పై అధికారులకు తెలియచేసినా, వారు ఏదో నామకః విచారణ జరిపి పూరుకుంటున్నారు. కాని ఈ కసికొద్దీ తాలూకా ప్రొక్యూర్‌మెంటు ఆఫీసర్లు రైతులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఈ సంవత్సరం జిల్లాలో నూర్పులుచేసే ముందు తాలూకా సప్లయి ఆఫీసరువద్ద డిక్లరేషన్ ఫారమ్ పెట్టుకోవాలంటూ ఒకనిబంధన పెట్టారు. కాని ఆచరణలో జిల్లాలో ఎక్కడా యిది అమలుజరుగలేదు. మిగతా ఏ తాలూకాలోనూ యీ కారణంమీద కేసులు పెట్టలేదు. కాని చీపురుపల్లి తాలూకాలో మాత్రం దీనిని సాకుగా తీసుకొని తాలూకాఅంతటా తెంపు లేకుండా కేసులు పెడుతున్నారు. ఈవిధంగా రైతులపై కక్ష సాధించడానికి పూనుకున్నారు. లోలుగు అనే ఒక్క గ్రామంలో కేసులద్వారా రు 800 లు జరిమానాల రూపంలో రాబట్టినట్లు తెలుస్తోంది. ఇంత కన్నా ఘోరమైన అన్యాయం యింకొకటి వుండదు. అసలు ఈఆర్డరు అమల్లో కొచ్చిన సంగతే ఎవరికి తెలియదు. విద్య, విజ్ఞానం శూన్యంగావున్న అమాయక ప్రజలకు ఈ డిక్లరేషను ఫారాలు ఎలావ్రాయాలో, ఎవరికి యివ్వాలో, యీ ఆఫీసరు ఎక్కడ వుంటాడో యివన్నీ ఎలా తెలుస్తాయి ?

మిశ్రమ ఆహారం బలవంతంగా ఇస్తున్నారు

జిల్లా అంతటా కొద్దిమంది ధనికరైతులు, మధ్య తరగతి రైతులు మినహా 100 కి 80 మందిగా వున్న పేదరైతులు, వ్యవసాయ కూలీలు, యితరులు — అంతా రేషనుడిపోల మీదనే ఆధారపడి వున్నారు. పేదరైతులు తాము పండించుకొన్న స్వల్పధాన్యాన్ని (సేకరించినది పోగా) తినేశారు. కాబట్టి రేషనింగు ఎంత సక్రమంగా నడుస్తుందన్న విషయంమీదనే వీరందరి జీవితాలు ఆధారపడి వున్నాయి.

1946 ఫిబ్రవరి 17 వ తేదీన, పూర్వం యిచ్చే 16 ఔన్సులలో నాల్గవవంతు తగ్గించారు. దీనివల్ల వ్యవసాయ కూలీలు, పేద రైతులు తిండి చాలక విపరీతమైన బాధలు పడ్డారు. పులిమీద పుట్రలాగ యింకొక బాధ వచ్చిపడింది. ఫిబ్రవరినుండి ప్రభుత్వం గ్రామ ప్రజలను దాదాపు అందరిని "మిశ్రమ ఆహారం" తినేవారుగా వర్గీకరించి, వీరందరికి 4 ఔన్సులు మాత్రం బియ్యమున్నూ 8 ఔన్సులు తృణధాన్యాలు (cereals) యివ్వడం ప్రారంభించారు. నిజానికి యింత తక్కువ బియ్యంతో గ్రామాల్లో కూడా ఎవ్వరూ బ్రతకలేరు. మద్రాసు ప్రభుత్వ ప్రకటన ప్రకారం 10 ఔన్సులు బియ్యం, 2 ఔన్సులు గోధుమలు యివ్వాలి. కాని విశాఖజిల్లాలో 2-6-46 నుండి 4 ఔన్సుల బియ్యం, 8 ఔన్సుల గోధుమలు యివ్వడం ప్రారంభించారు పట్టణాల్లోమాత్రం యీపద్ధతి అమలు జర్పలేదు. 7-7-46 న ఈవిషయం జిల్లా సప్లయి ఆఫీసరును కనుక్కోగా, గ్రామస్తులంతా మిశ్రమ ఆహారం తినేవారు కాబట్టి 4 ఔన్సులకన్నా బియ్యం కోటా హెచ్చించడానికి వీల్లేదనీ, ప్రస్తుతం తృణ ధాన్యాలులేవు కాబట్టి గోధుమలు యిస్తున్నామనీ చెప్పారు.

గ్రామాలలో ఈగోధుమరేషను హెచ్చుగా యివ్వడంతో ప్రజల్లో విపరీతమైన ఆందోళన రేగుతోంది. ఎన్నడూ అలవాటు లేని గోధుమలు ఒక్కసారిగా మాకు మిగిలిపోయాయిగదా అవి ఇంత ఎక్కువగా గుమ్మరిస్తే ఎలా ?

"ఈరకంగా 4 ఔన్సుల చొప్పున బియ్యం యిస్తే [illegible] పంట వరకు పోతుందనీ, తర్వాత యింకెక్కడనుండైనా బియ్యం దిగుమతి కావచ్చుననీ, మరే ప్రమాదం రాదనీ" దీమాగా చెప్పారు జిల్లా సప్లయి ఆఫీసరు.

యిక ఆగస్టులో వచ్చే చోడి, గంటి పంటలుకూడ బహు స్వల్పం. ఈ జిల్లాలో దాళవా పంట అసలు లేదు. కాబట్టి తిరిగి [illegible] వరకు గడవాలంటే యితర ప్రాంతాలనుండి ధాన్యం దిగుమతిచేయాలి లేకుంటే ప్రజలు లెక్కలేకుండా కరువుకు బలి అయిపోయే ప్రమాదం వుంది.

అనేకులు రేషనుకార్డుమీద రేషను తీసుకోవడం మానివేస్తున్నారు. కారణం రెండు వంతుల గోధుమలు వృధా గావలసిందేగదా అని. రేషనుడీలర్లు రేషను యిచ్చినట్లు కార్డుమీద గీతగీసేసి రాత్రికి రహస్యంగా రు 1 కి 1½-2 శేర్లు చొప్పున బియ్యం అమ్ముతున్నారు. కొద్దిరోజుల్లోనే ఈ ధర యింకా పెరిగిపోయేటట్లుంది.

రేషన్ డిపోలలో అధిక ధరలు

ఇంకా రేషనింగు విధానంలో లెక్కలేనన్ని లోపాలు ఉన్నాయి. రోజూ డిపోలు కొన్ని చోట్ల తెరవడంలేదు. తెరిచినా కూలీలకు రోజువారీగా రేషను యివ్వడంలేదు. వారపు రేషను ఒక్కసారిగా కొనుక్కొందుకు అందరివద్ద తగినంత డబ్బు వుండదు. ఇప్పుడు డిపోలలో న్యాయంగా ప్రభుత్వకంట్రోలుధర శేరు 1 కి 0-4-8 రు. కాని మామూలు డిపోలలో 0-5-0 నుండి 0-5-6 వరకు కూడ అమ్ముతున్నారు. దీనికొక కారణంవుంది. రిసెప్షన్ గొడవున్ నుండి హోల్‌సేలరుకు బియ్యం సప్లయి చేసేటప్పుడు తూకంవేసి కాకుండా కొలత ప్రకారం యిస్తున్నారు. దీనివల్ల కాస్తో కూస్తో తక్కువ వస్తుంది. ఇక హోల్‌సేలరు ఈ నష్టాన్ని పూడ్చుకొందుకు తమ కొంత కొద్దేని తిరిగి కొలత ప్రకారంగానే రిటైలు డీలరు 2 మణుగుల బస్తా నిచ్చేటే, బస్తా 1 కి 4 నుండి 8 శేర్ల వరకు కూడా తక్కువ వస్తోంది. ఈ నష్టాన్ని డీలరు ప్రజలపైన రుద్దుతున్నారు. ఇదీ దీనిలో జరిగే తతంగం.

ఇది ఎన్నిసార్లు అధికారుల నోటీసుకు తెచ్చినా ఏమీ ఫలంలేదు.

ఈ లోపాలన్నింటిని తొలగించి రాబోయే కరువు ప్రమాదాన్ని ఎదుర్కోడానికి అన్ని పక్షాలతో కూడిన కమిటీలుంటేతప్ప ప్రయోజనంలేదు. కాని ఆహార కమిటీలు, నామినేషను పద్ధతిలో జరుగుచుండుటచేత పూర్తిగా పెత్తందార్ల కమిటీలు, హోర్డర్ల కమిటీలుగా తయారవుతున్నాయి. అధికారులు తమ దౌర్జన్యాలను బట్టబయలు చేస్తారన్న కోపంకొద్దీ ప్రత్యేకంగా కక్షపెట్టుకొని ప్రజా ప్రతినిధులను కమిటీలలోనికి రానివ్వడములేదు.

మంత్రివర్గం కర్తవ్యం

(1) జిల్లా కవసరమైన దిగుమతులను బస్తరునుండి వెంటనే దిగుమతి చేయడానికి పూనుకోవాలి.

(2) గ్రామాలలో ప్రస్తుతం అమల్లోవున్న పద్ధతినిమార్చి ప్రజలకు 10 ఔన్సుల బియ్యం రేషను అమలుపర్చాలి. మిగతా 2 ఔన్సులు తృణధాన్యాలుగాని, గోధుమలు గాని యివ్వాలి. కార్మికులకు, వ్యవసాయ కూలీలకు 16 ఔన్సుల రేషను అమలుపరచేటట్లు చూడాలి.

(3) ఆగస్టులో వచ్చే చోడి, గంటి పంటల్లో అదనపు దినుసు సంతటిని సేకరించాలి.

(4) ఆహారకమిటీల విషయంలో జిల్లా తాలూకా కమిటీలు పెత్తందార్ల, హోర్డర్ల కమిటీలుగా తయారవుతున్న విషయం గుర్తించి పై కమిటీలలో విధిగా అన్ని ప్రజాపక్షాలకు ప్రాతినిధ్యం యివ్వాలి.

(5) పెద్ద ప్రాజెక్టులు కాకపోయినా, వెంటనే 1946 ఇరిగేషను యాక్టును అమలు జరుపుతూ జమీందారీ చెరువులను ప్రభుత్వం బాగుచేయించాలి.

(6) జమీందారీ బంజర్లను పేదరైతులకు కూలీలకు ప్రభుత్వం యిప్పించాలి.

(7) చీపురుపల్లి తాలూకాలో ధాన్యసేకరణలో జరుగుతున్న అన్యాయాలను విచారించి వాటికి బాధ్యులైన అధికార్లపై తగుచర్య తీసుకోవాలి.

(8) రేషను డిపోలు రోజూ తెరచివుంచేట్లు చూడాలి. బియ్యం రిసెప్షను గొడవునుండి క్రిందివరకు తూకం వేసి మాత్రమే యివ్వాలి.

(9) ధనికరైతుల వద్దనున్న అదనపు స్టాకు సంతటిని బయటకు లాగడానికి తీవ్ర కృషి చేయాలి.

గుంటూరు కార్మికవీరులు

సుంకరం సత్యనారాయణ

1. పరప్రభుత్వపు కాలి
బంటులా సామ్రాజ్య
యుద్ధకాలమునాడు
పెద్దమెత్తున బోయి
కట్టయ్య నేతైన పట్టవలదాని
అట్టహాసముగ గని చుట్టుముట్టాపి

2. కావమసింగంబు - నీ
కుక్కలా పట్టేవి
గనిమి యవమానముల
గర్జించి తొడచరచి
మెరుపువలె మెరసియా- మేఘ మాకాపు
మరుక్షణంబున కష్టైమాయమయ్యాడు

3. దుప్పులాతడి గుండె
తప్పెపై మోగింది
మేటి నీ ప్రైడీల
వేసి గాలించాపు
అన్నిమూలలవెదకి - యడలివచ్చితెగాని
అతని యడుగులజాడ - లరయలేరైరి

4. ఆగష్టు ఘటనలం
దతడె తానై వచ్చి
విద్యార్థులకు మంచి
వెలుగు చూపేవేళ
పట్టుకొని రెండేండ్లు బంధించినారు
బయటబడగానె విజ - ప్రజ్ఞచూపాపు

5. బాధపడు నిరుపేద
కాపాడమగు పార్టి
పనిలో నిమగ్నుడై
పాలుగొని రేబవలు
కష్టజీవులను సం-ఘటితపరిచాపు
ఘనుడు నమ్మెకు తానె-మొనగడిరిచాడు

6. సమ్మె కొట్లాటకే
సంబంధమూ లేని
మనిషి యొక దెవ్వరో
మరణమందుట జూచి
సాహుకార్లిది మంచి సమయ మన్నారు
సర్కారుపోలీసులకు - సందు చిక్కింది

7. పగబట్టి యనగొట్టు
పాములన్నీ గలిసి
బుస్సుపడి గద్దితిని
కట్టయ్య బృందాన్ని
కసిదీర వదియేండ్లు - కైదుకంపాయి
కార్మికుల గుండెల్లో కత్తిగుచ్చాయి

8. ఎన్ని గుండెలతోడ
నీ ప్రభుత్వము నేడు
పదవిలో కాంగ్రెసు
ప్రముఖులందంగాని
దేశభక్తులపైన దెబ్బతీసింది
దేశవాసులు కన్ను - తెరచి చూడాలి

9. కట్టయ్య బృందమూ
కైదులో నుండగా
తెనుగువాడెవ్వడు
కనుమూయ రాదోయి
మంత్రులందరిచెవులుమూసి... నాలోయ్
మారుమూలలకూడ-మారుమోగాలోయ్

గని కార్మికులకు కనీసం రు. 45 ఇవ్వాలి

గూడూరు మైకా కార్మిక మహాసభ కోర్కెలు

గూడూరు డిస్ట్రిక్ట్ మైకావర్కర్సు యూనియన్ 7వ వార్షిక మహాసభ జూలై 14 వ తేదీని సైదాపురంలో జరిగింది.

మధ్యాహ్నం 3 గంటలకు బోర్డు స్కూలులో ప్రతినిధుల సమావేశం కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (యం. యల్. యే.) గారి అధ్యక్షతన ప్రారంభమయింది. ఇందులో 30 గనులనుండి, 20 ఫ్యాక్టరీలనుండి 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్. శివ ద్యాల్ గారు వార్షిక నివేదికను సమర్పించారు.

యూనియన్ నివేదిక

యజమానులు బంట్లు యజమానుల సహాయంతో ఒక పోటీసంఘాన్ని స్థాపించి తమ తమ కంపెనీలలోని కార్మికులను ఆ పోటీ సంఘంలో చేరమని నిర్బంధం చేసి చేర్పించారు. చైతన్యవంతులయిన ఇతర కార్మికులు యజమానుల గుమాస్తాల నిర్బంధాన్ని యెదిరించి 28 కంపెనీలకు చెందిన 36 మంది కార్మికులు పోటీసంఘసాపనను ఖండిస్తూ పోటీసంఘంలో చేరవద్దని ఇతర కార్మికులను హెచ్చరిస్తూ కరపత్రాలద్వారా ప్రచారం చేశారు.

6 మాసములనుండి పని చేయించుకొని కూలి ఇవ్వకుండా యెగవేయబడిన 485 మంది కార్మికులకు, 4350 రూపాయలు, గనులలో ప్రమాదములకు లోనయిన 4 గురు కార్మికులకు రు. 2074-5-0 మొత్తం రు. 6424-5-0 యూనియన్ కృషివల్ల యిప్పించబడింది. యూనియన్ ఆందోళన ఫలితంగా స్థానిక గవర్నమెంటు అనుమతిలో లేడీ డాక్టరు నియమించబడింది. కార్మికుల విజ్ఞానాభివృద్ధికి 100 పుస్తకాలతో గ్రంథాలయము స్థాపించి కార్మికులచే చదివించుచున్నాము.

మదరాసు ప్రభుత్వ కార్మికమంత్రి వి. వి. గిరిగారికి మైకాకార్మికుల పరిస్థితులు వారి కనీస కోర్కెలమీద ఒక మెమోరాండం యివ్వబడింది. దానిపైవారు తమ శక్తికొలది మైకాకార్మికుల సౌకర్యంకొరకు కృషిచేస్తానని వాగ్దానం చేసినారు. ఆహారం బట్టల విషయాలలో గూడూరు చెన్నూరు గ్రామాలలో యెక్కువగా కృషి చేసి కార్మికులకు అందునట్లు చేయబడింది.

తీర్మానములు

కామ్రేడ్స్ నోర్వాలా, సింగారవేలు, శ్రీ భూలాభాయి దేశాయిగార్ల మరణానికి సంతాపాలు తెలియజేశారు.

ప్రజాశక్తి పత్రిక నైజాంస్టేట్‌లోకి రానీకుండా చేసినందుకు నైజాంస్టేట్ ప్రభుత్వ చర్యను ఖండించారు.

ఫ్యాక్టరీలో పనిచేయువారికి కనీసం రు 35 గనిలో పనిచేయువారికి కనీసం రు 45 జీతం వుండాలి. గనుల ప్రాంతాల్లో గర్భిణీస్త్రీలకు ప్రసూతి సౌకర్యచట్టం అమలు జరపాలి, కలిచేడు, సైదాపురం కేంద్రాలలో వైద్యశాలలు యేర్పాటు చేయాలని రెండుకొత్త అంబ్యులెన్సు కారుల యేర్పాటుచేయాలని, మైకా ఫ్యాక్టరీలన్నిటికి ఫ్యాక్టరీలక్టుమ వర్తింపచేయాలి. దుగ్గరప్పుకు పౌను 15 నాలుగు అణాలు పొడి రప్పుకు పౌను 1-0-6-0. కూలీరేట్లు నిర్ణయించాలని, ఆదివారంగాక సంవత్సరానికి 15 రోజులు సెలవు యివ్వాలని, 15 రోజులు సిక్‌లీవు వుండాలని పదిరోజులు పండుగ సెలవులివ్వాలని తీర్మానించారు.

యీ కోర్కెలన్నీ సాధించుటకు మైకా కార్మికులు సంఘబలంతో పనిచేయాలని, అవసరమయినపుడు సమ్మె సాగించి యజమానుల చేత హక్కులను పొందాలని, తమ అనుభవాలు తీర్చుకొంటూ భారతదేశ కార్మికోద్యమానికి బలం చేకూర్చాలని, అధ్యక్షులయిన వెంకటేశ్వర్లు గారు కార్మికులను హెచ్చరించారు.

తర్వాత నూతనసంవత్సరానికి కామ్రేడ్స్ సి. సి. సి. స్వామిగారిని అధ్యక్షులుగను, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (యం. యల్. యే) గారిని ఉపాధ్యక్షులుగను, ఆర్. శివద్యాల్ గారిని ప్రధానకార్యదర్శిగను, యన్ జావర్ గారిని సహాయకార్యదర్శిగను, ఆయిదారమయ్యగారిని కోశాధ్యక్షులుగను, ఇంకా పదిమంది కార్యవర్గసభ్యులుగను యెన్నుకున్నారు.

మహాసభ రాత్రి 9 గంటలకు ప్రారంభమయింది. 5000 మంది కార్మికులు హాజరయారు. ప్రారంభకులు తూర్పుగోదావరిజిల్లా కార్మికనాయకులగు బాలాజీదాస్‌గారు యిలా అన్నారు. ఆంధ్రదేశంలోని యితరకార్మికులందరికిలని యెంతమందియున్నారో అంతమంది మీ మైకా కార్మికులున్నారు.

గనుక యీ పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనంచేసికొని పరిశ్రమాభివృద్ధినీ, కార్మికుల శ్రేయస్సునూ దృష్టిలోవుంచుకొని నడపాలని, అందుకుమీరందరు సంఘంలోచేరి ఆందోళనచేయాలని వుపన్యసించారు.

కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (యం. యల్. యే) గారు ఉపన్యసించారు. మైకా కార్మికుల ఇబ్బందుల్ని వివరించారు. మైకా కార్మికుల హక్కులను బలపరిచే ... వేం ఆంధ్రకార్మికులున్నారని అన్నారు.

"పరాధీనతరం వెంకటగిరివారి" విద్వత్ అను నాటకము ప్రదర్శించారు. మైకాని కార్మికుల దుర్భరస్థితులను కండ్లకు కట్టినట్లు గనేశంగారు మోనోయాక్టింగ్‌ద్వారా చూపించారు. తదనంతరం "స్వతంత్ర" బుర్రకథ కొంత చెప్పారు.

వ్యతిరేకుల విచ్ఛిన్న కార్యాలు

10 వేల కార్మికులున్న సైదాపురం సెంటరులో మైకా కార్మికసంఘం బ్రాంచి ఏర్పాటు చేసి పనిచేయడం ప్రారంభించినప్పటినుండి, గ్రామంలోని పెత్తందార్లుకు దొంగవ్యాపారస్తులకు గంగిరులెత్తినట్లయింది.

"వారు మహాసభను విచ్ఛిన్నము చేయుటకు అనేకవిధాల ప్రయత్నించారు. కాని కార్మికుల ముందు వీరి ఆటలు సాగలేదు, మహాసభ జయప్రదంగా జరిగింది.

మహాసభకు వచ్చిన ప్రతినిధులకు భోజన యేర్పాట్లు చేయడంలో పోలురామస్వామి, ఇక్కుల శేషయ్య గార్లు చక్కగా తోడ్పడి పనిచేశారు.

కార్మిక నాయకులకు ఘోర శిక్షలు

ప్రజలు తీవ్రమైన ఆందోళనచేసి విడిపించాలి!

సి. వి. కె. రావుగారి విజ్ఞప్తి

మార్చినెలలో జరిగిన గుంటూరు పొగాకు కార్మికుల సమ్మెలో కమ్యూనిస్టు పార్టీ ఆఫీసుపై దాడి జరిగిన సందర్భములో ఒక పట్టణ పౌరుడు చనిపోతే కామ్రేడ్ కట్టయ్య మరి ఎనమండుగురు కార్మిక నాయకులపై హత్యానేరం మోపబడింది. సత్యాగ్రహపు రోజుల్లో కాంగ్రెసు నాయకులపై తీవ్ర లాఠీచార్జి జరిపి బ్రిటిషు ప్రభుత్వపు మెప్పు పొందిన పోలీసు సూపరెంటెండెంటు దివ్యం సుబ్బారావు పర్యవేక్షణలో యీ కేసు నడుపబడింది. నాలుగు నెలలు కోర్టులో విచారణ జరిగిన తరువాత సెషన్సు జడ్జి నిన్న కామ్రేడ్సు కట్టయ్య నరసింహారావులకు 10 సంవత్సరాలు, కామ్రేడ్సు మోగి సెట్టి, నాగయ్యలకు 1 సం॥ శిక్ష రూ 100- జరిమానా. మిగతా 5 గురిని విడుదలం చేస్తూ తీర్పునిచ్చారు. ఈ కఠిన శిక్షలు కార్మికలోకాన్నంతా కలవరపరుస్తున్నాయి. ప్రజాసేవకులు యిటువంటిఘోరశిక్షలతో జైళ్ళలో మగ్గడమా లేక ప్రజల మధ్య వుండడమా అని నిర్ణయింపబడే యీ రోజుల్లో 10సంవత్సరాల శిక్షవిధించడము చాల విపరీతము. మదరాసు కాంగ్రెసుప్రభుత్వము యీశిక్షలనురద్దు చేసికట్టయ్యను మిగతా నాయకులను విడుదలం చేసి ప్రజల విశ్వాసాన్ని పొందగోరవలెనని కోరుచున్నాము. కాంగ్రెసు మంత్రివర్గము అధికారంలోకివచ్చి రాజకీయఖైదీలందరిని విడుదలచేసి సంపాదించిన ఖ్యాతికాపాడబడాలంటే కట్టయ్య నరసింహారావు, నాగయ్య, యెంగళశెట్టిగార్లను తక్షణమే విడుదలచేయాలి. ఇటువంటి కఠినమైన ఘోరశిక్షలు కాంగ్రెసుమంత్రివర్గము యొక్క ప్రతిష్టకే భంగకరము.

ఆంధ్రలోని కార్మికసంఘాలన్నీ తీవ్రఆందోళన జరిపి తమనాయకులను విడిపించుకోవాలి. గ్రామములు, పట్టణాల్లో, శిక్షలపై నిరసనసభలు మూలమూలల్లో జరపాలి. కామ్రేడ్ కట్టయ్య, నరసింహారావు, నాగయ్య యెంగళశెట్టి విడుదలకావాలి.

హైలేసో, హైలేసా, హైలేసో, హైలేసా యేటిమీద, యెన్నా మద్ద ! కావయ్యా గోలకొండ, గుడికేకోను ....

చీకట్ని చీల్చుకొంటూ పయనింపు తోంది పడవ. దిగువ ప్రయాణం ముగించి యెగువకి పోతూండడంవల్ల పదిమందిలాగే కూలీలు కొందరు యెగబాకినట్లుంది. పడవ ఖాళీగా వుండడంచేత గతుకులు గతుకులుగా పొడ్డుని తాడుతున్నాయి కెరటాలు.

"యహేహాయ్ ఆరెస్" అంటగొంది వల్లదొరల "మంచితనం" వల్ల మెరక బట్టింది పడవ. తీవు తెచ్చుకోటానికి పాటకులంతించుకొన్నారు. పక్కనే కట్టలమీదా, చేలల్లోనూ వున్న కీచురాళ్ల శ్రుతి పూసుకున్నాయి. "వాగుల మీనానాయేటు" మ తల్చుకున్నారు పడవ కూలీలు.

హైలేసట్లో - విడిచిపెట్టొద్దో
హైలేసట్లో - వానేమ్ కిట్టాయ్
ముందోడుముందుకి - యెనకోడు యెనకకి
పడవపడదలాగితే - పోయేది యేపైవు?
మెరకమట్టి - నడుమలవట్టి
బురుంగుమంటని - అడుగుతెళ్ళను!

చుక్కానిదగ్గరవున్న సీతయ్యగుండెనుదిగుండంలో పడికొట్టుకొంది పడవసాగే పరకూ. నాలుగు రోజుల నించీ చెప్పు మూయడం అనేది యెరగని సీతయ్య అటూ యిటూ తూగుతూ చుక్కానిని బలంగాపట్టుకొంటూన్నాడు. ఆ అర్ధమైకంలో, జరిగిపనీ జరగబోయేవీ యూహిస్తూనున్న "యేటిగాలికి" దిమ్మెక్కిన బుర్రలో తచ్చాడుతున్నాయి.

చిన్న కథ
పరంగు సీతయ్య
పి. లక్ష్మీకాంతమోహన్

అయితే యేంచెయ్యాలిప్పుడూ? విజం! భిక్షాలు చెప్పింది పొల్లు పోకుపోకండా విజం! తన జీవితం యెంతపాడైపోయింది? లేకపోతే యీపాటికి యిటికరాళ్ళతో కట్టిన రెండు నిట్టాళ్ళ కొంప తన్నుకుపోవాదేగండా! "పాపమురిదోడు ఎందుకు నవ్వగలిగేవోడూ!"

అని వేసంగి, వారం వారానికి తీవ్రరూపం దాల్చుతూన్న "సూరీడు" నిప్పులు చెరుగుతున్న దినాలవి. "పసుపుచేంవోళ్ళు" లబలబ కొట్టుకుంటూన్న వెల రోజులుముందుగానే కాలవ నోరు కట్టడింది. అక్కడక్కడా మడుగుల్లో వున్న "చేపా తెల్లా" గిలగిలలాడుతున్నాయి.

అసలు యేటా తొమ్మిది నెలలు పడవ మీద వుంటాడు సీతయ్య. తొమ్మిది నెలలు, కొంపా గోడూ, పిల్లా పీచూ, పాడెమూ పుట్రా యెట్లావుందో! వాకబే "యూప" సీతయ్యకి.

ఆ తొమ్మిది నెలల్లోనూ తెక్కలకోసం కోళ్ళకి కొక్కిరాయికి కరిగించింది పోను మిగిలిన అరవై రూపాయిలూ "రాంది" పట్టూకట్టి యింటికోసం వస్తాడు సీతయ్య. పిక యెండిపోతోంది. చెవులు దిబ్బళ్ళు పడిపోతున్నాయి. తోవలో హో పాక ముందు ఆగేడు. యెటూదోయినా అలవాటు పడ్డ కట్టైగాబట్టి నోటినిండా పీరూరింది. యెన్ని "రేకలు" గుటగుట మటిపించాదో తెలీదు. "యెదవ యెండాలం!" బొడ్డున వున్న రెండు రూపాయలలాలాగి ఆ అమ్మ మొఖాన కొట్టాడు. "శీ! పీల్లగలిపింది నంజ"

కొత్త చిరుకుదనంతో, దోసెడుదోసెడ్లుగా తుమ్మరించే దుమ్మును లెక్కచేయకుండా ఆ మండ్లబాటగుండా నడుస్తో, పొలంమీదికి పద్దంపెకికూల్లా వాటిని దుకిపిస్తో కనవద్ద వాళ్ళతోపల్లా కబుర్లువేసుకొని వాళ్ళచేత బల వంతంగా "ఊం" కొట్టిస్తో పూరి పొలిమేరకు చేరుకున్నాడు సీతయ్య.

"యిదివరకు నువ్వు తీసుకొన్నదీ, నువ్వు లేనప్పుడు నీ యింటికి తీసుకొన్నది అక్కడ పెట్టవోయ్" పాన్ను కర్రతో నేలను కొటించి మరీ అడిగేడు "బాబుగోరు." విలువుగుర్తు పడిన సీతయ్య యాభై రూపాయలూ యెంచి యిచ్చారు. వడ్డీ యెంతయిందో యెవడికి తెలుసు? "బాబుగోరు మానిబ్బడీ అయినమకిసి"!

పాలెం చేరుకున్నాడు సీతయ్య. యెండ పెట్టిన చేపల్ని బుంగలో పోస్తో, కోతివరవం అడుతూన్న కాకుల్ని గదమాయిస్తూవుంది "అతది". అమ్మో! పొద్దుకూకుతోందే; ఇవి రేపుమార్కెట్టుకి పట్టాకెళ్ళాలి. కళ్ళు చూడవం హూనం అయ్యేట్లు పడిచి ఆ దబ్బల్లో పిల్లాడికి మందు. యెవడలోకి మాకలు, కట్టుకోటానికి పాతకోకా.......కొనాలి. అయ్యో! దీన్తోనే సరిపోతోందే పనీ! పిల్లాడికింకా "గుట్ట" పెట్టలేదు!

వస్తూన్న పెనిమిటిని చూడగానే యింటి దానికి ప్రాణం కళ్ళల్లోకి లేచివచ్చింది. మొన్నాళ్ళు! యెన్నాళ్ళకి!

వస్తూనే యెగిరివాకతమ్మతన్ని "అప్పెంత చేసావ్" న్నాడు పెనిమిటి. చెదిరిన బుంగని సరిచెయ్యబోతోంటే "యెందుకు జేసావని యింకోసారు తన్నాడు. అమ్మనికొట్టటంచూసి బిడుములో యీమరుసంటా గోగుపల్లలా వున్న చిన్నాడు గుక్కపట్టి యేడవటం సాగించాడు. యెదివిని, పక్కనేవున్న గుడిసె ముందర ఉప్పుచేపల్ని పళ్ళెకలోకి యెత్తుతూన్న చిన్నాడి అమ్మమ్మవచ్చి పెకామతా గొణిగి వెళ్ళిపోయింది. యీగల్లంతకీ సీతయ్య యింటిపక్క "ఫైక్" మని అరవటం సాగించింది అప్పుడే గుడిసెలకి చేరుతున్న పల్లెకారుడు మామూలు వ్యవహారంలాగ చూస్తూపోయారు.

కాపేమంది "అన్నారేడే అని అడిగేడు భర్త "మా అమ్మ మెత్తికెల్లింది" అనింది భార్య.

మర్నాడు కడుపునొప్పిగావుందని గమళ్ళ పాలెం కల్లుపాకను మాదిపల్చి దావమరిదితో తగూపెట్టుకున్నాడు. లేకపోతే యేంటి! తన అప్పుచేసుకొంటే "యీదీ" కెందుకూ!

మూడోనాడు బాబుగారి "మంచవారోగిలి" ముందు మంచున్నాడు. యెంతైనా, యెత్రవి యాగాణి అన్నాచేతిలో లేందే జరగదాయె! నాలుగు కాయితాలూ లెక్కపెట్టుకున్నాడు. "వచ్చే యేసంకాలం పీటమీదొచ్చిం దాస్తా తీర్చిపొమ్ము"

*

యేటా యింతే జరిగేది. నెమరు వేసుకొంటున్న కొద్దీ ఆరాటం యెక్కువౌతోంది. విజం! భిక్షాలు చెప్పింది అంతా విజం! తన జీవితమెంత పాడయిపోయిందీ!!!

మొగరేస్తే యాగాణి చెయ్యని లాక్కుగాములా, డాకు మూపరెంట్లూ తమ మీదికి వాంతి కాలు మీద లేపారు!! "వాళ్ళు వుద్దేగస్తులైతే వోడిక్కావాలి! గ్యానం మంటోద్దూ!"

మకాం చేరే లోపల యెన్ని రాతులుంటే అన్ని రాళ్ళో మూళ్ళో ముట్టజెప్పాలి! లేకపోతే కాలువ యెత్తరూ? గంగావమ్మ తల్లి గూడా లంచం గావాలీ?

ఇప్పుడుజూడు! నావికా సంఘం పెట్టుకొనేసరికి వీళ్ళ గుణాయింపులెటా కూలిపోయాయో! పొరపాట్న పెనకటి "అంవాట్న" యెవడన్నా పాడినోడు మెడిపితే మొఖం తేలిపోతాడు. భిక్షాలు దెబ్బంటే వాళ్ళకి బాగా తెలుసు! అసలిదంతా యెందుకూ!! పడవ వాళ్ళు నలుగురూ వాత కట్టుమీదుంటే వీళ్ళు దిగొస్తారా, వీళ్ళ తాతలు దిగొస్తారా?

నడిరేత్రి అయింది. సరైన ఆజమాయిషీ లేక పెళ్ళలు పెళ్ళలుగా విరిగిపోతోన్న కాలవ కట్టమీదుగా, ఆ చీకట్లో యేలపాటల సందడిలో చెమటలు గార్చుతూ పడవ లాగుతున్నారు కూలీలు. మధ్యమధ్య "బుక్కు" మని యెగిరిన వాలగ చేపలు పొద్దుపెట్టుప దాక్కుంటున్నాయి. అప్పుడప్పుడూ పీటపాము నోట్లో చిక్కిన కప్ప ఆక్రందన వినపడ్తోంది. మిణుగురుపురుగుల్లాపున్న చుక్కలు చెదురుతూన్న పీళ్ళతోపాటు ముందుకు సాగుతున్నాయి.

సీతయ్య ఆలోచించాడు. యేంచెయ్యాలిప్పుడు? బాబుగోరి దొంగపరుకును చేర వెయ్యాలా, వద్దందాతా? అయితే యీ "బాబుగోరు" యెవరకేం చేసింది? కిందటేడు తన చెల్లెల్ని, రెండేళ్ళ జాతుర్ని యెండగట్టి చంపింది యీనగాదూ? తనపడవ మీదున్నప్పుడు అరేండ్ల పసిగుడ్డవాన్నా వాన్నా అని యెంత ఆక్రోశించిందో! తలచుకొంటాంటే గుండె ముక్కలై పోయింది! పనికందు! ఒక్క ముద్దకోసం....!

కొట్లల్లో బస్తాలుకొద్దీ ధాన్యందాచి ఒక్క గింజన్నా పాపం చూపించ దాపాపాత్ముడు! తనకి పిల్లల్లేరూ! పోనీ అప్పుగా కాకపోతే డబ్బులు యిస్తామన్నారుగా, యివ్వరామూ? ఒక్క గింజ తన యింటాకంటూ రాకుండా మైగా మెడికెత్తి పోలీసోళ్లని తోలుకొస్తాడు తేతిరిస్తాడూ. ఆ యెత్రబుట్టలోన్నైనా గుగ్గూ నిగ్గూ, జిద్దీ గ్యానం వుండొద్దూ "కి" పాలెంలో గింజల్లేక ప్రాణాలు గుటగుట మంటావుంటే యీయనదగ్గిర ధాన్యం అమ్మింతలేదని గమ్మునమెం తింగపు మెంటూ, చూడగా చూడగా కాపులకి గర్భసావాసం మల్లేవుంది!

కామేమో యీయన యినపపాడూ వంటదారా, ధాన్యమూ, కిరసనాయిలూ దాచుకోవెయ్యాలి! యీయనేమో గింజన్నమాట చూపెట్టకండా గింగిలలాడాలి!! అయితేయ్ ఆయిను పెదరాయి పాలెంలో పుల్లాయి అయితే!!

యేంచెయ్యాలి!

భిక్షాలున్నాడు. రాము వ్యాస మహాత్ముల సంతతి వాళ్ళు! రాజ్యాలేలిన పల్లవరాజుల తమ వాళ్ళేనంట! మరి రాములవార్ని దాటించిన గుహుడుగూడా అగ్నికుల క్షత్రియుడేనంట! అయితే, అట్టాంటి వాళ్ళం యిట్లాంటి బాబుగోర్ల మోచేతికింద వీళ్ళ నోటుతెరిదారా! కి ... సిగ్గుచేటు!"

అయితే నమ్మి అప్పగించిన సరుకు వట్టించవచ్చా!! మరి, యీ సరుకు చెల్లితే పిరుదు తన పిల్లని చంపినట్లు యెంత మంది పసిపిల్లల్ని పొట్టపెట్టుకుంటాడో యేమో!!

సీతయ్య ఆలోచనలో పడ్డాడు. అవూరు దగ్గరకొస్తోంది. అక్కడే భిక్షాలుంటాడు. ఆ పడవలోని దొంగసరుకును వాదపట్టాలంటే యిక వదిలిపెట్టక బిగిదా పట్టుకుంటాడు! యేంచెయ్యాలి? అన్నపూర్ణ తల్లిని బంధిఖానాలోవుంచుతూన్న బాబుగోరువేస్తున్న ఎదకల్లా చేయూత యివ్వాలా - లేక యీ దొంగ సరుకును పట్టించి, తన బిడ్డల్ని కడుపుకు గోసుతున్న అన్నపూర్ణాదేవిని విడిపించాలా! సీతయ్య ఆలోచనలోపడ్డాడు. పక్కనే పోతోన్న రాదారిబోటు కూత పెట్టుకొంటూ సాగిపోతోంది!

ప్రజల బ్రతికించరా రైతన్నా

నాజర్

కురిసెరా తొలకరి ఓరన్నా
మెరిసెరా రొంపుట్టు రైతన్నా

కరువుతో దేశమ్మ
సురిగిపో తున్నాది
పరువులో పిర్వాక
పరుగెత్తి వచ్చింది
పంట పైరేయరా - ఓరన్నా
ప్రజల బ్రతికించరా - రైతన్నా

వజ్రాలు పండేటి
వరలక్ష్మి నీగడ్డ
రాజనాల పంట
రాలురా నీ నేల
జీవనదులకు నెలవు - ఓరన్నా
చితికిపో నీకురా - రైతన్నా

నీగాటి బసవన్న
నీతోటి కూలన్న
నీకు తోడుంటారు
మాకు తిం డంటారు
దబ్బాన పడకురా - ఓరన్నా
యిబ్బంది పడతావు - రైతన్నా

పచ్చనోట్లను పేర
విచ్చుకత్తుల బూని
పుచ్చుకొనపించమని
వస్తారు దొంగలు
వుచ్చులో బడకురా - ఓరన్నా
బొచ్చె అందిస్తారు - రైతన్నా

కోటివిద్యలు గూడ
కొంపకే లోకువను
పెద్దలాడిన మాట
పెడచెవిని బెట్టావా?
బంగారు నీతల్లి - ఓరన్నా
బెంగాలుగా మారు - రైతన్నా

బాల బాలికలకు
తెలుగు బిడ్డ!
నార్ల చిరంజీవి

మూడు కోట్లమంది ముద్దుబిడ్డలగన్న
తెలుగుతల్లి నెపుడు తలచుకొమ్ము
కన్నతల్లి మనత కలనైన మఱువకు
కలుగు మేలు నీకు తెలుగుబిడ్డ

దేశమేదన్నచో - తెలుగుదేశ మనుము
జాతి ఏదన్నచో - తెలుగుజాతి యనుము
వంశమేదన్నచో - తెలుగువాడననుము
తెలుగు కీర్తిని చాటుము తెలుగు బిడ్డ.

అలర పలనాటి బాలుడేయన్న యనుము
అమల రుద్రమదేవి నాకప్పయనుము
తిక్కనామాత్యుడే గురుదేవుడనుము
ఇట్టి వీరాంధ్ర జాతిలో బుట్టితనుము

దేశమన్న వేరె దివ్యవస్తువులేదు
దేశమీవె. నీవె దేశమయ్య
మనతబొంది నీవు కాపాడవలెనమ్మ
దేశగౌరవంబు తెలుగుబిడ్డ

రాజనాలు పండు రతనాల సీమలో
జీవనదులుబారి సిరులు గురియ
పాలుబారినట్టి బంగారు మనతల్లి
వెలయుచున్నదోయి తెలుగుబిడ్డ.

భారత సంస్థానాలు బ్రిటిష్‌వా

వాటిద్వారా తమ పెత్తనా

బ్రిటిష్ ప్లానును తోసిపుచ్చమని పై

భారతదేశ దాస్యమును శాశ్వతమొనరించే బ్రిటిష్ రాజ్యాంగ ప్రణాళికను కాంగ్రెసు-లీగు నాయకులు తమ అంగీకారం ప్రకటించారు. ఈప్లానులో సంస్థానాల కొవగబడిన స్థానమును పరిశీలించినయెడల అది ఎంత అభివృద్ధి నిరోధకమో, ఎంత అధ్వాన్నమైనదో బోధపడగలదు.

ప్రజాప్రతినిధులు కారు

అఖిలభారత రాజ్యాంగ నిర్మాణ సభయందు సంస్థానాలకు 93 స్థానములు లొసంగబడినవి. ఈప్రతినిధులు ఏవిధంగా ఎన్నుకొనబడుదురో నిర్ణయింపబడలేదు. సంప్రతింపులద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ముఖ్య సంస్థానాలు ఇదివరకే తమ పాలసీని ప్రకటించినవి. సర్. సి. పి. రామస్వామి అయ్యర్ భాష్యము ననుసరించి, తిరువాన్కూరు సంస్థానాధీశుడు 100 కి 50 మందిని స్వయంగా నియమిస్తాడు. మిగతా 50 మందిని నామమాత్రముగా ఉన్న శాసనసభ నుంచి తన ఇష్టం వచ్చినవారిని నియమిస్తాడు.

అద్యువరకు మార్గమున నడుచునని చెప్పబడు తిరువాన్కూరు సంస్థానమే ఇట్టి విధానమవలంబిచుచున్నప్పుడు, ఇతరసంస్థానాల విషయం చెప్పనవసరమే లేదు. ఈసంస్థాన ప్రతినిధులు ప్రజల ప్రతినిధులెన్నటికి కాజాలరు. వీరు సామ్రాజ్యవాదుల పంచమాంగదళంగా పనిచేస్తారు కాంగ్రెసు లీగులమధ్య జరిగే సంఘర్షణలో సామ్రాజ్యవాదుల పాలసీని బలపరిచెదరు.

సంస్థానాలలో నిరంకుశత్వం

రెండవ విషయం: రాష్ట్రాల గ్రూపులు తమతమ చిత్తురాజ్యాంగ చట్టములను తయారు

ఇట్టి బ్రిటిష్ ప్రణాళికకు సంస్థానాధీశులు స్వాగత మిచ్చుటలో ఆశ్చర్యమేమియులేదు. ఇది వీరికి కలలోకూడా ఊహించనంత స్వాతంత్ర్యం ఇస్తోంది.

నీరు ప్రపంచాన్ని మభ్యపెట్టుటకు మంత్రి వర్గ సలహాలను, సంస్కరణల విషయమై గావించబడిన సూచనలను, పౌరసత్వములను కూడా అంగీకరించారు. కాని, కాశ్మీర్, పటియాలా, మొదలైన సంస్థానాలలో అతి క్రూరమైన నిరంకుశ విధానంక్రింద కృశించి పోవుచున్న ప్రజలు, ఈ నూతన సూచనలు ఏవిధంగా అమలు జరుపబడుచున్నవో కండ్లార చూచుచున్నారు. స్త్రీలను చెరచుట, జైళ్లలో రాజకీయ ఖైదీలను హత్యచేయుట, ప్రజలను తుపాకులతో కాల్చుట—మొదలైన పద్ధతులలో యీనూతనతత్వ సూచనలు అమలు జరుగుచున్నవి. హైదరాబాద్ సంస్థానంలో గత 7 సంవత్సరములనుంచి "సంస్కరణలు" అనేపేరుతో ప్రజలను మభ్య పెట్టుచున్నారు.

సంస్థానాధీశుల కొత్త కోర్కెలు

యదార్థమేమంటే. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ ప్లానుద్వారా సంస్థానాలలో నిరంకుశ విధానాన్ని చిరస్థాయిగా ఉంచదలచుకున్నారు. ఇందుకొరకు "సంప్రతింపుల కమిటీ"యను ఒకఆయుధమును సృష్టించారు దానిద్వారా వారి ప్రాతినిధ్య సమస్యను గురించే కాకుండా, వంశపారంపర్య ముగవారికుండ వలసిన హక్కులు, సంస్థానాల స్వాతంత్ర్యము మొదలగు సమస్యలన్నిటిని గురించి సంప్రతింపులు జరుపురాదు.

ఉద్యమాలు అభివృద్ధిచెంది పరిపక్వదశకు వచ్చుచున్నవి.

ఈ సందర్భములు అయిత్రపదమైనవో, సంస్థానాల నిరంకుశత్వాన్ని అంతమొందించుటయే కాక, సామ్రాజ్యవాదుల ప్లానును గూడ భగ్నంచేయవచ్చు. ఈ విషయం సామ్రాజ్యవాదులు ఎరుగుదురు. కనుకనే, వాటి-రక్తపాతముతో అణచివేయ ప్రయత్నించుచున్నారు. మధ్య భారత సంస్థానాలలో అతి ఘోరమైన [illegible] ఆయలలో నున్నది. హైదరాబాదులో పెద్ద ఎత్తున తేనులు, వారంట్లు నడుచుచున్నవి. కాశ్మీర్‌లో అమానుషమైన సైనిక పరిపాలన తాండవించుచున్నది.

నూతన ఆర్థిక, సైనిక కేంద్రాలు

బ్రిటిష్‌వారు సంస్థానాలను తమ ఆర్థిక, సైనిక కేంద్రాలుగ అభివృద్ధిచేయవలెనను ప్లాను హైదరాబాదులో చురుకుగా సాగుచున్నది. సైనికంగా సికింద్రాబాదుకు ప్రత్యేక ప్రాముఖ్యత గలదు. బ్రిటిష్ విమానశక్తిక్రింద,

[బ్రిటిష్ సామ్రాజ్యవాదులు సంస్థానాలను తమ మిలిటరీకేంద్రంగా ఉంచుకోవడ మేవిధంగా సంస్థానప్రజలకు నష్టదాయకమో కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలోగాలుక్రింద యిచ్చుచున్నాయి. [illegible] దాన్ పెద్దది. అక్కడి ప్రజాఉద్యమాలను జాగీర్దార్లు, జమీందార్లు, వారి తాబేదారులు జరుపుతున్నారో, "ప్రజాశక్తి" పాఠకులు సంస్థానప్రజలకు ఏవిధంగా ఆపద యీ ప్రకటనను చదువవలసివుంది.

లకు వ్యతిరేకముగా మూట్లాడుట సంస్థానాధీశులతో రాజీబేరాలు సాగించుచున్నారు. ఈ విధానం ఒక్క సంస్థాన ప్రజాఉద్యమాలకే గాదు—మన జాతీయోద్యమానికే పెద్ద దెబ్బ.

కాశ్మీర్ ప్రజలు సంస్థాన ప్రజలందరికి మార్గంచూపించారు. ఇకం సంస్థాన ప్రజలు తమ హక్కులకై ఐక్య పోరాటాలలో ఈ మార్గమునే అవలంబించాలి. అధ్వాన్నమైన బ్రిటిషు ప్లానును భగ్నం చేయాలి. నిరంకుశ విధానాన్ని అంతమొందించి, ప్రజాస్వామిక ప్రభుత్వాలను స్థాపించుకోవాలి. బిటిషు సామ్రాజ్యవాదపు పునాదులను పెకలించివేసి. సంస్థానాలలోని ప్రజలు—హిందువులు ముస్లిములు—తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి.

నిరంకుశ పధానాన్ని చిరస్థాయిగా ఉంచదలచారు

చేసిన తర్వాత, కేంద్ర రాజ్యాంగ నిర్మాణ చర్చలయందు మాత్రమే సంస్థానప్రతినిధులు పాల్గొంటారు. సంస్థానాల రాజ్యాంగవిధానమేపద్ధతుల ప్రకారం నిర్మింపబడాలో బ్రిటిష్ ప్రణాళికలో ఎక్కడాలేదు. ఇట్టి పరిస్థితుల్లో రాజ్యాంగ నిర్మాణ అంతిమ దశయందు మాత్రమే సంస్థాన ప్రతినిధులను పిలుచుటంటే అర్థం, సంస్థానాలలో ఇప్పుడున్న పరిస్థితులను ఉన్నవి ఉన్నట్లే ఉంచదలచారన్నమాట. ఈ ప్లానువల్ల సంస్థానాలలో ఉన్న నిరంకుశ విధానం ఏవిధంగాను మార్పుచెందదు.

అన్ని సంస్థానాలలోను పొలిటికల్ డిపార్టుమెంటు ఒక బలమైన పికిలిటి పట్టు. ఇది మధ్యకాలములో (నూతన రాజ్యాంగచట్టం తయారయేలోగా) పనిచేసి యుండును. తాత్కాలిక ప్రభుత్వం స్థాపింపబడినప్పటికి. అది సంస్థానాల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోడానికి అధికారం ఉండదు. రాజ్యాంగ నిర్మాణ కార్యకలాపాలు ముగిసిన తదుపరి సంస్థానాధిపతులందరికి, తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనుటకు స్వాతంత్ర్యం ఇవ్వబడినది. వారు యూనియన్ కేంద్రములో చేరదలచిన యెడల, ఎట్టి షరతులకు లోబడి చేరవలెనో సంప్రతింపులద్వారా నిర్ణయించుకోవలసి యుండును లేదా, యూనియన్ కేంద్రములో చేరక, వేరుగా ఉండే అధికారం కూడా ఉన్నది.

బ్రిటిష్ మంత్రులు ఒకవైపున, పాకిస్తాన్ ఇచ్చినచో భారతదేశము చీలిపోయి బలహీనపడునని వాదించును. మరొక వైపున సమిష్టి జాతీయ జీవితము ముక్కలు ముక్కలుగా చీల్చుచున్నారు. సంస్థానాలు పునాదులుగా గల అసంఖ్యాకమైన భాగములను భారతదేశమునుంచి విరిచివేయ జూచుచున్నారు.

ఇట్టి అధికారములతో తృప్తిచెందుటలేదు. సంస్థానాలకు సంబంధించిన ముఖ్యసమస్యలన్ని, సంస్థాన ప్రతినిధులలో అధిసంఖ్యాకుల ఆమోదం లేనిదే రాజ్యాంగ నిర్మాణసభ నిర్ణయింప బడరాదని కొత్త కోర్కెలు కోరుచున్నారు. అంతేకాదు. అట్టి నిర్ణయాలు ఆయాసంస్థానాల అంగీకారమును బొందవలెననుచున్నారు. ఇట్టికోర్కెలు కోరుటలో బ్రిటిష్ ప్లానే సంస్థానాధీశులకు ప్రోత్సాహం కలుగజేసినది. ఒకవైపున, బ్రిటిష్ భారతదేశమునందలి అభ్యుదయకర శక్తులకు వ్యతిరేకంగా తమకీయబడిన అవకాశములను వినియోగించుకొందురు. రెండవవైపున, సంస్థానాలలో నిరంకుశ విధానాన్ని నిర్విఘ్నముగా కొనసాగింతురు.

సామ్రాజ్యవాదుల వ్యూహం

ఈనాడు సామ్రాజ్యవాదుల వ్యూహం రెండువిధములుగా ఉన్నది.

(1) కాంగ్రెసు-లీగు, హిందూ-ముస్లిం భేదాలను సాధ్యమైనంత ఎక్కువగా ఉపయోగించుకొని వాటిని తీవ్రపరచడం, తమకు వ్యతిరేకంగా భారతీయుల్లో ఐక్యసంఘటన ఏర్పడకుండా చూడ్డం.

(2) సంస్థానాలలో నిరంకుశ విధానాన్ని ఇప్పటిలాగేఉంచి. వాటిని తమ ఆర్థిక, సైనిక కేంద్రాలుగా ఉపయోగించుకొంటూ, భారతదేశమంతటా తమ ఆధిపత్యమును నిలపుకొనుట.

ప్రజాఉద్యమాలపైదాడి

గత దశాబ్దమునందు సంస్థాన ప్రజల

బ్రిటిష్ పెంబడితోను, బ్రిటిష్ సామగ్రితోను, గోదావరి పీటిని ప్రాజెక్టుల ద్వారా అనేక సంపదను అభివృద్ధిపరచి-అట్రాక్ష్యం ఉపైన పరిశ్రమ ప్రారంభింపబడుచున్నది హైదరాబాదు, మరియు ఇతర సంస్థానాలపై బ్రిటిష్‌వారి పెడికిలిపట్టు బిగించబడుచున్నది. ఇతరప్రాంతముల స్వాతంత్ర్యోద్యమాలపై దాడి వల్పి వాటిని రక్తపాతములో ముంచుటకు సంస్థానాలు సామ్రాజ్యవాదుల కోటలుగా ఉపయోగపడుచున్నవి.

కాంగ్రెసు నాయకుల రాజీ పంథా

భారత రాజకీయ పార్టీలు ఐక్యతతో బ్రిటిష్ వ్యతిరేకసంఘటనను నిర్మించియుండినచో, బ్రిటిష్‌వారు ఈ దుర్మార్గపుప్లానును అమలుజరుపగలిగి యుండేవారు కారు. కాంగ్రెసు, లీగుల మధ్య గల వివాదాస్పదమైన విషయాలను ప్రజల అంతిమ నిర్ణయానికి విడిచిపెట్టి న్యాయమైన ప్రజాస్వామ్య పరిష్కారానికి అంగీకరించి యుండవలసింది ఈ మార్గమున కంగీకరించక, బ్రిటిష్ ప్రభుత్వముతోను సంస్థానాధిపతులతోను రాజీబేరములాడుచున్నారు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా లీగు, లీగుకు వ్యతిరేకంగా కాంగ్రెసు. ఒకరి [illegible] సాధించుకొనుటకు ఇటు బ్రిటిష్‌వారితోను, అటు సంస్థానాధిపతులతోను మంతనాలాడుచున్నారు. ఈ విధానమువల్లనే, బ్రిటిష్‌వారు తమ ప్లానును నిర్విఘ్నముగ అమలు జరుపగల్గుదుమనే ధైర్యం కలిగినది. లీగ్ నాయకత్వం సంస్థానప్రజల ముఖ్య సమస్యలపై మూకీభావం వహించుచున్నది. కాంగ్రెసు నాయకులు వర్ధారవటేల్ నాయకత్వమున సంస్థాన ప్రజల పోరాట

హైద్రాబాదు ప్రజల కర్తవ్యం

హైద్రాబాదు సంస్థాన ప్రజలకు పెద్ద బాధ్యత ఉన్నది. హైద్రాబాదు రాజకీయంగా ఎక్కువ ప్రాముఖ్యత గలిగియున్నది. మొదటినుంచి సామ్రాజ్యవాదులు దీనికి ప్రత్యేక ప్రాధాన్యత యిచ్చుచున్నారు. 1946 లో తెలంగాణలో జరిగిన పోరాటం తిరుగుబాటును అణచుటకు [illegible] సేనలు ఉపయోగింపబడినవి. [illegible] సామ్రాజ్యవాదానికి భారీను ఆయుధంగా మనం ఉపయోగించబడుచున్నాం. దీనిని మనమిక సహించరాదు ఇక్కడి వ్యాపించుచున్న ప్రజాఉద్యమమును చూచి, జమీందార్-జాగీర్దారీవర్గాలు భయపడుచున్నవి. వీరు సామ్రాజ్యవాదులతోకలిసి నవాబ్ సర్కారు

కాశ్మీర్ అభివందన

ఊరేగింపులు, బహి

— కాశ్మీర్ ప్రజల వీరోచిత

— కాశ్మీర్ మృతవీరులకు జో

— కాశ్మీర్ పోరాటానికి ధన

ారి ఆర్థిక, సైనిక కేంద్రాలు!

ప్లు కొనసాగించ దలచారు

ద్రాబాదు కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

స్థానాధీశులసహాయంతో ఇండియాను [illegible] ప్రకటించిన నూతన ప్రణాళిక [illegible] కమో రుజువుచేస్తు హైదరాబాదు [illegible] కీర్ఘ ప్రకటన చేసింది. అందులోని [illegible] రాంతసంస్థానాలన్నిటిలోను హైదరా[illegible] ప్ప అణచుటకు ప్రభుత్వగులామ్ము [illegible] ఎట్టి అమానుషమైన హింసాకాండ [illegible] కులకు విదితమే. బ్రిటిష్ ప్రణాళిక [illegible] చేస్తుందో తెలుసుకొనగోరువారు

—సంపాదకుడు]

దాదుస స్థాపింపజూస్తున్నారు. ఇది మనకష్ట పరంపరలను మూడు రెట్లు అధికముచేయును.

ఇట్టి పరిస్థితులలో మనం చూచుచు కూర్చొలేము. ఎన్ని సంవత్సరములనుండి మనం దీనిని వాంఛించుచున్నామో, దానిని సాధించుటకు మనం పోరాడాలె. అందరము కలిసి బ్రిటిషు ప్లానును ఎదిరించుటకు, యీ క్రింది ప్రధానమాత్రిములుగల కార్యక్రమమును కమ్యూనిస్టుపార్టీ సూచించుచున్నది.

1. సంపూర్ణ బాధ్యతాయుత పరిపాలన పద్ధతిమే నెలకొల్పబడాలె.

2. రాజ్యాంగ నిర్మాణసభకు ఎన్నుకొంబడే ప్రతినిధులే పోవాలె.

3. వయోజనవోటింగు పద్ధతి ద్వారా ఏర్పడే ప్రజాపరిషత్తు నిర్మింప బడాలె. ఇది రాష్ట్రిముయొక్క రాజ్యాంగమును తయారు చేయాలె. మరియు, అఖిలభారత ప్రజాపరిషత్తుకు ప్రతినిధులనుపంపాలె.

4. సంపూర్ణపౌరసత్వ హక్కులు నెంకొల్పబడాలె.

5. జాగీర్లను నిర్మూలించాలె. [illegible] పడవా భూములను బీదరైతులకు, వ్యవసాయ కూలీలకు పంచియివ్వాలె. భూమి శిస్తును, కౌళ్ళుతగ్గించి, గ్రామీణ ఆర్థికవిధానమును పునర్నిర్మించాలె.

6 భారీపరిశ్రమలను స్థాపించి, వాటిని జాతిపరంచేయాలె. రాష్ట్రిఉత్పత్తి సంపదను పూర్తిగా అభివృద్ధిపరచి, నిరుద్యోగముచకు గురియగుచున్నవారికి ఉద్యోగములు లభింపచేయాలె.

7. ప్రతి శ్రామికునికి సక్రమమైన పని సౌకర్యము జీవనభృతి కలుగజేసి, తద్వారా అతడు అభివృద్ధి చెందుటకు తీరికను కల్పిం

దాలె. సంతోషముతో విజ్ఞాన వికాసముతో జీవితము గడుపుటకు అవకాశము ఇవ్వాలె.

ఇప్పుడు మనం అనుభవించుచున్న అమానుష దోపిడి విధానమును, నిరంకుశ పరిపాలనా పద్ధతిని ఇకముందుకూడా కొనసాగనిచ్చుటా—లేక అందరికి సరిపోవు తిండి, తలదాచుకొనుటకు యిల్లు, కట్టబట్ట, విద్య వీటిని ప్రజలు కంటించుటా - అను సమస్య మనల నందరిని ఎదుర్కొనుచున్నది. సామ్రాజ్యవాదుల ప్లానును ఎదిరించుటకు భారత స్వాతంత్ర్య సమరములో సంస్థాన ప్రజలు - హిందువులు, ముస్లిములు, కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రజలు - ఏమి చేయుచున్నారు, అనే విషయముపై ఇది ఆధారపడి యున్నది.

ముస్లిం ప్రజలకు విజ్ఞప్తి

కొందరు ముస్లింనాయకులు, ఈ కోర్కెలన్నియు ముస్లిం ప్రజలపై హిందువులు తమ అధికారమును నిల్పకొనుటకు ఉపయోగ పడునని, ముస్లిం సంస్థానపు ఉనికికి అపాయము గల్గునని, ప్రచారము చేయుదురని మే మెరుగుదుము. అట్టి ముస్లిం నాయకులు తమ ప్రజలపైపు ఒక [illegible] చూడుమని మేము హెచ్చరించుచున్నాము. 22 లక్షల ముస్లిం జన

సంఖ్యలో అత్యధిక సంఖ్యాకులు గ్రామాలలో రైతులుగాను, పట్టణాలలో కార్మికులుగాను ఉన్నారు వీరు గర్వ దరిద్రులు. పెద్ద పెద్ద జమీందార్ల, జాగీర్‌దార్ల పెట్టుబడిదార్ల దోపిడీ విధానానికి గురియగుచున్నారు. అంచగొండి అధికారుల నిర్బంధ చర్యలు వీరి కష్టములను అధికం చేయుచున్నవి.

బాధ్యతాయుత ప్రభుత్వమంటే, జాగీర్దారీ విధానాన్ని నిర్మూలించుటకు, వీరలను షాహూకార్ల పిడికిలినుంచి విముక్తి చేయుటకు, హిందూ - ముస్లిం ప్రజాసామాన్యానికి అధికారమీయడ మన్నమాట అందరికి ఉద్యోగములు కల్పించి, నిరుద్యోగ రాక్షసిని పారద్రోలి, శ్రామికులకు సామాన్య ప్రజలకు నిజమైన సౌఖ్యప్రదమైన జీవితాన్ని కల్పించుటకు మన ఆర్థికవిధానాన్ని పునర్నిర్మించుట అన్నమాట

మన కాశ్మీర్ సోదరులు నిరంకుశత్వాన్ని నిర్మూలించి బాధ్యతాయుత పరిపాలనను నెంకొల్పుటకు చేయుచున్న వీరోచిత పోరాటాన్ని గమనించండి అక్కడ కూడ కొందరు అభివృద్ధి నిరోధకులు, హిందూ రాజ్యమునకు అపాయం కలుగుచున్నదనే వివాదమును లేవదీసినారు. హిందూ ప్రజాసామాన్యమును యీ స్వాతంత్ర్య పోరాటంనుంచి దూరం చేయుటకు ప్రయత్నించారు. కాని వారికి అపజయం కలిగినది.

ఇచ్చట కూడ, "ముస్లిం రాజ్యమునకు అపాయం" అనే వివాదమును జాగీర్దారులు, ఇతర స్వప్రయోజనపరులు లేవదీసినారు. సామాన్య ప్రజలలో విభేదాలుకల్పించి, తమ నిరంకుశ పరిపాలనను, అమానుష దోపిడీ విధానాన్ని నిల్పుకొన జూస్తున్నారు.

బ్రిటిషువారు రుద్దుచున్న బానిస ప్రణాళికనుభగ్నంచేయుటకు, ప్రజారాజ్యాన్ని స్థాపిం

చుటకు జరుగుచున్న పోరాటంలో పాల్గొనుటకు మీరు ముందంజ వేయండి. మన అందరి ఐక్యత ద్వారా అందరికి తిండి, స్వాతంత్ర్యము లభిస్తాయి.

జాతీయవాదులకు విజ్ఞప్తి

జాతీయవాదులకు, స్వాతంత్ర్యప్రియులైన ప్రజలందరికి మేము చేయు విజ్ఞప్తి ఏమంటే:

బ్రిటిష్ ప్లానుమగూర్చి మీకు ఎట్టి భ్రమలు పెట్టుకోవద్దు. ఈ ప్లానుయొక్క ఉద్దేశం:

— హైద్రాబాదులో నిరంకుశత్వం చిరస్థాయిగా నిలిచియుండుట.

— భారతదేశముపై తమ అధికారమును నిలుపుకొనుటకు హైద్రాబాదును బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఆర్థిక, సైనిక కేంద్రంగా చేసుకొనుట.

— ప్రజల కష్టాలు, పరస్పర అనుమానాలు ఇప్పటిమాదిరిగానే నిలిచియుండుట.

సామ్రాజ్యవాదులు ఈ నూతన రూపంలో "విభజించి పరిపాలించే" కుటిలనీతిని మనం తెలుసుకోవాలె. బూటకపు సంస్కరణలతో మనం పోవరాదు:

● కాబట్టి ఈ నూతన బానిసపు ప్లానుకు వ్యతిరేకంగా

● బ్రిటిషు సామ్రాజ్యవాదానికి - జమీందారీ నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా,

● తక్షణమే బాధ్యతాయుత పరిపాలనను సాధించుటకు,

● అఖిలభారత ప్రజా పరిషత్తుకు ప్రజా ప్రతినిధులనే పంపుటకు,

● మన రాజ్యాంగమును మనం నిర్మించుకొనుటకై నిజమైన ప్రజాపరిషత్తును ఎన్నుకొనుటకు,

● సంపూర్ణ పౌరసత్వ హక్కులకొరకు,

● తిండి, గుడ్డ, వసతి విద్య మరియు సౌఖ్య ప్రదమైన జీవితముకొరకు

హిందువులు - ముసల్మానులు, జాతీయవాదులు - కమ్యూనిస్టులు స్వాతంత్ర్యప్రియులందరు తక్షణమే ఐక్యత సాధించుట తమ కర్తవ్యంగా భావించాలి. ఈ కర్తవ్య నిర్వహణకు ముందంజ వేయాలి.

కాశ్మీర్ ప్రజలు పోరాడుతూన్నది న్యాయం కోసం!

రైతులూ, కార్మికులూ స్వాతంత్ర్య సైన్యంలో చేరుతున్నారు

(మా విలేఖరి)

శ్రీనగర్, జూలై 6

"కాశ్మీర్ ప్రధాని బొంబాయి వెళ్ళాడు. కాంగ్రెసు నాయకుల ఆయన్ని పిలిపించారు. ఇక మీ ఉద్యమం పని రాజీకి సంప్రతింపులు జరుగుతున్నాయి"

— అని కాశ్మీర్ అధికారులు కుటుకుతున్నారు.

రాజీకి సంప్రతింపులా? బొంబాయిలోనా? నోరు ముయ్యండి. పశువుల్లారా! ఎన్నటికి అది సాధ్యపడదు. మా ఉద్యమాన్ని మేం కొనసాగిస్తాం.

కాశ్మీర ప్రధాని బొంబాయి ఎందుకు వెళ్ళాడో, మాకు తెలుసు. జవహర్‌లాల్ అరెస్టు అయిన తర్వాత, కాశ్మీరు సంస్థాన మంతటా జరిగిన ఘటనలు అతన్ని కంపింపచేశాయి.

క్రిందటివారం మీర్‌పూర్ జిల్లాలో పెద్ద ఊరేగింపులు జరిగాయి. ఒక్కొక్కటీ మీర్‌పూర్ పట్టణం చేరుకున్నాయి. అంతా రైతులు ఎర్రజెండామీద నాగలి చిహ్నం హింసన పతాకాలు పుచ్చుకొని బయల్దేరారు. కాశ్మీర జాతీయ మహాసభ పతాకం అది. స్వాతంత్ర్య గేయాలు పాడుకుంటూవచ్చారు. ఓ కాశ్మీర ప్రధానీ, ఏమాటైనా కావలసివస్తే దగ్గరగా గొంతెత్తి ప్రతిధ్వనింపజేశారు.

'కాశ్మీర్ విడిచి వెళ్ళు!'

'కాశ్మీర్ విడిచి వెళ్ళు!'

అవును. అందుకే నువ్వు బొంబాయి పరుగెత్తావు. కాశ్మీరు సంస్థానంలో ఉండటం నీకు శక్యంకావడంలేదు! దయ దలచమని ప్రాధేయపడ్డంకోసం నువ్వు కాంగ్రెసు నాయకులవద్దకు వెళ్ళావు. కాని, కాశ్మీర ప్రధానీ! దయ అనేది న్యాయంయొక్క స్థానమాక్రమించలేదు. న్యాయంఇవ్వగలవారం మేము.

బడ్‌గాం జిల్లాలో ప్రతి గ్రామములోనూ మా జాతీయ పతాకం యెగురుతోంది. బ్రహ్మాండమైన ఒక స్వాతంత్ర్య సైన్యం ఉద్భవించింది. వేలాది రైతులు అందులో చేరారు. అసంఖ్యాకమైన స్త్రీలు అందులో పాల్గొంటున్నారు. నిరంకుశోద్యోగుల్ని చూస్తే వారికిక భయంలేదు. ధైర్యంతో తలఎత్తుకుని తిరుగుతున్నారు.

ఔను, ఇందుకే నువ్వు బొంబాయి పరుగెత్తావు. జాతీయ నాయకులు నిన్ను దయదలుస్తారని నువ్వు ఆశిస్తున్నావు. అది ఎన్నటికీ జరగదు. ఎందువల్లనంటే, దయదలచడానికి వారికి ఎట్టి హక్కులేదు. కొడుకుల్ని గోల్పోయిన తల్లులు, తలిదండ్రుల్ని గోల్పోయిన పసిపాపలు—వారే మీ పట్ల ఎట్టి నిర్ణయమైనా చేయగలవారు.

షేక్ అబ్దుల్లా అరెస్టునాటినుండి సిల్కు ఫ్యాక్టరీ కార్మికులు సమ్మె చేస్తున్నారు. మీ లాఠీలు, మీ వాగ్దానాలు, మీ లంచాలు-యేవీ ఆ కార్మికుల్ని లొంగదియ్యలేకపోయాయి.

అందుకే నువ్వు బొంబాయి పరుగెత్తావు!

నే నిది రాస్తూవుండగా, జమ్మూ జైల్లోని దుర్భర పరిస్థితులకు యిద్దరు స్వాతంత్ర్య వీరులు బలైపోయారు.

ఇంకో యిద్దరు మరణశయ్య మీద వున్నారు—హాజామీర్, ప్లీడరు మొహియుద్దీన్ కారా ముజఫరాబాద్‌లోని ఒక మురికి కూపంలో. అఖిలభారత సంస్థాన ప్రజామహాసభ కార్యదర్శి ద్వారకనాథ కచ్రూ బంధింపబడివున్నారు. రాత్రింబవళ్ళు ఆయన యీ మురికి కూపంలోనే పడివుంటారు.

కాక్‌తో సంప్రతింపులు జరుపుతారా! ఆ హంతకుణ్ణి క్షమిస్తారా! వానితో సంధి చేసుకుంటారా?

వందలకొద్దీ కాశ్మీరంలోనికి రండి. మీరు ప్రవేశించలేకుంటే, కాక్ బందిఖానాల కోహాలా దగ్గరా, దామెల్ దగ్గరా పెద్ద పెద్ద జనసమూహాలద్వారబందాలు నిర్మిస్తున్నారు. కాని మిమ్మల్ని ఏదీ ఆపలేదు!— మీ వెనుక భారత ప్రజాశక్తి వుంది.

[illegible]త్సవం: జులై 21

[illegible]ంగసభలు జరపండి

[illegible]టానికి అభివందనలు తెల్పండి!

[illegible]లీయండి!!

[illegible]ం చేయండి!!!

ఐక్యతవలన స్వాతంత్ర్యం వస్తుంది

మతకలహాలు కాంగ్రెస్ లీగులకు కళంకం

అలహాబాదు కొట్లాటల ఆంతర్యం

జూలై 1వ అహమ్మదాబాదులో రథోత్సవం సందర్భంలో తీవ్రమైన మతకలహాలు జరిగాయి. ఎంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం కలిగింది. దానికి పర్యవసానంగా అధికారులు ప్రవేశపెట్టిన కర్ఫ్యూవలన ప్రజాసామాన్యం తీవ్రావస్థలకు ఎంతో ఇబ్బంది పడింది.

కలహాలకి ఎంతో తయారీ జరిగింది

పైకి చూడడానికి ఈ కలహాలు తలవని తలంపుగా తటస్థపడ్డట్లు కనిపిస్తాయి. ఏనాడో వ్యక్తియలు వాటిమంచి తీవ్రమైన మతకలహాలు జరుగుతాయని, ఉభయులూ వాటికి ఏర్పాట్లు చేసుకుంటూన్నారని పట్టణంలో అనేకమైన వదంతులు ఉన్నాయి. అటు వంటిస్థితిలో లాఠీలుగాని, మరి ఏ ఆయుధాలు గాని ధరించి వీధులలోకి రాకూడదని ఎన్నో నెలలనుంచి అమలులోవున్న నిషేధాజ్ఞని సరిగ్గా జూన్ 30న రద్దు చేసేశారు అధికారులు.

అంతేకాదు, రథోత్సవంనాడు తగినంత పోలీసు సిబ్బంది అక్కడ లేదు. ...

పైగా చూరీల్ని పోలీసులు అరెస్టు చేశారు. దౌర్జన్యాలకి కారణం అయిన గూండాలూ, తుంటరులూ యథేచ్ఛగా వీధుల్లోనే తిరుగుతున్నారు.

అల్లర్లు జరిగిన మరునాడు పోలీసు శాఖ మంత్రి మొరార్జీ దేశాయి గాంధీజీ ఆశీర్వాదబలంతో అహమ్మదాబాదు వచ్చి, బందోబస్తుతో కారులో వీధులు నాలుగూ తిరిగి నామమాత్రంగా శాంతి స్థాపక కమిటీని నియమించి వెళ్ళిపోయారు. ఆ కమిటీకి ఖురేషి అనే జాతీయ ముస్లిం చేర్మన్లుగా ఉన్నారు. ఇంత దానిలో లీగ్ - కాంగ్రెసువాదులు కలిసి పని చెయ్యడం అసాధ్యంగా తయారయింది.

శాంతికై కమ్యూనిస్టుల కృషి

ఎర్రజెండా పతాకం క్రింద ఉన్న కార్మిక కేంద్రాలలో సారంగపూర్, రఖియాల్, వరోదా, ప్రీతంపూర్ మొదలయిన చోట్ల ...

దినకర్ మెహతా

నాయకుల వ్రాతలెవ్వరూ నమ్మడంలేదు

అయితే కాంగ్రెసు - లీగు నాయకత్వం ఏంచేస్తూంది?

అధికారులు కదలలేదు

గూండాల్ని వదిలి ప్రజల్ని జైళ్ళలో పెట్టారు

నాయకుల మాటలే అనుచరుల చేతలు

విద్యాజాతి ఫెడరేషన్ వెనక బడలేదు

ప్రజలు కదలాలి

కాంగ్రెసు - లీగు నాయకుల కళ్ళు తెరవాలి

లూయీ ఫిషర్

స్వాతంత్ర్య ప్రియుడా? సామ్రాజ్యవాదుల ప్రచారకుడా?

అమెరికాలో ఒకరకపు ఏవారణ సంఘప్రతినిధి వర్గంతో కలసి లూయీ ఫిషర్ మనదేశంలో అడుగుపెట్టాడో లేదో ఆంధ్రపత్రిక గొప్పగా ప్రకటించింది. ఇకముందు లూయీఫిషర్ వ్యాసాలు వరుసగా ప్రకటిస్తామని ఒక్క ఆంధ్రపత్రికేకాదు ఆంధ్రప్రభ బొంబాయి క్రానికల్‌లాంటి అనేక జాతీయ పత్రికలు లూయీ ఫిషర్ సరస్వతీ స్వరూపుడు. ఆయన చెప్పింది వారికి వేదవాక్కు.

కాని లూయీఫిషర్ అసలుగుట్టు ఏమిటి?

లూయీఫిషర్

లూయీఫిషర్ నేర్పుగల రాతగాడు. ...

జర్మన్ ప్రజల ఆకాంక్ష

విజపరిస్థితులు

సోవియటు ప్రాంతంలో సర్వతోముఖాభివృద్ధి

సోవియటు నిర్బంధ విధానమట

అమెరికా ప్రాంతంలో పది లక్షల నాజీలు

ప్రజావళుల సమ్మేళన

... సామ్రాజ్యవాదుల ప్రచారకుడు లూయీ ఫిషర్. అతని రాతలనా గౌరవించి, గొప్పగా ప్రచురించడం! ఇదేనా జాతీయత!!

మంచి అవకాశం

(ప్రజాసామాన్యానికి అందుబాటులో ఉండటానికై కొన్ని ముఖ్యమైన ప్రచురణలను సెట్లుగా మా బుక్‌డిపో, ఇతర ఏజంట్ల ద్వారాను తగ్గింపు ధరలకు అమ్ముతున్నాం.

1 వ సెట్టు

1.	అంతిమ పోరాటానికి ఐక్యమవుదాం	0-1-0
2.	కాంగ్రెసు కార్యవర్గానికి కమ్యూనిస్టుల జవాబు 1 భా॥	0-8-0
3.	.. 2 భా॥	0-12-0
4.	.. 3 భా॥	0-12-0
5.	అందరికీ తిండి	0-4-0
6.	అందరికీ ఉద్యోగాలు	0-4-0
7.	కాంగ్రెసులో ఎందుకు చేరలేదు	0-4-0
8.	అంతిమ పోరాటానికి కదలిరండు	0-10-0
9.	సిక్కు మాతృభూమి	0-4-0
	అసలు ధర మొత్తం	3-11-0
	సెట్టు అంతా ఒకేసారి కొనేవారికి తగ్గింపు ధర	2-0-0

2 వ సెట్టు

1.	వృథ్వీసింగు	0-12-0
2	చిట్టగాంగు విప్లవవీరులు	1-0-0
3	భగత్‌సింగు	0-6-0
4	గదర్ వీరులు	0-10-0
5.	నేనెలా కమ్యూనిస్టునైనాను	0-6-0
	మొత్తం ధర	3-2-0
	సెట్టు అంతా ఒకేసారి కొనేవారికి తగ్గింపు ధర	2-0-0

తాలూకా కమిటీలకు హెచ్చరిక

డబ్బుముందే ఇచ్చి ఈ సెట్లు తెప్పించుకో లేనివారికి మాత్రమే అరువుకు ఇస్తాం.

ఈ కమిటీలు పార్టీ అభిమానుల వద్ద రాలకు అవసరమైతే ఈ సెట్లు అరువుకు అమ్మకానికి ఇవ్వాలి. 25% కమీషన్ కూడా ఇవ్వాలి.

వచ్చిన డబ్బును కమీషను మినహా వెంటనే మాకు పంపాలి.

ప్రతిపార్టీసభ్యుడూ, కమిటీ, బుక్‌స్టాలు ఈ సెట్లను విరివిగా అమ్మడానికి శ్రద్ధవహించాలి.

చీకటినుండి వెలుతురులోనికి

సోవియట్ ఆసియాలో అపారమైన పురోభివృద్ధి

సోవియెట్ ఆసియాలోని తజిక్, ఉజ్బెక్ వగైరా ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మన ఇరాన్, వెలాటి ప్రాంతీయులకు సమానమైన పోలికలు చాలావున్నాయి. కాశ్మీరుసరిహద్దుకి తజిక్ ఉజ్బెక్ ప్రాంతాల సరిహద్దుకి కొన్ని మైళ్ళ దూరం మాత్రమే.

ప్రపంచమంతా ధనికులు పేదలు, తూర్పుదేశాలు పడమటిదేశాలు, పాలకులు పాలితులుగా విభజింపబడింది—అని అనేకులు అంటున్నారు.

కాని ఈ భేదానికి అతీతంగా ఉన్నది ఒక్క సోవియట్ యూనియనే. సోవియట్ రష్యాలో ధనికులు పేదలు అనిగానీ, పాలకులు పాలితులు అనిగానీ, ఏలాటి భేదంలేదు. ఒక్క సోవియటులోనే యూరోపు ప్రజలు, ఆసియా ప్రజలు అన్ని విధాల సమానంగా అభివృద్ధి చెందుతున్నారు.

★

వ్యావసాయిక యుగంనుండి పారిశ్రామిక యుగంలోనికి

సోషలిస్టు విప్లవానికి పూర్వం సోవియటు ప్రజలు ఎంతో వెనుకబడి ఉన్నారు. ఒకచోట స్థిరనివాసంలేని ఆటవిక జాతులుగా పరిగణింపబడేవాళ్ళు. విద్యాగంధంలేని అనాగరికులు అయిన ఆ ప్రజలే పంచవర్ష ప్రణాళికలద్వారా టర్కీ, ఇరాన్, ఆఫ్గనిస్తాను వగైరా పరిసర దేశాల్లో ఉన్న ప్రజలకంటె వేరు అనేక రెట్లు అభివృద్ధి చెందారు. వ్యావసాయిక యుగంలో నుంచి పారిశ్రామిక యుగంలో ప్రవేశించారు. అధునిక యంత్రాల సహాయంతో నూతన వైజ్ఞానిక పద్ధతులననుసరించి వ్యవసాయం చేస్తూఉన్నారు. కాలేజీల్లో చదివి విద్యావంతులవుతున్నారు.

టర్కీ, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ ఈ మూడు దేశాల మొత్తం పారిశ్రామిక ఉత్పత్తికంటె 1938 లో ఒక్క ఉజ్బెకిస్తానే ఎన్నోరెట్లు అధికంగా ఉత్పత్తి చేయగలిగింది. పై మూడు దేశాల జనాభాలో ఉజ్బెకిస్తాన్ జనాభా ఏదోవంతు కూడాలేదు. ఉజ్బెకిస్తాన్ మిగతా రష్యాలాగే నేడొక గొప్ప పారిశ్రామికదేశం.

1914—15 సంవత్సరంలో ఉజ్బెకిస్తాన్‌లో చదువుతున్న విద్యార్థులు 17 వేలు కంటె ఎక్కువలేరు. 1942 లో ఉజ్బెకిస్తాన్ విద్యార్థులసంఖ్య 13 లక్షలకి పెరిగింది.

సోషలిస్టు విప్లవానికి పూర్వం ఉజ్బెకిస్తాన్‌లోని రైతుకూలీలకి చదువు అంటే ఒక అందని పండులాగే ఉండేది. ఇప్పుడు నిరక్షరాస్యత అనేది ఒక స్వప్న కథ అయిపోయినది. నూటికి నూరుమంది చదువుకుంటూ ఉన్నారు.

ఇదే విధంగా మధ్య ఆసియాలో ఉన్న టర్కుమన్, కిర్ఘిజ్, కజాక్ ప్రాంతాలు కాకేసస్‌లో ఉన్న జార్జియన్, ఆర్మీనియన్, అజర్‌బైజాన్‌ప్రాంతాలు ఎంతో అభివృద్ధిచెందాయి.

అపారమైన అభివృద్ధి

రెండో ప్రపంచయుద్ధానికి పూర్వం టర్కుమెనిస్తాన్‌లో 4 వేల ట్రాక్టర్లు, కిర్ఘిజియాలో 3,984 ట్రాక్టర్లు, అజర్‌బైజాన్‌లో 5,662 ట్రాక్టర్లు పనిచేస్తూ ఉండేవి. అంటే రష్యారిపబ్లిక్‌లో కన్న జనాభానుబట్టిచూస్తే పై ప్రాంతాల్లోనే ఎక్కువట్రాక్టర్లున్నాయన్నమాట.

సోషలిస్టువిప్లవానికి పూర్వం 40 దాకాను అక్షరాలే ఉండేవికావు (ఇప్పటి మన ఎరుకలవాళ్ళలాగ) ఇప్పుడు ఆభాషల్లోనే పెద్ద పెద్ద గ్రంథాల సాహిత్యం కూడా తయారవుతుంది.

స్త్రీ సమానత్వం

రష్యాలోని కొన్ని ప్రాంతాల్లో స్త్రీలు మన భారతీయ స్త్రీలకంటెకూడా పూర్వం చాలా వెనకబడి ఉండేవాళ్ళు. "కోడి ఒక్కపక్షికాదు, స్త్రీ ఒక మనిషికాదు" అనే సామెతకూడా పుట్టింది. ఉజ్బెక్ వగైరా ప్రాంతాల్లో ఘోషా పద్ధతి చాలా ఎక్కువగా ఉండేది.

అలాటి ఉజ్బెక్‌లో 1938కి 40వేలమంది స్త్రీలు సమిష్టి వ్యవసాయ క్షేత్రాల్లోను పరిశ్రమల్లోను పనిచేస్తూ వుండేవాళ్ళు.

శాసనసభలలో నేడు అనేకమంది స్త్రీలు సభ్యులుగా ఉన్నారు. వేలకొలది స్త్రీలు ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. విమానాల్ని నడుపుతున్నారు. గనులలో కూలీలుగా పనిచేస్తున్నారు. డాక్టర్లుగా టీచర్లుగా ఉండి పురుషులతోపాటు సరిసమానంగా దేశసౌభాగ్యానికి పాటుపడుతున్నారు.

ఈ నూతన వికాసాన్ని చూచి ఉప్పొంగిపోతూ దాఘేస్తాన్ (కాస్పియన్ సముద్ర తీరాన ఉన్న ఒక చిన్న రిపబ్లిక్) ప్రజాకవి సులేమాన్ స్టాల్స్కి ఈ విధంగా అన్నాడు.

"బోల్షివిక్ విప్లవం యావత్ప్రపంచాన్ని ఊపివేయడమే కాకుండా మా పురాతన జీవిత విధానాన్ని కూడా సంపూర్ణంగా మార్చివేసింది. ఆ మహోజ్వల విప్లవజ్యోతిలో మా విశాల భూములు, మా హృదయక్షేత్రాలు, జాజ్వల్యమానముగా ప్రకాశిస్తూ ఉన్నాయి."

ఇంత గొప్పమార్పు ఎలా వచ్చింది?

సోషలిస్టు విప్లవం రష్యా ప్రజల బానిసబంధాలను బద్దలుగొట్టింది. ప్రతిమానవునికి స్వేచ్ఛగా సంపూర్ణంగా అభివృద్ధిచెందే అవకాశం ఇచ్చింది.

కమ్యూనిస్టు పార్టీ నాయకులైన లెనిన్ స్టాలినుల వంతకాలతో 1917 నవంబరు 15 వ తేదీన ప్రకటించబడిన సోవియట్ ప్రభుత్వ ప్రణాళికలో ప్రజల హక్కుల్ని గురించి ఈ విధంగా నిర్దేశింపబడింది.

రష్యాలో ఉన్న అన్ని జాతులకు సంపూర్ణ స్వాతంత్ర్యం, సంపూర్ణ పరిపాలనాధికారం, ప్రతిజాతికి స్వయం నిర్ణయాధికారం, (విడిపోయే హక్కుతో సహా) వున్నాయి.

రక్తమాంసాలతో నిర్మించిన కోట

శైశవదశలో ఉన్న సోవియటు ప్రభుత్వాన్ని ధ్వంసం చేయాలనే ఉద్దేశంతో (1918—21) కరుడుగట్టిన సామ్రాజ్యవాది చర్చిలు బ్రహ్మాండమైన దండయాత్ర ప్రారంభించారు. తమకష్టజీవుల ప్రభుత్వాన్ని కాపాడుకోడానికి రష్యా ప్రజలు తమ రక్తాన్ని ధారపోశారు. మాతృదేశ రక్షణకోసం హోరాహోరి పోరాడి గెల్చిన రష్యను ప్రజల్లో అభేద్యమైన ఐక్యత ఏర్పడింది.

తరతరాలనుంచి వస్తూవున్న అనుమానాలు, హెచ్చుతగ్గులు అరక్తప్రవాహంలో కొట్టుకపోయాయి. పరస్పర విశ్వాసం ప్రబలింది. అన్నిజాతులు సమాన హక్కులు గలిగి, సంపూర్ణస్వేచ్ఛతో సోవియట్ యూనియన్‌లో చేరాయి. (1922)

సోవియట్‌పార్లమెంటులో నేడు రెండువిధములైన శాసనసభలున్నాయి. రెండోశాసనసభని జాతుల సభ అంటారు. రష్యాలో మొత్తం 16 యూనియన్ రిపబ్లిక్కులున్నాయి.

ప్రతియూనియన్‌కు ఒక శాసనసభ ఉంటుంది. సోవియెట్ ఆఫ్ నేషనాలిటీస్ (జాతుల సభ) కి ప్రతియూనియన్ సమాన సంఖ్యగల ప్రతినిధుల్నే పంపుతుంది. జాతుల సభలో ప్రతిజాతికి సమాన ప్రాతినిధ్యం ఇవ్వబడింది. 30 లక్షల జనాభాగల అజర్‌బైజాను 40 లక్షల జనాభాగల యూక్రెయిను 10 కోట్ల జనాభాగల రష్యనులకుకూడా సమాన ప్రాతినిధ్యమే. సోవియెట్ ఆఫ్ ది యూనియన్, సోవియెట్ ఆఫ్ నేషనాలిటీస్ ఈరెండు శాసనసభలకు సమానాధికారాలే ఉంటాయి.

సోషలిస్టుప్రభుత్వంలో సోవియట్ యూనియన్ సర్వతోముఖంగా అభివృద్ధి చెందింది. ప్రజల జీవిత విధానం పూర్తిగా మారిపోయింది.

జారుప్రభుత్వంలో భూలోకనరకంగా పరిగణింపబడే రష్యా, సోషలిస్టు ప్రభుత్వంలో భూలోకస్వర్గంగా మారింది. నూతన పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోపుగా ఇంకా ఎన్నో గొప్పమార్పులు జరుగుతాయి. రష్యా దేశం ఇతోధికంగా వికసించడంతో తులతూగుతూ ఉంటుంది. రష్యాప్రజల జీవితం ఇతోధికంగా విద్యావిజ్ఞాన వికాసాంతో కళకళలాడుతూ ఉంటుంది.

పెట్టుబడిదారీ ప్రపంచంలో (అమెరికా, దక్షిణాఫ్రికా, ఇండియా, సిలోన్ మొ॥) జాతివైషమ్యాలు నానాటికి పెచ్చు పెరిగిపోతూ ఉన్నాయి. వలసదేశాల సమస్య తీవ్రతర మవుతూవుంది. కాని సోవియటు యూనియన్‌లో జాతులమధ్య సోదరభావం నానాటికి బలపడుతూఉంది. సమస్త జాతులకు స్వయంనిర్ణయ సూత్రాన్ని వర్తింపచేయడమే ఈ ఐక్యతకు పునాది. ఈ సౌభాగ్యానికి సోషలిజమే ముఖ్యకారణం.

విజ్ఞానం - వికాసం

రేడియో టెలిఫోన్

మాట్లాడే మనుష్యులు ఒకరి కొకరు కనిపిస్తారు

మామూలుగా టెలిఫోనులో మాట్లాడుకోడం మనకి తెలును. టెలిఫోనుకు తీగలుంటాయి. దానిమీద ఇంకా అభివృద్ధి అయింది రేడియో. రేడియోకి తీగలు అవసరములేదు. రేడియో విషయంలో ఒకచోటనుంచి పంపబడే శబ్దం తరంగాలుగా గాలిలోనే ప్రయాణం చేస్తుంది మన రేడియోలు ఆ శబ్ద తరంగాలను గ్రహించి మనకు వినిపిస్తాయి. కాని ఇప్పుడు మనకు అందుబాటులో వుండే రేడియోలు, శబ్దాన్ని గ్రహించగలవేగాని, శబ్దాన్ని మరోచోటికి ప్రసారం చేయలేవు.

ఆధునిక శాస్త్రవేత్తలు దీనిని కూడా అభివృద్ధిచేసి, మామూలు టెలిఫోనులో మాట్లాడుకున్నట్లుగానే రేడియోలో కూడా సంభాషణలు సాగించుకునేటందుకు వీలుగావుండే యంత్రాలను తయారుచేశారు. ఇవి యుద్ధకాలంలో ఒక్క మిలిటరీయే ఉపయోగించుతూవచ్చింది. ప్రజోపయోగానికి వాటిని అందజేయకుండా వుంచారు.

కాని ఇప్పుడు సోవియెట్ యూనియన్‌లో ముఖ్యపట్టణాలన్నిటిలోను వాటిని విరివిగా తయారుచేసి ప్రజలకి అందుబాటులోకి తెస్తున్నారు. పోస్టు, టెలిగ్రాఫ్ డిపార్టుమెంటువారే ఇవి సప్లయిచేసి నడుపుతారు.

పోతే ఇందులో వట్టి రేడియో సంభాషణే గాకుండా మాట్లాడేవారు ఒకరి కొకరు కనబడేయంత్రాలుకూడా దానికి అమర్చబడతాయి.

టెలివిజను అనే యంత్రం పేరువినే వుంటారు. ఎన్నో వందలమైళ్ళు దూరంలో వుండే వస్తువులనుకూడా ఆ యంత్రంలో మనం చూడవచ్చు. ఈయంత్రంలో ఆకాశవాణివారిని ఫోటోలుకూడా తీశారు.

ఇలాంటి యంత్రాన్నే ఆ రేడియోకి అమర్చుతారన్నమాట. అంటే ఆరేడియో ఫోనులో మనం ఒకస్నేహితునితోనో బంధువుతోనో మాట్లాడు తూంటే అంతసేపూ మనం మాట్లాడేవారు, వారికి మనం అద్దంలో కనబడుతూవుంటాం. ఎదురు ఎదురుగాకూచుని మాట్లాడుతున్నట్లైవుంటుంది.

కాని ఇప్పుడు సోవియట్‌లో తయారుచేసే ఈయంత్రాలు ప్రస్తుతం పట్టణాంలోనే ఏర్పాటు చేస్తున్నారు. గనుక 50 మైళ్ళ దూరంలోనే పనికివచ్చేవిగావుంటాయి.

సామ్రాజ్యవాదదేశాలలో ఇలాంటికొత్తగా కనిపెట్టిన విజ్ఞానవిశేషాలను ప్రజాసామాన్యానికి అందుబాటులో లేకుండా తమవర్గలాభాలకి తమ కంట్రోలులో పెట్టుకుంటారు. వాటితో వ్యాపారంచేస్తారు. లేదా ఇతరదేశాలను తమకు లొంగదీసుకోడానికి ఆ యుధంగా ఉపయోగిస్తారు. సోవియట్ యూనియన్‌లో అలాకాదని ఇలాంటి వుదాహరణలు చూస్తూవుంటే మనకి స్పష్టమవుతుంది. దీనికి కారణం ఒక్కటే. సోవియట్ యూనియన్‌లో సోషలిజం అమలులోవుంది. అధికారం అమెరికా ఇంగ్లండులలోలాగ బూటకపు ప్రజాస్వామ్యం కాకుండా సోవియట్ప్రజలది. నిజమైన ప్రజాస్వామ్యం అమలులోవుంది.

ప్రభుత్వం అణచిపెట్టిన కృష్ణప్రసాద్ కమిటీ రిపోర్టు

1945 లో బొంబాయి, పూనా, అహమ్మదాబాద్ పోస్టల్ పనివారు, లోవర్‌గ్రేడ్ స్టాఫు, సమ్మెచేయాలని నిశ్చయించుకున్నప్పుడు ఇండియా ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించింది దానికి అధ్యక్షుడు కృష్ణప్రసాద్ ఈ కమిటీ, పోస్టల్ పనివారల జీతాలు మొదలైన విషయాలపై కొన్ని సిఫారసులు చేసింది.

వెంటనే ప్రభుత్వం యీకమిటీ రిపోర్టును అణచివేసింది, కృష్ణప్రసాద్‌ని మాత్రం పోస్టు, టెలిగ్రాఫ్ శాఖలకు డైరెక్టర్ జనరల్‌గా నియమించింది!

ఈ కమిటీ బయటపెట్టిన వివరాలు చదవండి, అప్పుడు మీకే తెలుస్తుంది, ప్రభుత్వం ఎందువల్ల దాన్ని అణచిపెట్టి వుంచిందో. కమిటీసభ్యులు ఏకగ్రీవంగా ఇచ్చిన రిపోర్టు యిది.

పోస్టల్ పనివారల అప్పుల బాధను గురించి రిపోర్టులో 4 ఉదాహరణలున్నాయి. అన్నీ పూనాకు సంబంధించినవే. 1939 లో పలుగురుపనివారు దాదాపు రు 1000 అప్పు చేశారు. 28 గురు పనివారు 1944 లో రు. 15,000 అప్పుచేశారు. 1944 లోనే, క్రింది తరగతికి చెందిన 33 గురు పనివారు రు. 8,000 అప్పుచేశారు.

1942-43 లో, బొంబాయి సర్కిల్‌లో 13 పోస్టల్ సహకార సంఘాల లెక్కలు చూస్తే, మొత్తం 3624 గురు ఋణగ్రస్తులున్నారు. వారికిచ్చిన అప్పుల మొత్తం రు. 5,16,000 మరుసటి సంవత్సరంలో 4000 మంది, ఋణగ్రస్తులున్నారు. వారికి యిచ్చిన మొత్తం రు. 6½ లక్షలు!

1944 లో, బొంబాయి నగరంలోని మొత్తం రు. 40 వేల పోస్టల్ పనివారు అప్పులు తీసుకున్నారు. సహకారసంస్థలు రు. 18000 మాత్రమే అప్పు యివ్వగలిగింది మిగతావారు, 27 వేలు వడ్డీవ్యాపారస్థుల వద్ద, మార్వాడీలవద్ద, యితరులవద్ద అప్పు చేశారు. వడ్డీరేట్లు 100 కి 300 వరకూ ఉన్నాయి. కొందరు ఇంకా హెచ్చురేట్లు పుచ్చుకున్నారు.

పనివారలకు 'విశ్రాంతి'

పనివారలకు ఎట్టి విశ్రాంతి ఉందో తెలుసుకోవడానికి, కమిటీ సభ్యులు ఒక సాక్షిని విచారించారు. అతనికి "విశ్రాంతి" అనే శబ్దానికి అర్థమే తెలియదు! అయినా, తెలుసుకోవడంకోసం గుచ్చి గుచ్చి అడిగారు. సాక్షి యిలా చెప్పారు:

"ఎప్పుడయినా కొంచెం వ్యవధి దొరికితే: నా కూతురుతో కలిసి బయటికి వెళుదామని, తోవలో ఆమె మిఠాయి కొనుక్కుంటానని మారాం చేస్తుంది. వెంటనే ఆమెను తిరిగి యింటికి తీసుకుపోతాను." మిఠాయి కొనడానికి రాగిదమ్మిడీ కూడా అతనివద్ద ఉండదు.

వల్లెటూరులో పనిచేసే ఒకపోస్టల్‌పనివాడు కమిటీ సభ్యులయెదుట నిలబడ్డాడు. ఎముకల గూడులా. చింపిరిబట్టలు ధరించి. నిలుచున్నాడు. పాదాలన్నీ బొబ్బలు. "నీకు జబ్బుగా ఉందా?" అని ఒక సభ్యుడడిగాడు. పోస్టల్ పనివాడు జవాబుచెబుతూ, వారంలో ఏడురోజులూ అడవుల్లోపడి యెలాతిరగవలసి వస్తోందో, వివరించాడు. విలువగల పార్సెళ్లు కూడా ఖజాన సంచిలో వేసుకొని నడవాలి. తొడుక్కోడానికి చెప్పులులేవు. ఎక్కడైనా ఆగుదామంటే స్థలంలేదు. తిండితినడానికి కూడా వ్యవధి దొరకదు! 7 రోజులకూ సరిపోయే రేషన్ బియ్యం తనతో తీసుకుపోదామంటే, బరువు!

ఇతని స్థితిచూచి కమిటీ సభ్యుల శరీరాలు జలదరించినట్లు రిపోర్టులో ఉంది.

పోస్టల్ పనివారల దుర్భర పరిస్థితులు: దారుణమైన అప్పులబాధ; విశ్రాంతిలేనిజీవితం కనీస జీతం నెలకు రు. 8.

పోస్టల్ పనివారు ఇప్పుడు కోరుతూన్న కోర్కెల నన్నిటినీ నెరవేర్చడానికి 10 కోట్ల 74 లక్షల రూపాయలకంటె అధికంకాదు.

1942-45 సంవత్సరాల్లో పోస్టల్ - టెలిగ్రాఫ్ శాఖకు మొత్తం 23 కోట్ల 75 లక్షల రూపాయలు లాభం వచ్చింది. 1934 నుంచీ ప్రతియేటు ఈ శాఖకు లాభాలు వస్తూనే ఉన్నాయి.

క్రిందటి ప్రభుత్వ బడ్జటులో ఇండియా ప్రభుత్వం అదనిధరల పన్నును రద్దుచేసింది. అంటే, కోటీశ్వరులైన టాటా, బిర్లా కంపెనీలనుంచి ఏటా వచ్చే 75 కోట్ల రూపాయల ఆదాయాన్ని ప్రభుత్వం ఒక్క కలంపోటుతో రద్దు చేసింది. ఇందులో 7 వ వంతు సొమ్ము ఖర్చుపెడితే, పోస్టల్ పనివారి కోర్కెలను సంతృప్తి పరచవచ్చు.

ప్రభుత్వ రూల్సులో పోస్టల్ పనివారు రోజుకు 8 గంటల చొప్పున పనిచేయాలని ఉంది. కాని, కమిటీ రిపోర్టు ప్రకారం, సంవత్సరానికి 633 రోజులు పనిచేస్తున్నారు (అంటే, రోజుకు 8 గంటలకంటె ఎక్కువ పని చేస్తున్నారన్నమాట) ఈ అదనపు పనికి ఓవర్‌టైము జీతాలు లేవు.

1920లో ఒకసారి పోస్టలుపనివారు సమ్మెచేశారు. దాని ఫలితంగా, కొందరి జీతాలు రు 12 నుంచి రు 30 లకు హెచ్చించారు. కాని 1931 లో జీతాల్లో పెద్ద కోత అమలు జరిపారు.

రైల్వే కార్మికులకిచ్చిన మాదిరిగా పోస్టల్ పనివారికి, ఒక్క బొంబాయిలోతప్ప చవుక డిపోలు యివ్వలేదు.

పోస్టు-టెలిగ్రాఫ్ శాఖలో పనిచేసేవారికి నెలకు రు 8 జీతంకూడా కొందరికి యిస్తున్నారు, ఇంత తక్కువ జీతం గవర్నమెంటు డిపార్టుమెంట్లలోగాని, ప్రయివేటు సంస్థలలోగాని ఇవ్వడంలేదు. 30 సంవత్సరాలసర్వీసు పూర్తి చేసేకూడా, లోవర్‌గ్రేడు పనివారికి పి. ధను రు 8 ఇస్తారన్నమాట.

(పీపుల్స్ ఏజ్‌నుంచి)

కంచుకాగడా

రైతుసేవా స్వార్థపరత్వమా?

బొంబాయి జిన్నాహాలులో జూలై 8 వ తేదీని జరిగిన, "అఖిలభారత కిసాన్‌వర్కర్ల సమావేశం" చాలావిచిత్రమైన సంఘటన

దీని సమావేశ కర్తలు, యు. పి. అసెంబ్లీ అధ్యక్షుడు పురుషోత్తమదాసు టాండన్ యు. పి. కాంగ్రెసు సోషలిస్టుపార్టీకి చెందిన అల్‌గురై శాస్త్రిగార్లు (ఈ రెండో ఆయన ప్రస్తుతం యు. పి. రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులలో ఒకరు.)

సంవత్సరం నుండీ ప్రయత్నాలు

పదిలక్షల సభ్యత్వంతో బ్రహ్మాండమైన రైతుసంఘంగా పెంపొందిన అఖిలభారత కిసాన్ సభకు పోటీగా ఒక జాతీయ కిసాన్ సంఘాన్ని సృష్టించడానికి సంవత్సరం నుండీ ఎత్తుపై ఎత్తులు వేస్తున్నారు. పురుషోత్తమదాస్ టాండన్, సంపూర్ణానంద్, ఆచార్య నరేంద్రదేవ్, సహజానంద సరస్వతిగార్ల ప్రయత్నాన్ని అనుసరించి, అంహాదాదులో 7-8-1945 న ఈవిషయం చర్చించడానికి కొంతమంది నాయకులు సమావేశమయ్యారు.

గత సంవత్సరం సెప్టెంబరు 24 న జరిగిన ఏ. ఐ. సి. సి సమావేశ సందర్భంలో "ఇంతకంటెయెక్కువ ప్రాతినిధ్యంగల సమావేశం" జరిగింది. అల్‌గురాయ్ శాస్త్రిగారు సమావేశకర్తగా ఒకకమిటీ నియమింపబడింది, దాని ముఖ్యాంశాలు.

"రైతులను సంఘటిత పర్చడానికి ముఖ్యసూత్రాలను తరచడమూ; రాష్ట్ర రైతు సంఘాలను నిర్మించడమూ; తరువాత ఒక అఖిలభారత రైతుమహాసభను సమావేశపర్చడమూ"

పై కమిటీ 1946 జనవరిలో, బెనారస్‌లో సమావేశమై దాని ముఖ్యాంశముల ప్రణాళికను తయారుచేశారు.

"కమ్యూనిస్టుపార్టీ, రాడికల్ డెమోక్రటిక్ పార్టీల సంధాలు జాతీయ వ్యతిరేకమైనవి కాబట్టి; వాటి సభ్యులకు యీ కిసాన్ సభలో చోటులేదు."

ఇది పై ప్రణాళికలోని కేంద్ర పట్టం!

కాని నాయకులు శాసనసభ ఎన్నికలలో మునిగిపోయి వుండడంవల్ల యీ సమావేశమయ్యాక జరిగిన పని చాలా స్వల్పం.

గత సమావేశం జరిగి దాదాపు ఒక సంవత్సరం గడిచాక యింకో "సమావేశం" జరిగింది. దీనికి 45 మంది వచ్చారు. ఇందులో ఎక్కువమంది ప్రేక్షకులు మాత్రమే. వీరు కిసాన్ అర్గనైజర్లయ్యే అవకాశం స్వల్పాతిస్వల్పం.

అనేక దృక్పథాల నాయకులు యిందులో పాల్గొన్నారు. మోహన్‌లాల్ గౌతమ్, కరతాన్ సింగ్, (యు. పి.) ముస్తీ, అహ్మద్‌దిన్ (పంజాబు) వంటి కాంగ్రెసు సోషలిస్టులూ, శీలభద్రయాజీ, ధన్‌రాజ్ శర్మ, (బీహారు) జొగ్లేకర్, (బొంబాయి) అన్వర్ హార్వానీ (యు పి) వంటి ఫార్వర్డు బ్లాకిష్టులు రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుడు జోగేష్ చటర్జీ, స్వామిసహజానంద్‌సరస్వతి (బీహారు), మాస్టర్ మోతాసింగ్ (పంజాబు) వంటి స్వతంత్రులూ యిందులో ఉన్నారు.

వీరు చర్చించిన దేమిటి? అప్పటికే అనేకమంది రైతుల ప్రాణాలను బలి తీసుకుంటున్న ఆహార సంక్షోభాన్ని కాదు. కొత్త సంస్థను నిర్మించడానికి ప్లానులు వేయడాన్ని గురించి కాదు. రైతులకు సంబంధించిన రాజకీయ పరిస్థితులను గురించీ కాదు.

వీటికి బదులు, సంవత్సరమంతా సభలవల్లా, సమావేశాలవల్లా నిర్ణయంకాని నిర్మాణ విషయాల గురించి, పాడిందే పాటగా ఎడతెరపిలేకుండా చర్చించారు.

కాంగ్రెసుకు అనుబంధంగా వుండాలా? కూడదా?

అసలు కిసాన్‌సభను నిర్మించాలా, అన్న ప్రశ్న మళ్ళీ చర్చకు వచ్చింది!

కిసాన్‌సభ నిర్మాణానికి కేశవదేవ్‌మాలవ్యాగారు వ్యతిరేకించారు. కాంగ్రెసు తప్ప ఇంకో సంస్థ వుండకూడదన్నారు. కాని యీయన వాదనను యెవరూ ఖాతరు చెయ్యలేదు.

తరువాత కిసాన్‌సభ కాంగ్రెసుకు అనుబంధంగా వుండాలా, వుండకూడదా అన్న ప్రశ్నపై రెండుగంటలు, అల్లకల్లోలంగా అయోమయంగా చర్చ సాగింది. కాని ఎక్కువమంది అభిప్రాయం, కిసాన్‌సభ కాంగ్రెసుకు వేరుగా వుండాలని, స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన అన్ని విషయాల్లోనూ కాంగ్రెసు నాయకత్వాన నడవాలని.

పేరు, జండా సమస్యలు

ఇక సంఘం పేరేమిటి?

"రంగా యింతకు ముందే తన కిసాన్ కాంగ్రెసును పెట్టుకున్నాడు, గాబట్టి, దీనికి కిసాను కాంగ్రెసు అని పేరు పెట్టడానికి వీల్లేదు. భారతీయ కిసాను సంఘం అని పేరు పెడదాం, అని స్వామి సహజానంద గారు అన్నారు.

"పాకిస్తాను ప్రాంతాల్ని మరచిపోకండి, "భారతీయ" అన్నపదానికి బదులు "హింద్" అన్నమాట పెట్టండి" అని ముఖ్తి అహ్మదుదిన్ అన్నారు.

ఈవిధంగా గంటల తరబడి చర్చ సాగింది.

జండా గురించికూడాదీనిలాగే అర్థం లేకుండా చర్చసాగి తుదకు నిర్ణయం జరగకుండానే వదిలివేయబడింది.

పదవులు! పదవులు!

తరువాత ఎన్నికలూ, తగాదాలూ జరిగాయి. తమకు స్థానం యివ్వలేదుకాబట్టి ఫార్వర్డు బ్లాకిష్టులు, సభను వదిలిపెట్టి వెళ్ళిపోయారు. ప్రధాన కార్యదర్శిపదవి కాకుండా కేవలమూ కార్యదర్శులలో ఒకరుగా తనను ఎంచుకోవడంవల్ల స్వామీ సహజనంద్ సరస్వతికి నిస్పృహ విరాగాకలిగాయి.

కొత్త అధ్యక్షుడు పురుషోత్తమదాస్ టాండన్‌గారు, జూలై, ఆగస్టు మాసాల్లో అందరూ తీరికలేకుండా వుంటారు గాబట్టి కమిటీ సమావేశం సెప్టెంబరువరకూ జరగడానికి అవకాశంలేదని ప్రకటించారు. ఇదీ కథ!

ఎవరినైతే తాము సంఘటిత పరుద్దామనుకుంటున్నారో ఆరైతుల సమస్యలూ, కష్టసుఖాలూ మర్చిపోయి, స్వల్పాతి స్వల్పమైన విషయాంకోసం కొట్లాడుతూ, అంతులేని ఊకదంపు చర్చలు సాగిస్తూ వుండడంలోని యదార్థాన్ని ప్రజలు ఊహించగలరు. అఖిలభారత రైతుసంఘం, అన్ని పక్షాలనూ తనలోనికి ఆహ్వానించి వున్నప్పటికీ ఒక పోటీ రైతుసంఘాన్ని పెట్టి, రైతులను చీల్చి కలతలు పెట్టడానికి చేసిన ప్రయత్నాల ఫలితం యిది.

ఇది చెబుతూన్న గుణపాఠం ఏమిటి? బీహారులో జరిగినట్లు ఫార్వర్డు బ్లాకిష్టులు ఒకటి, కాంగ్రెసు సోషలిస్టులొకటి, స్వామీ సహజానంద్‌ముఠా ఒకటి రైతుసంఘాలు పెట్టడం - కపీనం కాగితంమీదనైనా!

ఈ కొత్త చిచ్చున్నఉద్యమాన్ని తలపెట్టిన నాయకులు తాము చేస్తామన్న "రైతుల ఆర్థిక అభివృద్ధికి, వారి ఆర్థిక సాంఘిక యిబ్బందులను తొలగించడానికి" యిదేనా పద్ధతి?

ఈజిప్టునుండి బ్రిటిష్‌సేనలు తక్షణం వెళ్లిపోవాలి

ఇటీవలి ఈజిప్టులోని ఘటనలు ప్రపంచ ప్రజల దృష్టినంతటినీ ఆకర్షిస్తున్నాయి. ప్రజా ప్రదర్శనాలు, సమ్మెలు, బ్రిటిష్ సైనికులతో ఘర్షణలు - ఇలా రోజూ వార్తలు వస్తున్నాయి. విదేశీయుల పెత్తనానికి వ్యతిరేకంగా, తమ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సంపాదించాలని, ఈజిప్టు ప్రజలు కోరుతున్నారు. ఈజిప్టునుండి బ్రిటిష్ సేనలు పూర్తిగా ఖాళీచేయాలనీ; 1936 ఆంగ్లో ఈజిప్షియన్ సంధిని పూర్తిగా మార్చివేయాలనీ ప్రజలు కోరుతున్నారు. వీరి మనోభావాలే ఈజిప్టు యువకుల ప్రకటనలో స్పష్టమవుతున్నాయి.

పడమటి ఆసియా సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించుకున్న బ్రిటిష్ వ్యాఖ్యాతకుంచే ఇలా వ్రాశారు.

"పాలస్తీనాకంటె ఈజిప్టు సమస్య రోజు రోజూ క్లిష్టమవుతోంది. బ్రిటన్‌పట్ల అసమ్మతి దేశమంతా విజృంభిస్తోంది. రాజకీయ భావాలుగల ప్రతి ఈజిప్షియనీ, బ్రిటిష్ సేనలు తక్షణం వెళ్ళిపోవాలనీ ఈజిప్టుకు సుడాన్‌ను ఇచ్చివేయాలనీ కోరుతున్నారు."

బ్రిటిషు దురాక్రమణ

ఈజిప్టులో బ్రిటిష్‌వ్యతిరేక ఉద్యమం, కాల ప్రవాహాన్ని తెలియచేస్తుంది. ఈనాడు పరాధీన దేశాల ప్రజల స్వాతంత్ర్య వాంఛనే ఇదికూడా ప్రతిబింబింపచేస్తూంది. ఈజిప్టులోని ఘటనలకూ, బ్రిటిష్ వలస రాజనీతికి అవినాభావ సంబంధమున్నది. విదేశీయమైన వడ్డీలకు అప్పులివ్వడంతో ఇంగ్లీషువారి ఆక్రమణ ప్రారంభమయింది. 1882 లో సైనిక దురాక్రమణ ప్రారంభమయింది. 1882 నుండి 1914 వరకు "తాత్కాలికంగా" ఆక్రమించుకున్న కాలమని బ్రిటిష్‌వాళ్ళు చెప్పుకున్నారు. 1914 నుండి 22 వరకు ఈజిప్టును తమ "రక్షణ"క్రింద (ప్రొటక్టరేట్) ఉంచుకున్నామని చెప్పారు.

ఈ నలభై ఏండ్లలోనూ (1882–1922) బ్రిటిష్‌వాళ్ళ పెత్తనంవల్ల, ఈజిప్టు రాజకీయంగాను ఆర్థికంగాను సర్వనాశన మయింది. బ్రిటిష్‌వాళ్ళకు దూదిని సప్లయిచేసే దేశంగా మాత్రం ఈజిప్టు తయారయింది.

సుడాన్‌పై ఈజిప్టు-బ్రిటన్ల సంయుక్త పరిపాలనను ఈజిప్టు అంగీకరించవలసివచ్చింది. మరికొన్నాళ్ళకు, గిరాబుబ్ అనే ముఖ్యకేంద్ర జిల్లా, ఇటలీకి ఇచ్చివేయవలసి వచ్చింది. ఇటాలియన్లకు ఇప్పించడంలో, బ్రిటన్‌కు కూడా ఎక్కువ పాత్రవుంది. ఇటలీ బ్రిటన్ కుట్రల ఫలితంగానే అది ఇటలీకి దక్కింది.

పేరుమారింది, కాని పెత్తనం సడలలేదు

1922 లో జాతీయోద్యమం ఈజిప్టులో విజృంభించింది. అనేక పట్టణాలలో బ్రిటిషు వారితో పోరాటాలు సాగాయి. అందుచేత 1922 లో బ్రిటిషు ప్రభుత్వం తన 'రక్షణ'ను వదులుకొంటూ ఒక ప్రకటన చేయవలసి వచ్చింది. కాని ఈజిప్టు పరిస్థితులలో మార్పేమీరాలేదు. మాయెజ్ కెనాల్ అనే గ్రంథం వ్రాసిన ఒక ప్రసిద్ధ ఇంగ్లీషు గ్రంథకర్త ఇలా వ్రాశారు.

"1914 నుండి 1922 వరకు ఈజిప్టు బ్రిటిషు 'రక్షణ'క్రింద వుంది. ఆ పదం వదలివేసినా, 1936 వరకుకూడా వాస్తవంగా ఆ పరిస్థితులలో ఏమీమార్పులేదు."

1936 లో, ఈజిప్టు జాతీయ ఉద్యమం ఉధృతివల్ల, మధ్యధరా సముద్రప్రాంతంలో కల్గిన మార్పులవల్ల, బ్రిటన్ ఈజిప్టుతో రాజీకి వచ్చింది. ఈజిప్టుపై ఆక్రమణ హక్కును నామకః వదులుకొంటూ, ఈజిప్టు

బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమ సింహావలోకనం

కె. సెరిఖిన్

[మార్చి "న్యూటైమ్సు" (సోవియటు పక్ష పత్రిక) లో, వ్రాసిన ఈ వ్యాసం ఈనాటికి ఎంతో ఉపకరిస్తుంది. ఈ వ్యాసం వ్రాశాక, ఈజిప్టులో అనేక ఘటనలు జరిగాయి. మే 7 వ తేదీన అట్లీ ఈజిప్టునుండి బ్రిటిష్ సేనలను ఖాళీ చేస్తున్నట్లు ప్రకటించాడు. తర్వాత ఈజిప్టు ప్రభుత్వంతో రాయబారాలు ప్రారంభమయాయి. కాని, బ్రిటన్‌చేసే యుద్ధాలలో తప్పనిసరిగా దాని ప్రక్కనే ఈజిప్టువుండి, దాని సైన్యాలకు కీలక స్థానాలను అప్పజెప్పాలని బ్రిటన్ కోరుతూంది. ఈజిప్టు ప్రజలు దీనిని సహించడంలేదు. విద్యార్థుల, కార్మికుల ప్రదర్శనలు హెచ్చుసాగాయి. బ్రిటిష్ సైనికులపై వ్యక్తిగత దౌర్జన్యాలు పెచ్చుపెరిగాయి. రాయబారాలలో ప్రతిష్టంభన వచ్చింది. కాని సిద్కీ-పాషా నాయకత్వాన మితవాదులు బ్రిటన్‌తో రాజీపడడానికి సిద్ధమయారు. అందుచే మంత్రివర్గం అతివాద పక్షాలపైన పత్రికలపైన తీవ్రనిర్బంధానికి పూనుకొంది. కమ్యూనిజాన్ని అణచివేస్తున్నామనే మిషతో, అతివాదుల నందరినీఅణచి, రాజీకి వారుఅడ్డురాకుండా సిద్కీ-పాషా చూస్తున్నాడు. కాని వాస్తవంగా ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడిక వివరాలు వెలువడగానే ఈజిప్టులో ప్రజా అసంతృప్తి మరోసారి ప్రస్ఫుటమవక తప్పదు. —సం.]

హక్కులను కొన్నింటిని అంగీకరించుతూ బ్రిటన్ రాజీచేసుకొంది. 1936 లో ఆంగ్లో ఈజిప్షియన్ ఒడంబడికకు ముఖ్యకారణం, మధ్యధరా ప్రాంతంలోని రాజకీయ కల్లోల పరిణామాలని బ్రిటిషు పత్రికలే అంగీకరించాయి. ముఖ్యంగా అబిసీనియాను ఇటలీ ఆక్రమించింది. ఈజిప్టులోని జాతీయోద్యమం ఇటలీ దురాక్రమణం వల్లనేవల్ల బ్రిటన్ ఆనాడు కొంతవరకు లొంగివచ్చింది.

1936 ఒడంబడిక

1936 ఒడంబడిక ప్రకారం, ఈజిప్టు ఆక్రమణ హక్కును బ్రిటన్ వదులుకొంది. ఒక్క సూయజ్ కాలువ మండలంలో మాత్రం బ్రిటిష్ సేనలు ఉండాలి. కాని ఈ ఒడంబడికలోని సైనిక నిబంధనలలో బ్రిటనుకు అనేక మినహాయింపులు ఈయబడినాయి. మరికొన్ని అదనపుహక్కులుకూడా లభించాయి. అంతేగాక, సూయజ్ ప్రాంతంతో సంబంధంలేని ప్రదేశాలనుండి బ్రిటన్ తన సేనలను ఉపసంహరించనేలేదు.

ఈజిప్టు కోరుతున్న సంపూర్ణ స్వాతంత్ర్య వాంఛను ఈ ఒడంబడిక నెరవేర్చలేదు. ఒడంబడిక జరిగిన రోజులలోనే, ఈ అసంతృప్తి బాగా ఉంది. 1936 నవంబరు 12 న ఒడంబడికపై, ఈజిప్టు శాసనసభలో చర్చ జరిగినపుడు, ఒడంబడికలో సంతకంచేసిన మహ్మదు మహమ్మదు పాషా సైతం, ఒక విషయాన్ని అంగీకరించారు. ఈజిప్టులో బ్రిటిషువారికోసం, రోడ్లు, వసతిగృహాలూ నిర్మించవలసి వచ్చిందనీ; అది ఈజిప్టు స్వాతంత్ర్యవాంఛకు భిన్నమయినదని అతను అంగీకరించారు.

రెండోప్రపంచ యుద్ధంలో మిత్రరాజ్యాలు పరాధీన దేశాల దేశాన్ని పునరుద్ధరించడం తమ ఆశయంగా ప్రకటించాయి. ఇది ఈజిప్టు ప్రజలలో క్రొత్త ఆశలకు తావిచ్చింది. 1936 నాటి ఒడంబడికలోని సైనిక నిబంధనలను తొలగించుతారని ఈజిప్టు ప్రజలు ఆశించసాగారు. అందుచేతనే బ్రిటిష్ సేనలు తక్షణం ఈజిప్టునుండి వెళ్ళిపోవాలని 1936 ఒడంబడిక సవరించాలనీ ఉద్యమం బయలుదేరింది.

పిస్తోళ్ళతో మంత్రివర్గం మార్పు

ఈజిప్టుకు ఏ పాటి స్వాతంత్ర్యం వుందో, 1942 నాటి ఘటనలను బట్టి తెలుస్తుంది. "అల్బార్ ఎల్‌యోమ్" పత్రికా సంపాదకుడు ముస్తఫా అమీన్ ఇలా వ్రాశారు.

"1942 ఫిబ్రవరినాల్గవతేదీ రాత్రి 9 గంటలకు రాజభవనాన్ని బ్రిటిషు టాంకులు చుట్టుముట్టాయి. వేలకొలది సాయుధ బ్రిటిషు సైనికులు రాచగృహాన్ని చుట్టివేశారు. ఒక టాంకు ముందు గేట్లను త్రోసుకుంటూపోయింది. దాని వెనుక, బ్రిటిషు రాయబారి లార్డు కిల్లెరన్, బ్రిటిష్ సేనల కమాండర్ జనరల్ స్టోన్, ఒక కారులో ప్రవేశించారు. వీరిద్దరూ కార్లనుండి దిగారు. మరొక 8 మంది ఆఫీసర్లు రివాల్వర్లతో వీరితోపాటు సిద్ధమయారు. కావలాదారుడు ఎవరికోసం వచ్చారని ప్రశ్నించాడు. "నాకు త్రోవ తెలుసులే" అంటూ లార్డు కిల్లెరన్ అతనిని నెట్టివేశాడు. ఈలోగా బ్రిటిషు సైనికులు, ఈజిప్టు రాజభటులను నిరాయుధులను చేశారు. ఒకరిని తాళ్ళతో కట్టివేశారు కూడా. రాజుగారి ప్రయివేటుభవనంలోకి బ్రిటిష్ రాయబారి దూరబడ్డాడు. జనరల్ స్టోన్, అతని ఆఫీసర్లు అతని వెనకనే రివాల్వర్లతో సిద్ధమయ్యారు. లార్డు కిల్లెరన్ తన అంత్య సందేశాన్ని ఇచ్చి వెనక్కి వచ్చాడు. 'సాయంత్రం ఆరు గంటలలోగా నహాస్ పాషాను ప్రధానిగా చేయకపోతే, వచ్చే ఫలితాలకు ఫరూక్ రాజే బాధ్యుడు."

యుద్ధపరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పుడు, జాతీయవాదులయిన నహాస్‌పాషాపార్టీ సహకారంలేనిదే, తమకుగతిలేదని తెలుసుకున్న బ్రిటిష్ ప్రభుత్వం ఇలా వ్యవహరించింది.

ఖాళీచేయడానికి బ్రిటన్‌కు ఇష్టంలేదు

1936 ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడికను సవరించాలని ఈజిప్టు ప్రభుత్వం 1945 డిసెంబరు 20 న కోరింది. కొన్ని పరిస్థితుల నిర్బంధంవల్ల తాము 1936 ఒడంబడికకు అంగీకరించామనీ, ఇపుడాపరిస్థితులులేవనీ, అందుచే ఈజిప్టు స్వతంత్ర హక్కుకూ గౌరవప్రతిష్ఠకు 1936 ఒడంబడిక అడ్డంకిగావుందనీ, స్పష్ట పరచబడింది. దీనికి సమాధానం 1946 జనవరి 26వరకుబ్రిటన్ ఈయలేదు. అసలుసమస్యకు సమాధానం చెప్పకుండా, త్వరలోనే ఈజిప్టులోని బ్రిటిషు రాయబారి సంప్రతింపులు ప్రారంభించుతాడని బ్రిటన్ జవాబుచెప్పింది.

ఈ ఉత్తరప్రత్యుత్తరాలు ప్రకటించడంతో ఈజిప్టు బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. ఈజిప్టునుండి బ్రిటిష్ సేనల నిష్క్రమణను గురించి రాజీ సంప్రతింపులు జరపకుండా కాలయాపనచేసే ఈ జవాబిచ్చారని, ఈజిప్టు ప్రముఖులు అనేకో సాగారు. బ్రిటన్ జవాబులో "ఈజిప్టు-బ్రిటన్ మధ్య సన్నిహిత సహకారం ఉండాలని" ఉంది. దీని అర్థం, ఈజిప్టును శాశ్వతంగా ఆక్రమించుకోవాలని బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని ఈజిప్టు పత్రికలు వ్యాఖ్యానించసాగాయి.

బ్రిటిష్ సమాధానం ఈజిప్టుకు నచ్చలేదంటూ, అండన్ పత్రిక "ఎకనమిస్టు" ఇలా వ్రాసింది.

"కింద ప్రదేశాలనుండి తాను సేనలను ఉపసంహరించడానికి బ్రిటిషు రాజకీయవేత్తలు అంగీకరించడంలేదు. ఇవి అసిన దేశాలకు ఎంత ముఖ్యమైనవో, తమకూ అంత ముఖ్యమైనవని వారు భావిస్తున్నారు."

దీనివిట్టి ఈమధ్య ఒక అమెరికా పత్రికలో వ్రాసినవ్రాతలు జ్ఞప్తికివస్తున్నాయి. "తూర్పుదేశాలకు సూయజ్‌ద్వారా వెళ్లినాండే గమక దగ్గరత్రోవే కనిపెట్టకపోయి వున్నట్లయితే, ఈజిప్టు ఎప్పుడో సంపూర్ణ స్వాతంత్ర్యం అనుభవిస్తూ వుండేది."

తిరిగి ఉద్యమ విజృంభణ

గత ఫిబ్రవరినుండి విద్యార్థులు బ్రిటన్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు లేవదీశారు. పోలీసులకూ జాతీయవాదులైన యువకులకూ ఘర్షణలు చెలరేగాయి. కైరో అలెగ్జాండ్రియాలలో విద్యార్థులు రాజకీయ సమ్మెలు ప్రారంభించారు. బ్రిటన్‌తో అచ్చితంగా వ్యవహరించే ప్రభుత్వం కావాలని కోరడం మొదలెట్టారు.

ఫిబ్రవరి 15 వ నొక్రాషీ మంత్రివర్గం పోయి, ఇస్మాయిల్ సిద్కీ-పాషా మంత్రివర్గం వచ్చింది. ఇతడు పెద్ద పారిశ్రామికవేత్త. కరుడుగట్టిన మితవాద ముఠాకుచెందినవాడు. ఇతడు బ్రిటన్‌కు వ్యతిరేకంగా పైకి ఎన్ని పలుకులు పలుకుతున్నా అభివృద్ధికర ఉద్యమాలను అణచడంలో నిర్దాక్షిణ్యత వహించసాగాడు.

తర్వాతి ఘటనలు, 1919 నాటిలా, రాజకీయవాతావరణాన్ని క్లిష్టపరిచాయి. బ్రిటిషు వ్యతిరేక ప్రదర్శనలలో, విద్యార్థులే గాక ప్రజలుకూడా పాల్గొనసాగారు. ఫిబ్రవరి 21న కైరోలో సర్వజనీన సమ్మెసాగింది. లక్షన్నర ప్రజలు పాల్గొన్నారు. ఫ్యాక్టరీలు షాపులు మొదలైనవన్నీ మూసివేశారు. ట్రాఫిక్‌అంతా బంద్ అయిపోయింది. ప్రజలు గుమిగూడకుండాచెయ్యిపోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం, వీధులలో దీపాలన్నీ ఆర్పివేసింది. ఇలా కైరోలో వ్యాపించిన ఉద్యమం అలెగ్జాండ్రియాకుకూడా ప్రాకింది. అనేక ప్రదర్శనాలలో పోలీసులకూ, ప్రజలకూ ఘర్షణలు జరిగాయి. అనేకమంది మరణించారు.

బ్రిటిష్ వ్యాఖ్యాతలివద్దు విండ్‌హామ్ ఇలా అన్నారు.

"ఎన్ని సైనిక ఇబ్బందులున్నా బ్రిటన్ ఈజిప్టునుండి వెళ్ళిపోవాలి. లేకపోతేసాయుధబలంతో ఈజిప్టులో తిష్ఠవేయాలి. అలాంటి పరిస్థితులలో భద్రతాసంఘం ముందు, ఈజిప్టు ప్రభుత్వం కోరికపై తమ సైన్యాలను అక్కడ ఉంచామని పాలుచెప్పుకోవాలి."

ఈజిప్టులో సుడాన్‌ను కలపాలనే ఉద్యమాన్ని చీలదీయడానికి కూడ బ్రిటిష్‌వాళ్ళు కుట్రలు చేస్తున్నారు.

ఈజిప్టు సమస్య ఒక ముఖ్య అంతర్జాతీయ సమస్య. అంతర్జాతీయ శాంతి భద్రతలతో, ఈజిప్టు సమస్య కలిసివుంది. ఈజిప్టు సమస్యకు పరిష్కారమార్గం ఈజిప్టువాసులే చెబుతున్నారు.

ఈజిప్టు శాసన సభ్యుడు సూక్రీకాబఫ్ చెప్పినట్లు "ఈజిప్టు సమస్య ఒక వాక్యంలో తేల్చవచ్చు. అది "క్విట్ ఈజిప్టు"

భారతీయులను అణచడానికే 'మాలపల్లి చట్టం' చేశారు

దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై 'ప్రవ్దా' విమర్శ

"దక్షిణాఫ్రికాలో భారతీయులకు మాలపల్లి" శీర్షికతో 'ప్రవ్దా' పత్రిక ఇస్తాంబుల్ విలేఖరి పంపిన ఒక దీర్ఘ వ్యాసాన్ని 18వ తేదీని ప్రకటించింది. "ఆ బ్రిటిష్ డొమినియన్ దేశములో భారతీయులను అణచడానికి ఉద్దేశింపబడిన అభివృద్ధి నిరోధకచట్టం" అని మాలపల్లిచట్టాన్ని ఈ వ్యాసం అభివర్ణించింది.

"అరవై ఏళ్ళుగ ఆదేశంలోని భారతీయులు కనీస సామాజిక హక్కులుకూడా లేకుండా బాధపడుతున్నారు. పాఠశాలలోను, విశ్వవిద్యాలయాల్లోను చేరడానికి కూడా తీవ్ర నిర్బంధాలే.

"అవమానకరమైన ఈ నిర్బంధాలన్నిటినీ తలదన్నింది మాలపల్లి చట్టం. భారతీయుల తక్కెడ జీవనమే ఇక దుర్భరము యెలా

"అనేకదేశాల్లో ప్రజాస్వామిక వర్గాలకు ఈ చట్టం తీవ్రమైన ఆగ్రహం కలిగించింది ముఖ్యంగా భారతదేశం అట్టుడికినట్లుడికిపోయింది" అని ఈ వ్యాసం తెలిపింది

ఖైదీలపట్ల అమానుష ప్రవర్తన

"సత్యాగ్రహ ఖైదీలపట్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించుతూ వారి మనో నిబ్బరాన్ని చెడగొట్ట ప్రయత్నించుతోంది. స్థానిక జైళ్ళలో వీరిని క్రిమినల్ ఖైదీలకన్నా నీచంగా చూస్తున్నారు. బరువైన రైలుపట్టాలను మోయలేక మోయనందుకు 8 మంది సత్యాగ్రహులకు 21 రోజులు తిండి తగ్గించారు." అని తెలుపుతూ నేటాల్ కాంగ్రెసు కార్యదర్శి 18 వ తేదీని పైత్రాయికి ఒక తంతి పంపాడు.

నేటాల్ బిషప్పు ఖండన

"నే నొక యూరోపియన్ని. అయినా కొంతమంది యూరోపియన్లు భారతీయ సత్యాగ్రహులపట్ల ప్రవర్తిస్తున్న తీరు నాకు సిగ్గుగా వుంది. నాగరిక ప్రవర్తనలో వీరు భారతీయులకు తీసిపోయారు. దక్షిణాఫ్రికా గౌరవాన్ని నిలబెట్టదలచే వారందరూ వీరిప్రవర్తనను ఖండించాల"ని నేటాల్ బిషప్పు రివరెండు లియొనార్డు ఫిషర్ నేటాల్‌దర్బి పత్రికలో రాశారు.

మహిళాదళానికి శిక్షలు

దర్బాన్‌లో సాగుతూన్న దక్షిణాఫ్రికా భారతీయ సత్యాగ్రహంలో ట్రాన్సువాల్‌నుంచి కూడా సత్యాగ్రహదళాలువచ్చి పాల్గొంటున్నాయి. మొన్న 18 వ తేదీని ఏడుగురు స్త్రీల దళం పాల్గొంది. ఒక వైద్య విద్యార్థిని ఈ దళానికి నాయకురాలు. ఈమె ఇదివరకే రెండుసార్లుశిక్షలుపొందిందిదర్బానుమేజిస్ట్రేటు ఈమెకు 5 పౌనుల జరిమానా, లేక మూడు నెలల శిక్ష విధించారు. మిగిలిన వారిదందరికీ రెండేసి పౌనుల జరిమానా లేక 30 రోజుల శిక్ష విధించారు.ఎవ్వరూ జరిమానాలు చెల్లించలేదు.

వీరు అరెస్టుకాగానే వీరి స్థానంలోకి రావడానికి జోహానెస్బర్గు (ట్రాన్సువాల్) నుంచి మరొక దళం బయలుదేరింది. ఇంగ్లాండులో వైద్యవిద్య నభ్యసించి ఇటీవలనే తిరిగి వచ్చిన డాక్టరు వల్లభాయి పటేలు ఈ దళానికి నాయకుడు.

దర్బాన్ సత్యాగ్రహంలో పాల్గొనడానికి కేప్ రాష్ట్రంనుంచికూడా మునిసిపల్ కౌన్సిలర్ ఐడ్. గుల్ నాయకత్వాన ఒకదళం బయలుదేరింది.

ట్రాన్సువాల్, నేటాల్, కేప్ రాష్ట్రాల ప్రతినిధులు ఒకటిరెండు రోజుల్లో సహా

వేశమయి "యూనస్తు దక్షిణాఫ్రికా సత్యాగ్రహ కౌన్సిలు"ను ఏర్పాటుచేస్తారు.

కొత్తదశ

లండనుకు వెళ్ళిన దక్షిణాఫ్రికా భారతీయ ప్రతినిధివర్గ సభ్యుడు అశ్విని చౌదరి ప్రపంచ పత్రికా విలేఖరుల సమావేశంలో 18 వ తేదీని ఒక ప్రకటన చేశారు. దక్షిణాఫ్రికా పోరాటం ఒకటి రెండు రోజుల్లో నూతన స్థాయికి వస్తుందన్నారు. "మాలపల్లిచట్టం" ప్రకారం భారతీయులకుఖాళీచేయవలసిన ఇళ్ళలో సత్యాగ్రహులు ఇకమీదట ప్రవేశిస్తారన్నారు.

"మాలపల్లి చట్టాన్ని" ధిక్కరించారనే నేరం సత్యాగ్రహులపైని ఇంతవరకు మోపకుండా దక్షిణాఫ్రికా ప్రభుత్వం తప్పించుకుంటూంది. అందుకే అవకాశంలేకుండా చేయడానికి భారతీయులు నిశ్చయించుకున్నారన్నారు. 1907 లో గాంధీజీ సాగించిన సత్యాగ్రహ యాత్ర లాంటిది జరపాలనికూడ అనుకొంటున్నారన్నారు.

డచ్చి సామ్రాజ్యంలో భాగంగా ఉండము

ఇండోనీషియా ప్రభుత్వ ప్రకటన

ఇండోనీషియా ఏదో ఒక రూపంలో తమ సామ్రాజ్యంలో ఉంచుకోవాలన్న ఉద్దేశంతో డచ్చి ప్రభుత్వం లోగడ కొన్ని ప్రతిపాదనలు చేసింది. ఇండోనీషియా రిపబ్లిక్కు ప్రభుత్వం వీటిని తృణీకరించి, ఇటీవలం కొన్ని ఎదురు సూచనలు చేసింది.

డచ్చి సామ్రాజ్యంలో ఒక భాగంగా ఇండోనీషియాను ఉంచడానికి అవకాశమిచ్చే ఒక్క మాటకూడా ఈ సూచనలో లేదని ఇండోనీషియా సమాచార శాఖ మంత్రి మహమ్మదు నాట్సిర్ మొన్న నొక ప్రకటన చేశారు.

జావా, సుమత్రా, మదుర దీవులపై ఇండోనీషియా రిపబ్లిక్కు ప్రభుత్వ అధికారాన్ని ఇతర దేశాలచేత గుర్తింపజేయడం మొదటికర్తవ్యమని ఈ మంత్రి తెలిపాడు. అంతమాత్రంచేత డచ్చి ఈస్టుఇండీసులోని ఇతర ప్రదేశాలను డచ్చి సామ్రాజ్యానికి విడిచిపెట్టేస్తామనుకోకూడ దన్నారు.

డచ్చి సామ్రాజ్యవాదుల పన్నాగం

డచ్చి ఈస్టు ఇండీస్ దీవుల ప్రజలందరూ ఇండోనీషియా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని గౌరవిస్తున్నారు. దానికిందికిరావడానికి ఉవ్విళూరుతున్నారు. కానిడచ్చిసామ్రాజ్యవాద ప్రభుత్వం ఒక్క జావా, మదుర ప్రదేశాలపైనే ఇండోనీషియా రిపబ్లిక్కు అధిపత్యాన్ని గుర్తిస్తామంటున్నారు. మిగతా దీవులలో ఏవో సంస్కరణలంటూ కపటనాటకమాడి, వాటిని తనకింద వుంచుకోవాలని వీరి పన్నాగం.

జావా, మదుర మినహా మిగతా ప్రదేశాల భవిష్యత్తును నిర్ణయించడానికి, ఆ ప్రదేశాల ప్రతినిధులతో ఒక అసెంబ్లీని ఏర్పరచడానికి డచ్చి ప్రభుత్వం నిశ్చయించిందని వాన్‌మూక్ మొన్నమొన్న ప్రకటించాడు. ఈప్రతినిధులు ఎన్నుకోబడినవారై ఉంటారట

కాని డచ్చి మిలిటరీ ఆక్రమణక్రిందఉన్న ఆప్రదేశాల్లో ఎన్నికలు ఎంత సక్రమంగా జరుగుతాయో, ఎలాంటివా రెన్నుకోబడతారో వేరే చెప్పనక్కరలేదు. ఆప్రదేశాలను తమచేతిక్రింద ఉంచుకోడానికి ఈ అసెంబ్లీని ఒకకీలుబొమ్మగా ఉపయోగించుకోవాలని డచ్చివారి పన్నాగం. ఈ అసెంబ్లీ మూడు నెలల్లో ఏర్పాటు చేయబడుతుందట.

ఈ అసెంబ్లీ తరవాత జావా మొదలయిన వాటిని గురించికూడా ఒక అసెంబ్లీని ఏర్పాటు చేస్తారట. బోర్నియో రాజ్యాంగాన్ని నిర్ణయించడానిక్కూడా ఒక అధికారసంఘాన్ని ఏర్పాటు చేస్తున్నామని వాన్‌మూక్ ప్రకటించాడు.

గ్రీసు ఫాసిస్టు ప్రభుత్వ దురాగతాలు

మిత్రరాజ్య పునర్నిర్మాణ సంఘం" గ్రీసుకు సప్లయి చేస్తూన్న సరుకులను గ్రీసు ప్రభుత్వం దుర్వినియోగ పరుస్తూందని ఇటీవల నేరారోపణ జరిగింది. గ్రీసులో మలేరియాను అరికట్టడం కోసమని పంపిన వైద్య దళాన్నికూడా అక్కడి ఫాసిస్టు ప్రభుత్వం తమ ప్రయోజనాలకు ఉపయోగించుకో జూచింది. మిత్రరాజ్య పునర్నిర్మాణసంఘం ఈ దళాన్నికూడా వెనక్కు రప్పించేసింది. పై సంఘ అధ్యక్షుడు లాగార్డియా గ్రీసులోని పరిస్థితులను స్వయంగా తెలుసుకోడానికి 18 వ తేదీని ఏథెన్సు వచ్చారు.

ప్రజాపక్ష పత్రికలపై దాడి

లండన్ : జులై 17

గ్రీసులో ప్రజాపక్ష పత్రికలపై ప్రభుత్వ దాడి తీవ్రంగాసాగుతూందనీ, "ఎలెఫ్తెరియా" అనే పత్రిక ఉద్యోగులనందరినీ అరెస్టు చేశారనీ సోవియటు వార్తాసంస్థ "టాస్" ప్రకటించింది. ఈ పత్రికనూ, మరో పత్రికనూ ఆపివేశారు, మరో పత్రిక ఉద్యోగులను అరెస్టు చేశారని తెలిపింది.

గ్రీసుప్రభుత్వ దురాశకు బ్రిటన్ ప్రోత్సహం

బల్గేరియాలో నాలుగవేల చదరపుమైళ్ళ ప్రదేశమూ, దక్షిణ అల్బేనియాలో కొంత ప్రదేశమూ తమకు కావాలని గ్రీకు ఫాసిస్టు ప్రభుత్వం కోరుతూంది, త్వరలో జరుగబోయే శాంతి సమావేశంలో ఈ కోరికలను గురించి సానుభూతితో ఆలోచించేలా చూస్తామని బ్రిటిష్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు విదేశాంగ కార్యాలయంవారు ప్రకటించారు. బ్రిటన్, గ్రీసు ప్రభుత్వాలకు ఇటీవల ఒకవారం రోజులు సంప్రతింపులు జరిగి, ఆర్థిక, రాజకీయ సమస్యలమీద సంపూర్ణ అంగీకారం కుదిరిందనికూడా ఈ ప్రకటన తెలిపింది.

అంతర్జాతీయ పునర్నిర్మాణ బ్యాంకు నుంచి గ్రీసుప్రభుత్వానికి ఆర్థికసహాయం లభించేలాకూడా చేస్తామని బ్రిటిష్ ప్రభుత్వ వాగ్దానం చేసింది. గ్రీకు వ్యాపారనౌకాదళాన్ని పునర్నిర్మించడం గురించి రెండుప్రభుత్వాలూ కలిసి ప్లానువేస్తున్నారనికూడా ఈ ప్రకటన తెలిపింది.

ప్రవ్దా విమర్శ

సామ్రాజ్యవాద ప్రభుత్వాలు సాగిస్తున్న కుట్రలను తూర్పారబడుతూ బోరిస్ ఇసకోవ్ ప్రవ్దా లో ఇటీవల ఒకవ్యాసం రాశారు. తూర్పుయూరపు దేశాలపై సోవియటు ఒక ఇనుపతెర కప్పిందంటూ బ్రిటిష్ అధికారులు చేస్తున్న ప్రచారానికి జవాబుచెబుతూ ఇసకోవ్ ఇలా అన్నాడు.

"ఈ 'ఇనుప తెర' వెనుకఉన్న తూర్పు యూరపు దేశాలలో పశ్చిమరాజ్యాలలోవలె ప్రజలకు శాంతి సుఖాలు లేవని ఈ పెద్దమనుష్యుల ప్రచారం.

"కాని పశ్చిమ రాజ్యాలపై ఒక'ముఖమల్ తెర' ఉంది. దానిని కాస్త తొలగించి చూస్తే అక్కడి భాగోతం బయటపడుతుంది. బాల్కన్ దేశాలలో ఒక దేశం ఈ 'ముఖమల్ తెర' వెనుక ఉంది. అది గ్రీసు. అక్కడ జరుగుతున్న దేమిటి? శాంతిభద్రతలనేవి అక్కడలేవు. గ్రీసు ఫాసిస్టులకు ఆలవాలమయిన కోటఅయిపోయింది. ఈ బ్రిటిష్ 'ముఖమల్ తెర' వెనుక జరుగుతూన్న భాగోతము శాశ్వత శాంతి స్థాపనకు భంగకరంగా ఉంది."

ఇరాన్‌లో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రలు

ఇరాన్‌లో బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వెన్నెముక ఆంగ్లో ఇరానియన్ నూనెకంపెనీ. ఈకంపెనీవారు దక్షిణ ఇరాన్‌లోని ఖుజిస్తాన్‌లో తమతొత్తులయిన అరబ్బు జమీందారులకు ఆయుధాలు సప్లయి చేస్తున్నారని ఇరాన్ పత్రికల్లో పడినవార్తలను సోవియటు వార్తాసంస్థ ప్రకటించింది, జూను 18 వ తేదీ రాత్రి ఖోరంషా అనే ఊళ్లో దీపాలన్నీ ఆర్పేసి కంపెనీవారు అక్కడి ముఠా నాయకులకు ఆయుధాలుపంచారు. జూను 28 న జరిగిన అరబ్బు జమీందార్ల సభలో కంపెనీ యజమానులుకూడా పాల్గొన్నారు.

కర్నల్ అండర్వుడ్ అనే బ్రిటిష్ సైనికోద్యోగి టూదేపార్టీ, తదితర ప్రజాసంస్థలపై దౌర్జన్యాలను రెచ్చగొట్టడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడు. ఖుజిస్తానులో వచ్చే అల్లరుల ద్వారా సుల్తానే ప్రభుత్వంపై పెద్ద దెబ్బ తీయవచ్చునని ఇతను ప్రగల్భాలు కొడుతున్నాడని ఇరాన్ పత్రికలు తెలిపాయి.

ఈ కంపెనీ ఇరాన్ రాజకీయాల్లో జోక్యం కలిగించుకోవడం మానాలని ఆందోళనచేస్తూ కంపెనీ కార్మికులు టూదేపార్టీ నాయకత్వాన మొన్న 14 వ తేదీనుంచి 16 వ తేదీ వరకు సమ్మె చేశారు. సమ్మెకు వ్యతిరేకంగా పని చేసిన ఒక అరబ్బు వర్తకుడిని చావగొట్టారు. కార్మికుల స్థితిని బాగుపరచాలనీ, ఒక కంపెనీ ఏజంటును డిస్మిస్ చేయాలని కార్మికులు కోరారు

19 వ తేదీన టెహరాన్ ముఖ్యవీధుల్లో టూదేపార్టీ సభ్యులు సానుభూతిపరులు 50 వేలమంది ఆరుగంటలసేపు బ్రహ్మాండమైన ప్రదర్శనలుజరిపారు. బ్రిటిష్‌వారు ఇరాన్ రాజకీయాల్లో జోక్యం కలిగించుకోకూడదంటూ ఒక తీర్మానం చేశారు.

చైనాలో అంతర్యుద్ధం

చైనాలో ఉత్తర కియాంగ్సులోని కమ్యూనిస్టు ప్రదేశాలపై పేరు కొమింటాంగు ప్రభుత్వ సేనలు నౌకా, విమానదళాలతో సహా తీవ్ర దండయాత్ర ప్రారంభించాయి.

యాంగ్ట్సీనది ప్రాంతంలో కొమింటాంగు కమ్యూనిస్టు సేనలు తలపడానికి సిద్ధంగావున్నాయని హాన్‌కింగువార్త.

చైనాలో నాలుగు ప్రదేశాల్లో అంతర్యుద్ధం తీవ్రంగా సాగుతూందనీ, పీటరో 10 లక్షలపైగా కొమింటాంగు సేనలు పాల్గొంటున్నాయనీ, కమ్యూనిస్టు నాయకుడు చౌఎన్‌లై ప్రకటించాడు. ఈ అంతర్యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నించవలసిందని అమెరికా ప్రత్యేక రాయబారి అయిన జార్జి మార్షలుని చౌఎన్‌లై కోరాడు.

అమెరికా ప్రభుత్వపు మాయనాటకం



★

పందుల్ని పెంచి, వాటి మాంసంతో కోట్లు గడిస్తున్నారు, అమెరికన్ బ్యాంకర్లు; వారిని సంతృప్తి పరచడానికి 90 లక్షల టన్నుల ఆహార ధాన్యాల విల్వ : ఇండియాకు అతిస్వల్పంగా మాత్రమే ఎగుమతులు; ఇకనుంచి ప్రభుత్వం ప్రొక్యూరు చేయడమే మానుకుంది.

★



దొంగవ్యాపారంచేసి లక్షలు కోట్లు ఆర్జిస్తున్నాడు
ప్రజలరక్తం రుచిమరిగిన రాకాసి

Edited, printed & Published by Katragadda Rajagopalarao at the Prajasakti Press Moghalarajapuram Bezwada.
Consulting Editor : M. Chandrasekhara Rao

END OF ISSUE